V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

మంగళవారం
24-12-2024

సంపుటి : 01 | సంచిక : 232 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ CMD

## ఎన్‌హెచ్‌ఆర్‌సీ నూతన ఛైర్మన్ నియామకం

బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ వి.రామసుబ్రమణియన్



**ఢిల్లీ:** జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నూతన ఛైర్మన్‌గా సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. రామసుబ్రమణియన్ మిగతా2లో...

## ఎస్‌హెచ్‌జీలకు 231 ఎకరాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

సీఎస్ శాంతికుమారి

2

## రూ.8,440 కోట్లతో జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్

స్టాండింగ్ కమిటీ ఆమోదం

ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి వెల్లడి

2



## సీఎం నిర్ణయంతో ఎగ్జిబిటర్లు ఖుషీ

అయోమయంలో నిర్మాతలు

బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపుతో నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు లాభం..

ఎగ్జిబిటర్లకు నష్టం జరుగుతుంది

తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్

2



## 30న తెలంగాణ కేబినెట్ భేటీ

- సీఎం అధ్యక్షతన జరగనున్న సమావేశం
- రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశం
- సీఎస్ ఉత్తర్వులు జారీ

2

ముఖ్యమంత్రి నిర్ణయం.. సింగిల్ స్క్రీన్‌లకు ప్రాణం పోసింది! 12

## యువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వ కొలువులు

- ఏడాదిన్నరలో 10 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- భర్తీ ప్రక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం
- దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తున్నారు
- వారిలోని సామర్థ్యాలను వినియోగించుకుని ప్రభుత్వం ముందుకెళ్తుంది: ప్రధాని మోడీ



**ఢిల్లీ:** తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ కొలువులు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలిచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన మిగతా2లో...

## నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

- స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు
- హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి
- సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



2

## సినీ ఇండస్ట్రీ సైలెంట్ ఎందుకయ్యారు?

12

- అల్లు అర్జున్ ఇంటిపై దాడిఘటనలో స్పందించని సినిమా పరిశ్రమ..
- ఈ ఇష్యూలో వేలుపెడితే వివాదం పెద్దదవుతుందనా?
- తమ హీరోని సినిమా వాళ్లంతా ఒంటరి వాడ్ని చేసేశారు..
- సోషల్ మీడియా వేదికగా బన్నీ అభిమానులు పోస్టులు

## వైశ్యులు అంటే ప్రతిపక్షాలకు చిన్న చూపా?

- అల్లు అర్జున్‌కు సపోర్ట్‌గా మాట్లాడుతున్నారు
- రేవతి మృతి ఆ కుటుంబానికి ఎన్ని కోట్లిచ్చినా పూడ్చలేనిది
- అల్లు అర్జున్ కు మద్దతు ఇచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు వైశ్యులు తగిన గుణపాఠం చెప్పాలి
- తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత

3



## రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ.. నడిపేది బీజేపీ

- ప్రతీకార పాలనకు తెరలేపిన రేవంత్
- ప్రజల దృష్టి మళ్లించడానికే తెరమీదకి అల్లు అర్జున్ వ్యవహారం
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యాచరణ
- తెలంగాణ భవన్ లో మీడియా చిట్ చాట్‌లో ఎమ్మెల్సీ కవిత

2





మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయాలు ఆపాలి

అల్లు అర్జున్ ఇంటిపై జేఏసీ నేతలు దాడి చేయడం సరికాదు

ఇళ్లపై దాడులు చేస్తే చర్యలు తప్పవు

సినీ పరిశ్రమను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** సినీనటుడు అల్లు అర్జున్ ఇంటిపై జేఏసీ నేతలు దాడి చేయడం సరికాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఇళ్లపై దాడులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయాలు ఆపాలని మంత్రి హెచ్చరించారు. సినీ పరిశ్రమను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ ఘటనపై సీఎం.. మిగతా2లో...

## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 93 | ₹ 115 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 167 | ₹ 190 |

## ఎన్‌హెచ్‌ఆర్‌సీ నూతన చైర్మన్ నియామకం

**(మొదటి పేజీ తరువాయి)**
నియమితులయ్యారు. సోమవారం ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది జూన్ 1న ఆయన పదవీ విరమణ పొందారు. దీంతో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయ భారతీ తాత్కాలికంగా ఆ స్థానంలో కొనసాగారు. తాజాగా చైర్మన్‌గా జస్టిస్ వి. రామసుబ్రమణియన్ బాధ్యతలు స్వీకరించారు. కాగా.. మానవ హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటైన ఈ కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తులు, ఇతర రిటైర్ జడ్జీలను నియమిస్తారు.

## ఎస్‌హెచ్‌జీలకు 231 ఎకరాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

**విశ్వంభర, హైదరాబాద్:** స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) తొలి విడతలో 231 ఎకరాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి తెలిపారు. ఎస్‌హెచ్‌జీలకు ఉపాధి కల్పన, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వడంపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 జిల్లాల్లో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆలయ భూముల్లో మహిళా సంఘాలకు సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం 6 నెలల్లోగా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. మరోవైపు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణాలను వచ్చే ఏడాది జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మాదాపూర్ ఇందిరా మహిళా శక్తి బజార్‌లో జనవరి 25లోపు 'సరస్ మేళా' ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

## రూ.8,440 కోట్లతో జీహెచ్‌ఎంసీ వార్షిక బడ్జెట్

**విశ్వంభర, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వార్షిక బడ్జెట్‌కు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.8,440 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. మేయర్ అధ్యక్షతన కమిషనర్ ఇలంబర్తి సమక్షంలో సమావేశమైన స్టాండింగ్ కమిటీ.. బడ్జెట్ అంచనాలపై విస్తృతంగా చర్చించింది. పలు విభాగాలకు సంబంధించి సభ్యులు అడిగిన సందేహాలను ఆయా విభాగాల అధికారులు నివృత్తి చేశారు. దీంతో స్టాండింగ్ కమిటీ....రూ.8,440 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. రెవెన్యూ రాబడులు రూ.4,445 కోట్లు, రెవెన్యూ వ్యయం రూ.4 వేల కోట్లుగా అంచనా వేశారు. రూ.445 కోట్ల రెవెన్యూ మిగులు చూపారు. హెచ్-సీటీ కింద రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్‌ఎంసీకి రూ.2,654 కోట్లు గ్రాంట్ రూపంలో కేటాయించినట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. 2024-25లో రెవెన్యూ రాబడులను రూ.5,938 కోట్ల నుంచి రూ. 4,052 కోట్లకు సవరించినట్లు తెలిపారు. ఆమోదిత బడ్జెట్ నుంచి ఘన వ్యర్థాల నిర్వహణకు రూ.687 కోట్లు, వీధి దీపాల కోసం రూ.186 కోట్లు, భూసేకరణ కోసం రూ.283 కోట్లు, ఎస్ఎన్‌డీపీ కింద రూ.408 కోట్లు, హెచ్-సీటీ కోసం రూ.1,690 కోట్లు, గ్రీన్ బడ్జెట్‌కు రూ.344 కోట్లు కేటాయించబోతున్నట్లు మేయర్ తెలిపారు.

## సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయాలు ఆపాలి

**(మొదటి పేజీ తరువాయి)**
నిత్యం ఆరా తీస్తున్నారని చెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ఆరోగ్యం ఇంకా విషమంగానే ఉందని, కోలుకోవడానికి సమయం పడుతుందని చెప్పారు.

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు క్వాష్ పిటిషన్లు

- మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి అంశంపై నోటీసులు జారీ చేసిన భూపాలపల్లి కోర్టు
- వాటిని కొట్టివేయాలను కోరుతూ క్వాష్ పిటిషన్లు దాఖలు

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ గతంలో భూపాలపల్లి కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం గత జులై 10న కేసీఆర్, హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరుతూ తాజాగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు.

## నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

**విశ్వంభర, హైదరాబాద్:** స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు.

## 30న తెలంగాణ కేబినెట్ భేటీ

**విశ్వంభర, హైదరాబాద్ :** ఈ నెల 30వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.



# రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ నడిపేది బీజేపీ



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. తెలంగాణ భవన్ లో మీడియా చిట్ చాట్ ఆమె మాట్లాడుతూ తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్ ను టార్గెట్ చేశారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ఆమె ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు.తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్... పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు. భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు.తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని, దాన్ని తాము బలంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.మరోవైపు, జగిత్యాల నుంచి పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు తాను ను కేవలం జగిత్యాలకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఏ సమస్య వచ్చినా వెళ్తానని, రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ పార్టీ వేరువేరు కాదని, కలిసే పని చేస్తాయని కవిత తేల్చి చెప్పారు.

# రేవంత్ రెడ్డి నిర్ణయంతో ఎగ్జిబిటర్లు ఖుషీ

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** సంధ్య థియేటర్ ఘటనతో టాలీవుడ్ కు పెద్ద దెబ్బ తగిలినట్లయ్యింది. ఈ ఘటనతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపుకు అనుమతి ఇవ్వమని అసెంబ్లీలో సంచలన ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో టాలీవుడ్ నిర్మాతలు తలలుపట్టుకుంటుంటే.. ఎగ్జిబిటర్లు మాత్రం తెగ సంతోషపడుతున్నారు. తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఎగ్జిబిటర్స్ సమావేశం జరిగింది. ఇందులో తెలంగాణ సర్కార్ నిర్ణయాన్ని ఎగ్జిబిటర్లు స్వాగతించారు. ఈ నిర్ణయం సింగిల్ స్క్రీన్స్ కు ఊపిరిపోసిందనే వారు వ్యాఖ్యానించారు. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు పెంచితే నిర్మాతలు, డిస్టిబ్యూటర్లు లాభపడుతున్నారు. కానీ.. ఎగ్జిబీటర్లు మాత్రం నష్టపోతున్నారు. వివరంగా చెప్పాలంటే.. ఒక సినిమా నిర్మాణం జరిగి దాన్ని థియేటర్లో ఆడియన్స్ చూసే వరకు అందులో కీలక పాత్ర పోషించేది నిర్మాత, డిస్ట్రిబ్యూటర్,ఎగ్జిబిటర్.. నిర్మాత అనేవాడు సినిమాను కొంత బడ్జెట్ పెట్టి నిర్మించి.. దాన్ని డిస్ట్రిబ్యూటర్ కు అమ్ముతాడు. ఈ డిస్ట్రిబ్యూటర్ ఏరియాల వారీగా సినిమాను ఎగ్జిబిటర్లలకు అమ్ముతాడు. ఎగ్జిబిటర్లు అంటే ఒకవిధంగా థియేటర్ ఓనర్లే. డిస్ట్రిబ్యూటర్ నుంచి ఎగ్జిబిటర్లు ఓ అమౌంట్ కు సినిమా రైట్స్ ను కొని థియేటర్స్ లో ప్రదర్శిస్తారు. ఈ విధానంలో సినిమా ఏమైనా తేడా కొడితే నష్టపోయేది ఎగ్జిబిటర్లు. అయితే ఈ మధ్య నిర్మాతలు ఎక్కువ ఖర్చు పెట్టి సినిమా తీసాం అని అధిక రేట్లు పెడుతున్నారు. ఆ రేట్ల వల్ల థియేటర్స్ జనాలు రావడం లేదు. అలాంటప్పుడు కలెక్షన్స్ ఎలా వస్తాయి. అప్పుడు నష్టపోయేది ఎగ్జిబిటర్లే కదా! నిర్మాత ముందే సినిమాను లాభానికి అమ్ముకుంటాడు, డిస్ట్రిబ్యూటర్ కూడా ఏరియాల వారిగా సినిమా రైట్స్ అమ్మి తన లాభాన్ని తాను చూసుకుంటాడు. కానీ చివర్లో ఆ సినిమా ఆడకపోయినా, టికెట్ రేట్లు పెంచడం వల్ల జనాలు రాకపోయినా ఎగ్జిబిటర్లు భారీగా నష్టపోతారు. ఉదాహరణకు రూ.1000 టికెట్ ధర అని చెప్పడంతో ప్రేక్షకుడు ముందుగానే సినిమాకు వెళ్లే యోచన చేయడం లేదు. రేటు తక్కువ ఉంటే, ప్రేక్షకులు బాగా వస్తారు. అప్పుడు ఒక సినిమా ఎక్కువ రోజులు థియేటర్స్ లో ఆడుతుంది. దాని వల్ల ఎగ్జిబిటర్లకు డబ్బులు కూడా బాగా వస్తాయి.

**బెనిఫిట్ షోల వల్ల నిర్మాతలకే లాభం..**
ఇక ఈ మధ్య బెనిఫిట్ షో.. ఆ షో టికెట్స్ కు ఇష్టమొచ్చిన రేట్లు పెడుతున్నారు. 'పుష్ప2' విషయంలో చూసుకుంటే రూ.800, రూ.1000 బెనిఫిట్ షో టికెట్ ధరగా నిర్ణయించారు. పెద్ద హీరో సినిమా కాబట్టి ఫ్యాన్స్ రేటు ఎంతైనా బెనిఫిట్ షోకి వస్తారు. దాన్నే నిర్మాతలు క్యాష్ చేసుకుంటున్నారు. దీని వల్ల లాభం వచ్చేది నిర్మాతలకే కానీ ఎగ్జిబిటర్లకు కాదు. బెనిఫిట్ షో కోసం కొన్ని థియేటర్స్ మాత్రమే ఎంపిక చేస్తారు. థియేటర్ వాళ్ళతోనే డీల్ మాట్లాడుకుంటున్నారు. సో ఇందులో ఎగ్జిబిటర్ల ప్రమేయం ఉండదు. దానికి తోడు బెనిఫిట్ షోలు ఎక్కువగా సింగిల్ స్క్రీన్స్ లోనే ఉంటాయి. మధ్యతరగతి వాళ్లు ఎక్కువగా సింగిల్ స్క్రీన్‌లకు వస్తారు. ఇక్కడ టికెట్ ధర రూ.500 పెడితే ఎవరూ రావటం లేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి వీటన్నింటికి చెక్ పెట్టడంతో ఎగ్జిబిటర్లు ఆయన నిర్ణయంతో సంతోషంగా ఉన్నారు.

## విద్యార్థులు 5 , 8 తరగతి పరీక్షల్లో కచ్చితంగా పాస్ కావాల్సిందే..

- పాఠశాల విద్యలో కీలక మార్పులు చేస్తూ కేంద్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ
- 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తింపు

ఢిల్లీః కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యలో కీలక మార్పులు చేస్తూ కేంద్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.. విద్యాహక్కు చట్టంతో అమల్లోకి వచ్చిన 'నో-డిటెన్షన్ విధానాన్ని' రద్దు చేసింది. ఇకపై అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 5 , 8 తరగతి చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా పాస్ కావాల్సిందే. ఒక వేళ విద్యార్థులు ఫెయిల్ అయితే రెండు నెలల్లో మళ్లీ పరీక్షలు నిర్వహిస్తారు. నో-డిటెన్షన్ విధానం రద్దుతో సంవత్సరాంతపు పరీక్షలలో పాస్ కాని విద్యార్థులను ఫెయిల్ చేయడానికి వీలు కల్పిస్తుందని అధికారులు తెలిపారు.2019లో విద్యా హక్కు చట్టం కి సవరణ చేసిన తర్వాత కనీసం 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు ఇప్పటికే 5, 8 రెండు తరగతులకు 'నో-డిటెన్షన్ విధానాన్ని' తొలగించాయి. అధికారిక నోటిఫికేషన్ ప్రకారం, విద్యార్థులు వార్షిక పరీక్షలను పాస్ కాకపోతే.. వారికి అదనపు కోచింగ్, క్లాసలు నిర్వహిస్తారు.. వార్షిక పరీక్షలో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు వారికి కొంత సమయం ఇస్తారు. ప్రత్యేక తరగతుల నిర్వహించి.. రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారని.. అధికారులు తెలిపారు..ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ స్కూల్ నుంచి బయటకు పంపించరాదని కేంద్రం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్రం తెలిపింది.విద్యపై చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలకు ఉండడంతో నో డిటెన్షన్ విధానంపై నిర్ణయం తీసుకునే హక్కు వాటికే ఉంటుంది..

## యువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వ కొలువులు

**(మొదటి పేజీ తరువాయి)**
ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. నేడు రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు , 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

## పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**విశ్వంభర, హైదరాబాద్:** అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు.
**అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే మా ఆకాంక్ష:** బండి సంజయ్
అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హాకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ఎన్నో సజీవ దృశ్య కావ్యాలకు ప్రాణప్రతిష్ట చేసిన

# దర్శకుడు శ్యామ్ బెనెగల్

**ఆయన మరణంతో చిత్ర పరిశ్రమలో విషాదం**



**విశ్వంభర, హైదరాబాద్:** ఆయనో యదార్థవాది. వ్యదార్థ జీవుల యదార్థ గాథలకు దృశ్యరూపం ఇచ్చారు. ఆయన కథలు మౌనంగా సంభాషిస్తాయి. మహా కావ్యాలంత జ్ఞానాన్ని అందిస్తాయి. అగ్నిపర్వతాల్లా విస్ఫోటిస్తాయి. మనసు పొరల్లో అలజడి సృష్టిస్తాయి. ప్రశ్నలు గుప్పిస్తాయి. సామాజిక అన్యాయాలపై దృష్టి సారిస్తాయి. ఆయన ప్రతిచిత్రం ఓ సందేశమే. ఎన్నో సజీవ దృశ్య కావ్యాలకు ప్రాణప్రతిష్ట చేసిన దర్శకుడు.. వాస్తవిక సినిమాల దార్శనికుడు శ్యామ్ బెనెగల్ (90) . ఆయన మరణంతో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది.

**ఫొటోగ్రఫీపై ఆసక్తి**
శ్యామ్ బెనెగల్ తండ్రి ఛాయాచిత్రకారుడు. ఆ ఛాయల్లో, ఆయన నీడలో పెరగడం వల్ల శ్యామ్ బెనెగల్‌కు ఫొటోగ్రఫీపై ఆసక్తి ఏర్పడింది. ఓ పుట్టినరోజున తన తండ్రి బహూకరించిన మూవీ కెమెరాతో ముచ్చట తీర్చుకునేవారు. ఆ కెమెరాతోనే భవిష్యత్తుకు బాటలు వేసుకున్నారు. చదువుకున్న రోజుల్లో విపరీతంగా సినిమాలు చూసేవారు. ఆ అభిరుచితోనే ఫిల్మ్ సొసైటీ స్థాపించారు. ఉద్యోగం కోసం ముంబయి వెళ్లిన ఆయన తక్కువ నిడివితో ప్రకటనలు రూపొందించే వారు. అంధకారంలో అలమటిస్తున్న అభాగ్య బాల కార్మికుల దైన్యస్థితి చూసి చలించి 'ఏ చైల్డ్ ఆఫ్ ది స్ట్రీట్స్' డాక్యుమెంటరీ రూపొందించారు. తన కెరీర్‌నే మార్చిన మలుపు అది. తొలి ఉద్యోగంలో పురోగతి కనిపించకపోవడంతో మరో యాడ్ కంపెనీలో చేరారు. ఓ ఫెలోషిప్ సాయంతో విదేశాలకు వెళ్లి, చిత్ర నిర్మాణంలో మెళకువలు నేర్చుకున్నారు. వాస్తవిక చిత్రాల ఔన్నత్యాన్ని గుర్తించారు. స్వదేశానికి తిరిగొచ్చాక 'అంకుర్'ని తెరకెక్కించారు.

**బెనెగల్ సినిమా అంటే అవార్డు దక్కాల్సిందే!**
తొలి సినిమా మొదలు ఆయన రూపొందించిన ప్రతి చిత్రానికీ (నాలుగు మినహా) అవార్డు దక్కడం విశేషం. 'నిషాంత్', 'భూమిక', 'మండి', 'హరి భరి'.. ఇలా ప్రతి సినిమా జాతీయ పురస్కారాన్నో, నర్గీస్ దత్ అవార్డునో సొంతం చేసుకుంది. 20కిపైగా సినిమాలు, దాదాపు 40 డాక్యుమెంటరీలు, పలు టీవీ సీరియళ్లు రూపొందించారు. వాస్తవికతకు అద్దం పట్టే తన కథల్లో స్టార్ నటులు ఎక్కువగా కనిపించేవారు కాదు. ఓ సినిమా కోసం స్టార్లను ఎంపిక చేసుకున్న ఆయన.. అదే తాను చేసిన పెద్ద పొరపాటు అని ఓ సందర్భంలో అన్నారు.

**అందుకే సహాయదర్శకుడిగా పని చేయలేదు..**
''నా ఆరేళ్లప్పుడే సినిమా తీయాలనే కోరిక మొదలైంది. అప్పుడు నేను హైదరాబాద్‌లో ఉన్నా. గారిజన్ సినిమా హాలు దగ్గర్లో ఉండేది. బాల్యంలో విపరీతంగా సినిమాలు చూసేవాణ్ని. నాతోటి పిల్లలంతా ట్రైన్ డ్రైవర్లు, పైలట్లు అవుదామనుకొనేవారు. నేను మాత్రం సినిమా దర్శకుడిని కావాలనుకున్నా. కానీ, సినిమా గురించి నేర్చుకొనేందుకు ఏ దారీ ఆనాడు లేదు. వాణిజ్య ప్రకటనల ద్వారా సినిమా నిర్మాణం నేర్చుకున్నా. చిత్రాలు తెరకెక్కించడంలో ఎవరి ప్రభావం నాపై ఉండకూడదనే ఉద్దేశంతోనే సహాయ దర్శకుడిగా పని చేయలేదు'' అని ఓ సందర్భంలో శ్యామ్ బెనెగల్ చెప్పారు.

**5 లక్షలమంది నిర్మాతలుగా..**
దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంలో విశేష కృషి చేసి, శ్వేత విప్లవ పితామహుడిగా పేరొందిన వర్గీస్ కురియన్ జీవిత కథ ఆధారంగా బెనెగల్ తెరకెక్కించిన చిత్రం 'మంథన్'. ఈ సినిమా నిర్మాణానికి రైతులు భాగస్వామ్యం వహించడం సముచితం అనే శ్యామ్ బెనెగల్ ఆలోచనకు గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ ముందుకొచ్చింది. దీంతో, ఇందులో భాగస్వాములుగా ఉన్న 5 లక్షల మంది రైతులు రూ.2 చొప్పున ఇచ్చారు. ప్రపంచంలో ఇంత ఎక్కువమంది నిర్మించిన తొలి క్రౌడ్ ఫండింగ్ సినిమాగా 'మంథన్' రికార్డు సృష్టించింది. మన దేశంలో ప్రజా విరాళాలతో నిర్మించిన తొలి సినిమాగా చరిత్రలో నిలిచిపోయింది.

# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు..

**విశ్వంభర, తొగుట:** జాతీయ రైతుల దినోత్సవం పురస్కరించు కొని టీడిఎఫ్ జై కిసాన్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా సిద్దిపేట జిల్లా తొగుట మండలం , పెద్ద మాసంపల్లి రైతు వేదికలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా టీడిఎఫ్ నిర్వహించడం జరిగింది.రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం ఎందుకు చేయాలో దాని విశిష్టత, లాభాలు తెలియజేయడం జరిగింది.ప్రకృతి వ్యవసాయంలోని పంచ సూత్రాలైన దుక్కి దున్నకుండా, రసాయనిక ఎరువులు వాడకుండా , పురుగుమందులు వాడకుండా, కలుపు మందులు వాడకుండా , కత్తిరింపు లేకుండా ప్రకృతి వ్యవసాయం ఏవిధంగా చేయాలో వివరించడం జరిగింది.



తెలంగాణ ప్రాంతంలో రైతులు వరి కొయ్యాలు కాలుస్తూ కాలుష్యానికి కారణం అవుతున్నారు ,అదేవిధంగా వరి కొయ్యాల కాల్చడం వల్ల భూమి యొక్క సారం పూర్తిగా దెబ్బతింది ఉన్నది, అదేవిధంగా అనేక సూక్ష్మజీవులు మరణానికి కారణం అవుతున్నయి, దీనివల్ల భూమి తన యొక్క సారం పూర్తిగా కోల్పోవడం జరుగుతుంది ఎప్పుడైతే భూమి సారం కోల్పోవడం జరుగుతుందో రైతులు అధిక దిగుబడి కోసం ఎక్కువ డిఏపి యూరియా బయటనుంచి కొనుకొచ్చి వాడుతా ఉన్నారు, దీని వలన వ్యవసాయ పెట్టుబడి పెరగాడమే కాకుండా రైతుపై ఆర్థిక భారం పడతా ఉన్నది విచారం వ్యక్త చేయడం జరిగింది, రైతులు తమ యొక్క పొలంలో వరి కొయ్యాలూ కాల్చుకోకుండా మార్కెట్లో దొరికే వివిధ రకాల వేస్ట్ డీకంపోజర్స్ అదేవిధంగా సింగర్ సూపరేట్ ఫాస్పేట్ తో పొలంలో కలియబెడితే అది త్వరగా మొరిగి ఎరువుగా మారుతుందని, తద్వారా భూమికి అనేక రకమైన పోషకాలు అందుతాయని తెలిపారు , రైతులు హార్వెస్టర్ తోని వరి కోసేటప్పుడు ఎంత వీలైతే అంత కింద నుంచి వరి కోయడం వల్ల వరి గడ్డి పశువులకు ఉపయోగపడితే అని తెలియజేశారు, రైతులు కోపరేటివ్ సొసైటీ ద్వారా మార్కెట్లో లభించే ప్యాడి ట్రషర్ యంత్రాన్ని కొనుకొచ్చి దానిని పొడిగా మారిస్తే భూమి కూడా సారవంతం అవుతుందని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఇండియా అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. రైతులు తమ యొక్క పొలాల్లో అత్యధిక రసాయనిక ఎరువులు వాడకుండా ఉండాలంటే ప్రకృతి వేసమే శరణమని వారు తెలిపారు దీని సాధించాలంటే ముఖ్యంగా రైతులు క్రమంగా భూసార పరీక్షలు చేసుకోవాలని భూసార పరీక్షల్లో చేసుకొని భూమి యొక్క పోషకాల్లో ఎంత అవసరమోగ్రంచి అంతే మోతాదులో భూమికి సారవంతం చేస్తే అటు భూమికి ఇటు రైతుకు ఎంతో లాభమని వారు తెలియజేశారు భూమిలోని భూమిని సారవంతం చేసుకోవడానికి రైతులు డీఏపీ యూరియానే తగ్గించి ప్రకృతి సిద్ధమైన నవధాన్యాలతో ప్రకృతి వ్యవసాయం చేస్తే సహజసిద్ధంగా భూమికి పోషకాలు అంది భూమి సారవంతం అవుతుందని అదేవిధంగా రైతులకు అత్యధిక దిగుబడి వస్తుందని వారు తెలిపారు.

రైతులకు అవగాహన కోసం ఈరోజు పెద్ద మాసనపల్లి గ్రామ రైతులకు ఆర్గానిక్ వేస్ట్ డీకంపోజర్ కిడ్స్ మరియు ఇన్ సెక్స్ మేనేజ్మెంట్ కి తోడ్పడే స్టిక్కర్స్ ఉచితంగా అందించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద మాసంపల్లి గ్రామ ప్రజలు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# పుస్తకావిష్కరణను విజయవంతం చేయాలి

### నేడు "నట్స్ ,బోల్డ్స్ , ఆఫ్ వార్ అండ్ పీస్" పుస్తకావిష్కరణ : డా.కాచం సత్యనారాయణ



**విశ్వంభర, హైదరాబాద్:** నేడు రవీంద్రభారతిలో ఐప్సో జాతీయ నేత ఎక్స్ ఎమ్మెల్సీ కే. యాదవ రెడ్డి రచించిన "నట్స్ ,బోల్డ్స్ , ఆఫ్ వార్ & పీస్" అనే పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నట్లు ఐప్సో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రికల సీఎండీ డా.కాచం సత్య నారాయణ గుప్త తెలిపారు. ఐప్సో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఒబేదుల్లా కొత్వాల్ అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమంలో ప్రపంచ శాంతి కౌన్సిల్ అధ్యక్షులు ,పల్లవు సేన్ గుప్త, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఎంపీ మల్లు రవి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు , సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , బి. వినోద్ కుమార్ ఎక్స్ ఎంపీ , సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి , కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మైనార్టీ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ కొత్వాల్ ఉబేదుల్లా , ఐప్సో జాతీయ అధ్యక్ష వర్గ సభ్యులు డిడి సుధాకర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ఐప్సో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, అందుబాటులో ఉన్నవారు శాంతి ఉద్యమకారులు, అభ్యుదయవాదులు,విద్యార్థులు కార్మికులు ,అని రంగాలకు సంబంధించిన వారంతా కూడా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డా.కాచం పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే వివిఎల్, జి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనలో నలుగురు కొడంగల్ వాసులు: డీకే అరుణ

**విశ్వంభర, హైదరాబాద్:** సినీనటుడు అల్లు అర్జున్ ఇంటిపై దాడిని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఖండించారు. దాడి ఘటనలో నలుగురు కొడంగల్ వాసులున్నారని ఆమె ఆరోపించారు. జైలు నుంచి విడుదలైన లగచర్ల రైతులను డీకే అరుణ పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటన నిందితుల్లో ఒకరు కాంగ్రెస్ జడ్పీటీసీగా పోటీ చేశారని.. ఆ పార్టీ నేతలే ఈ దాడి చేయించారనే అనుమానం కలుగుతోందన్నారు.






PMC By
TATA
TATA PROJECTS

Marketed By
South Icon Group
Your Trust Our Legacy

RICHMOND
LIVING SPACES
at ISNAPUR, (Patancheruvu)
COMING SOON....

A life worthy to be called
Your Life



Project Highlights
Grand Club House | Half Basketball Court | Tennis Court | Badminton Court
Infinity Swimming Pool | Party Lawn | Kids Play Area | Business Lounge
Spa And Saloon | Super Market | ATM Centre | Gym | Conference Rooms
Banquet Hall | Jogging Track | Cricket Net | Open Amphitheater | Traffic Free Podium
Reading Lounge | Box Cricket | Creche Area For Kids | Squah Court
Skating Rink | Guest Rooms | Pool View Sundeck

For Offers and more details Contact
9652167668


# అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసుల నోటీసులు



**విశ్వంభర, హైదరాబాద్:** సినీనటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

# అల్లు అర్జున్ నివాసం వద్ద ఆందోళన కేసు..

### - ఓయూ జేఏసీ నేతలకు బెయిల్

**విశ్వంభర, హైదరాబాద్:** సినీనటుడు అల్లు అర్జున్ నివాసం వద్ద ఆందోళన కేసులో అరెస్టయిన ఓయూ జేఏసీ నేతలకు బెయిల్ మంజూరైంది. వనస్థలిపురంలోని న్యాయమూర్తి నివాసంలో ఆరుగురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు హాజరుపరిచారు. వారికి న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు. ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. అల్లు అర్జున్ ఇంటి వద్ద ఓయూ ఐకాస నేతలు ఆదివారం సాయంత్రం ఆందోళనకు దిగారు. టమాటాలు విసిరి.. పూలకుండీలు ధ్వంసం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జూబ్లీహిల్స్‌లోని నివాసం వద్దకు చేరుకున్న ఐకాస అధికార ప్రతినిధి బోనాల నాగేశ్ మాదిగ, ఛైర్మన్ రెడ్డిశ్రీను ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, కన్వీనర్ పి.ప్రకాశ్, నాయకుడు సి.మోహన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బుద్ధా ప్రేమ్‌కుమార్‌గౌడ్, పి .ప్రకాశ్ తదితరులు ప్లకార్డులు పట్టుకొని అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంటి ప్రహరీ ఎక్కి లోపలికి టమాటాలు విసిరారు. గోడ దూకి వెళ్లి పూల కుండీలను పగులగొట్టారు.అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది వారిని నిలువరించేందుకు ప్రయత్నించగా స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మృతిచెందిన రేవతి కుటుంబాన్ని అల్లు అర్జున్ పరామర్శించి రూ.కోటి పరిహారం ఇవ్వాలని, బాలుడు శ్రీతేజ్‌ను మెరుగైన వైద్యం కోసం అమెరికాకు తరలించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని ఆందోళనకారుల్ని అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. అల్లు అర్జున్ మేనేజర్ కాంతారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ఆరుగురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



# 15వ జాతీయ చౌక్ బాల్ పోటీలు ప్రారంభం

**విశ్వంభర, షాద్ నగర్ :** పట్టణంలోని , రాణి స్కూల్ ఆవరణలో తెలంగాణ చౌక్ బాల్ ఫెడరేషన్ ఆదర్యంలో నిర్వహిస్తున్న 15వ జాతీయ చౌక్ బాల్ ఛాంపియన్ పోటీలను ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఈతరం విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని ఒలింపిక్ క్రీడగా గుర్తింపు ఉన్న చౌక్ బాల్ పోటిలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు క్రీడల పట్ల మంచి క్రీడా స్ఫూర్తి వస్తుందని నిర్వాహకులను అభినందించి, క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం నేతలు అగ్గనూర్ బస్వం ,తిరుపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ ముదిరాజ్, కొమ్మ కృష్ణ, నర్సింహులు, ముబారక్ అలీ ఖాన్, రాజేష్ గౌడ్, సాయి వంశీ, అందే శ్రీకాంత్ ముదిరాజ్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చాలి నరేష్, అక్రమ్, కె కె కృష్ణ,రాహుల్, అనిల్, రవి తేజ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ అవార్డులు

**విశ్వంభర, హైదరాబాద్:** సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే పాత్రికేయ రంగంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి అవార్డులు ఇవ్వనున్నట్లు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ప్రకటించింది. హైదరాబాద్ లోని జర్నలిస్టుల కాలనీలో సోమవారం 2024 అవార్డుల బ్రోచర్ ను రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్ కృపాకర్, రాష్ట్ర అధ్యక్షులు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాదూరి కరుణాకర్, కార్యదర్శి క్రాంతి లు విడుదల చేశారు. మూడు కేటగిరీలలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తో పాటు డిజిటల్ మీడియాకు ఈ ఏడాది నుంచి అవార్డులు ఇస్తున్నట్లు వారు చెప్పారు. ప్రతి విభాగం నుంచి ప్రతిభావంతులను ఎంపికచేసి ఈ అవార్డులను బహూకరించనున్నారు. సీనియర్ జర్నలిస్ట్ వల్లీశ్వర్ నేతృత్వంలోని స్క్రీనింగ్ కమిటీ విజేతలను ఎంపిక చేయనుంది. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న ఆసక్తిగల వారు జనవరి 10వ తేదీలోగా ఎంట్రీలు telangana2017@gmail.comకు

పంపించాలని కోరారు. జనవరి మూడోవారంలో హైదరాబాద్ లో పురస్కార ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



హైదరాబాద్ కమిటీ ప్రకటన...

జర్నలిస్టుల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ కమిటీని ప్రకటించింది. అధ్యక్షులుగా బాలక్రిష్ణ, ఉపాధ్యక్షులుగా కోటిరెడ్డి, నవత, కార్యదర్శిగా పవన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీ హర్ష కోశాధికారిగా సావర్కర్ లను ప్రకటించారు. రాబోయే రోజులు సభ్యత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. . జాతీయ భావజాల వ్యాప్తికి, పాత్రికేయులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు అందరూ కలిసి పని చేయాలని సూచించారు.

# టిమ్స్ ఆస్పత్రి పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** చైతన్యపురి లో నిర్మాణం అవుతున్న టిమ్స్ హాస్పిటల్ పనులను సోమవారము మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ దేశంలోనే ఎల్ అండ్ టి కంపెనీతో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నామని, హైదరాబాద్ లో నాలుగు టిమ్స్ హాస్పిటల్స్ తోపాటు మరొకటి వరంగల్ లో ఒకటి కడుతున్నామని అని అన్నారు. పేదవారికి వైద్యం అందాలని ఉద్దేశ్యం తో హాస్పిటల్స్ నిర్మాణం చేయడం జరుగుతున్నదన్నారు. వైఎస్ఆర్ ఉన్నప్పుడే పేదవారు ఒక్క పైసా కట్టకుండా ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేశామని, ఉచిత విద్య కూడా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎల్ ఓ సి కి ఒక్క ఏడాదిలోని 1600కోట్లు ఖర్చుచేయడం జరిగింది అని, కేవలం 24 గంటల్లో మూడు లక్షల రూపాయల వరకు ఎల్ఓసి లను అందిస్తున్న ఘనత ప్రభుత్వాన్నిదని అని అన్నారు. ఎన్ని కొత్త ఆసుపత్రిలో వచ్చిన కానీ ఉస్మానియా ఆసుపత్రి ముందు రావని, ఉస్మానియా కొత్త ఆసుపత్రిని గోషామాల్ స్టేడియంలో నిర్మాణం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. డిసెంబర్ 25 నాటికి టిమ్స్ ఆసుపత్రి లో ఏడవ స్లాబ్ నిర్మాణం జరుగుతుందని, జనవరి ఎండింగ్ వరకు 8 కూడా వేయాలని కాంటాక్టను కోరారు. ఆసుపత్రి 14 ఫ్లోర్ లో ఏర్పాటు చేస్తున్నాం అని పోలీస్ స్టేషన్ , దేవాలయం, మాజిద్ లను ఇక్కడ ఏర్పాట్లు చేస్తున్నాం అని తెలిపారు. జూన్ జులై లోనే అందరికీ అందుబాటులో తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఆరు నెలల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయిపోవాలని ఎల్ , టీ అధికారులను కోరారు. మంత్రి వెంట రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# వైశ్యులు అంటే ప్రతిపక్షాలకు చిన్న చూపా?

**విశ్వంభర, హైదరాబాద్:** వైశ్యులు అంటే ప్రతిపక్షాలకు చిన్న చూపా?అల్లు అర్జున్ కు సపోర్ట్ గా మాట్లాడుతున్నారని తెలంగాణ ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత అన్నారు. సోమవారం అరణ్య భవన్‌లో విలేకర్లతో మాట్లాడతారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మరణించిన రేవతి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మహిళ. ఆమె మరణించడం బాధాకరం... హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శ్రీతేజ తల్లిని కోల్పోయాడు

ఆ బాధ ఎన్ని కోట్లు ఇచ్చిన పూడ్చలేనిది. అల్లు అర్జున్ శ్రీతేజ చికిత్స తామే చేయిస్తున్నామని అబద్ధాలు మాట్లాడారు. ఇప్పటి వరకు హాస్పిటల్ ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించింది. భవిష్యత్తు లో ఏమైనా ఉన్న ప్రభుత్వమే చూసుకుంటుంది... అవసరమైతే విదేశాల నుండి వైద్యులను రప్పించి మెరుగైన వైద్యం అందిస్తాము. రూ.25 లక్షలు బాధిత కుటుంబానికి ఇచ్చామని అల్లు అర్జున్ అంటున్నారు... కానీ రూ.10 లక్షలు మాత్రమే డీడీలు ఇచ్చారు. ఈ విషయంలో అల్లు అర్జున్ రేవతి కుటుంబానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. చేయని వాటికి చేసినట్లు ప్రచారం చేసుకోవడం అల్లు అర్జున్ కే చెల్లుతుంది. ప్రతిపక్షాలు అల్లు అర్జున్ కు సపోర్ట్ గా మాట్లాడుతున్నారు. అక్కడ చనిపోయిన కుటుంబం వారికి కనిపించడం లేదు. వైశ్యులు అంటే ప్రతిపక్షాలకు చిన్న చూపు లాగా ఉంది. ఎన్నికల సమయంలో అవసరమా అయ్యే వైశ్యులు ఇలాంటి సమయంలో కనిపించకపోవడం బాధాకరం. అల్లు అర్జున్ కు మద్దతు ఇచ్చిన బిజెపి , బిఆర్ఎస్ పార్టీలకు వైశ్యులు తగిన గుణపాఠం చెప్పాలి. ఆయా పార్టీలలో ఉన్న వైశ్యులు ఒకసారి పునరాలోచించాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి కానీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు కానీ అల్లు అర్జున్ పై ఎలాంటి పగ లేదు. అన్యాయం జరిగినా కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. అల్లు అర్జున్ వెంటనే ఆ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి.

# గాంధీభవన్‌కు వెళ్లిన అల్లు అర్జున్ మామ..

### - స్పందించిన పీసీసీ అధ్యక్షుడు

**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని హీరో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్‌లో కలిశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు, దీపాదాస్ మున్షీ ఉన్నారనే సమాచారంతో అయన గాంధీభవన్‌కు వెళ్లారు. పీసీసీ అధ్యక్షుడు మీడియా సమావేశంలో ఉన్నందున దీపాదాస్ మున్షీని కలిసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న మహేశ్‌కుమార్ గౌడ్ చంద్రశేఖర్ రెడ్డికి ఫోన్ చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ నేత. ఆయన నాకు మంచి స్నేహితుడు. చంద్రశేఖర్ రెడ్డి వచ్చినప్పుడు నేను మీడియా సమావేశంలో ఉన్నాను. దీపాదాస్ మున్షీని ఆయన కలిశారు. ఆమెతో చంద్రశేఖర్‌రెడ్డికి పెద్దగా పరిచయం లేకపోవడంతో తొందరగా మాట్లాడి వెళ్లిపోయారు. చంద్రశేఖర్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. ఒకట్రెండు రోజుల్లో కూర్చొని మాట్లాడదాం అని చెప్పాను" అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.




రిపోర్టర్స్ కావలెను
V3 NEWS విశ్వంభర తెలుగు దినపత్రిక
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

# భారతదేశ రాజకీయాల్లో అరుదైన నాయకుడు వాజ్‌పేయి

## ('భారత రత్న' అటల్ బిహారీ వాజపేయి గారి 98వ జయంతి సందర్భంగా)



"అటల్ జీ తమ ప్రసంగాలలో సునిషిత హాస్యాన్ని కురిపించేవారు. ఎంతో గంభీరమైన వాతావరణంలో అయినా హాస్యపు జల్లులు కురిపించి, శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేసేవారు. 1982లో నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ "శ్రమ యేవ జయతే" అని పిలుపునివ్వగా, అటల్ జీ "భ్రమ యేవ జయతే" అంటూ ఎద్దేవా చేశారు. తమ సునిషిత హాస్యక్తులతో అప్పుడప్పుడు ప్రభుత్వాలను సైతం ఇరకాటంలో పెట్టి తాను ఆనందిస్తూ.. ప్రజలను కూడా ఆనందింప చేసేవారు. రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ భాష అయిన హిందీలో ప్రసంగించి ప్రపంచ నేతల ప్రశంసలనందిన మహాత్మునిలా 1977లో విదేశాంగ మంత్రిగా శ్రీ అటల్ జీ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో భారత దేశ జాతీయ భాష హిందీలో అనర్గళంగా ప్రసంగించి, ప్రపంచ నేతలు అందరిని ఆకట్టుకొని భారత కీర్తిని ఖండ ఖండాంతరాల వరకు విస్తరింపజేశారు. 1995లో జెనీవాలో జరిగిన మానవ హక్కుల అంతర్జాతీయ సదస్సులో భారత బృందానికి నాయకత్వం వహించి తమ వాక్కు సమయమనంతో ప్రపంచ నేతలందరినీ ఆకట్టుకుని, మతోన్మాదంతో మతిభ్రమించిన పాకిస్తాన్ ను ఏకాకిని చేసి దాని దుష్టపన్నాగాన్ని కాలరాచి, ప్రపంచ వీధుల్లో భారత్ విజయ పతాకాన్ని ఎగరవేసిన భారతి రస పుత్రుడు మన అటల్ జీ అటల్ జీ అంటేనే భారత జాతీయ ఆత్మ. "

**ఇంతింతై వటువింతై...అన్న చందాన**

భారతావని నడిబొడ్డున గల మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ సంస్థానంలో 1926 డిసెంబర్ 25 న అటల్ జీ జన్మించారు. బాల్యం నుంచే వారు తనదైన శైలిలో అందరినీ ఆకట్టుకొని అందరిలో తలలోని నాల్కలా.... వ్యవహరించేవారు. బాల్యంలో కమ్యూనిస్టు భావాలు కలిగి ఉండి భారత కమ్యూనిస్టు పార్టీకి అనుబంధమైన ఏఐఎస్ఎఫ్ లో పనిచేశారు. కాని 1948లో దేశ విభజన వేళ కమ్యూనిస్టులు ప్రదర్శించిన ద్రోహబుద్ధికి కలత చెంది, తన 15 ఏట వ్యక్తి నిర్మాణం ద్వారా దేశోద్ధరణ అనే పవిత్ర లక్ష్యాన్ని చేపట్టి జాతీయ భావాలకు గని వంటిదైన పరమపూజ్య శ్రీ హెడ్గేవార్ స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిత్య శాఖా కార్యక్రమాల్లో చేరి క్రమంగా శారీరకంగా బలసంపన్నులై మానసికంగా జాతీయ భావ బలోపేతులై ఆర్ఎస్ఎస్ లో క్రియాశీలక కార్యకర్తగా ఘటనాయకుని బాధ్యత నుండి దేశనాయకుని దాకా "ఇంతింతై వటుడింతై తానంతై.... అన్న చందాన అటల్ జీ క్రమక్రమంగా ఎదిగారు.

**భావుకుడుగా.. సంపాదకుడుగా..**

అటల్ జీ ఎంతటి జాతీయవాదో అంతటి భావకుడు కూడా... అందుకే ఆయన ప్రసంగాలన్నీ ఎంతో వినసొంపుగా ఉండి ప్రజలందరినీ ఆకట్టుకునేవి. ఆయన గొప్ప భావకవి. బాల్యం నుండే ఆయన అనేక కవితలను వ్రాసేవారు. మధుర భావములతో కూడిన భావ గీతాలను ఎంతో చక్కగా ఆలపించేవారు కూడా.. అంతేకాక లక్నో నుంచి వెలువడి 'రాష్ట్ర ధర్మ్', 'పాంచజన్య' పత్రికలలో చాలా కాలం పని చేశారు. తదుపరి దేశ రాజధాని నుండి వెలువడుతున్న 'వీర్ అర్జున్' అనే పత్రికకు సంపాదకత్వ బాధ్యతను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తూ అనేక సంవత్సరాలు ఆ పత్రికను చక్కగా తీర్చిదిద్దారు. ఆయన భారతీయ సాహిత్యాన్ని కాచి వడబోసిన గొప్ప సాహితీవేత్త. మహాకవి తులసీదాసు 'రామచరిత మానస్' ను అమితంగా ఇష్టపడేవారు అటల్ జీ. అంతే కాకుండా అందులోని సారాన్ని బాగా వంట పట్టించుకున్నారు. నవలా సాహిత్య వినీలాకాశంలో శరత్ చంద్రిక వలె వెలుగుతున్న శరత్చంద్రుని నవలా సాహిత్యాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు శరత్ స్త్రీ పాత్రను రూపొందించే విధానాన్ని, ఆ పాత్ర చిత్రీకరణను చాలా సందర్భాల్లో అటల్ జీ ప్రశంసించేవారు. సంస్కృత కథా సాహిత్యంలో ఆచంద్రార్కంగా నిలిచిన విష్ణుశర్మచే రచించబడిన 'పంచతంత్ర' కథలు మానవ జీవిత నిర్దేశ కాలనీ వాటి ఎంతో ఆసక్తితో అధ్యయనం చేసేవారు. అటల్ జీ అనేక దశాబ్దాల పాటు మధుర భావ గంభీరంగా జాతీయ భావస్ఫోరకమైన కవితలెన్నో చక్కగా అల్లిన అటల్ జీ ని "జాతీయ కవి" గా పేర్కొంటే అతిశయోక్తి కాదేమో.....

భారతదేశం సామాజిక రాజకీయ పరిస్థితులను క్షుణ్ణంగా అవలోకించి జమ్మూ కాశ్మీర్ ను ఆక్రమించాలనే ప్రయత్నంలో మాటిమాటికి జరుగుతున్న పాకిస్తాన్ దురాక్రమణ మనస్తత్వాన్ని ఎండగడుతూ అటల్జీ రాసిన మేరే ఎక్కియావన్ కవితాయె కవితా సంపుటిలోని " జమ్మూకి పుకార్" అనే కవితలో కొంత భాగాన్ని చూద్దాం!

"...ఏమిటిది? దేశము మళ్లీ
చీలి ముక్కలుచెక్కలవునా!
రక్తసిక్తమ్మయి ధరిత్రి
నెత్తుటేరుల రుధిస్తుందా!
ఎంతవరకీ అసుర మాయల
జ్వాల లిచ్చుట క్రమిస్తాయి!
ఏమి భస్మాసురుని అడుగులు
ఎన్నాళ్ళిల స్పృశిస్తాయి!
ఎంత వరకీ జమ్ము ప్రాంతం
జ్వలించంగా సహిస్తామో!
ఎంతవరకీ హింసామద్యం
స్రవించంగా వహిస్తామో!
ఎంతవరకీ లాఠీ గోళీ
మౌనులంగా భుజిస్తామో!
ఎంతవరకీ శత్రుమూకలు
రక్తహోళీలాడుతాయో!
సహనమునకొకు హద్దు ఉంటది!
అబ్ధి కడుపున అగ్గి ఉంటది!
మలయ పవనం తుఫానవుతది!
భోళాశంకరుల పాలనేత్రం
తప్పకుండా విచ్చుకొంటది!
(అనువాదం ఆచార్య కసి రెడ్డి గారు)

సచ్చరితుడు - రాజకీయ చతురుడు..

1957లో మొట్టమొదటిసారిగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బలరాంపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొంది, లోక్సభ సభ్యునిగా భారత పార్లమెంటులో అడుగు పెట్టారు అటల్జీ. 1962లో ఓటమి పొందినా మళ్లీ 1967లో బలరాంపూర్ నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. 1971లో గ్వాలియర్ నుండి 1977లో 1980లో దేశ రాజధాని ఢిల్లీ నుండి విజయం సాధించి తమ విజయ పరంపరను చాటి చెప్పారు. కానీ 1984లో గ్వాలియర్లో మాధవరావు సింధియాతో పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చవిచూశారు. జాతిపిత గాంధీ మహాత్ముని ఆధ్యాత్మిక తత్వము, సర్దార్ వల్లభాయి పటేల్ అకుంఠిత కార్యదీక్ష, శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగనిరతి, ఆర్ఎస్ఎస్ ద్వితీయ సర్ సంఘచాలక్ గురూజీ నిస్వార్థ సేవ పరాయణాత్వము, పండిత దీనదయాళ్ ఉపాధ్యాయుని ఏకాత్మతా మానవతా విధానము అటల్ జీ పై గాఢమైన ప్రభావాన్ని చూపి, వారిని అనతి కాలంలోనే మచ్చలేని వ్యక్తిత్వం గల నాయకునిగా జాతి జనుల సంక్షేమానికై తన వ్యక్తిగత కాంక్షలను కూడా విడిచిపెట్టిన త్యాగశీలిగా కఠోర బ్రహ్మచర్య వ్రత దీక్షను బూనిన అపర భీష్మునిగా తయారు చేయగలిగాయి.

**భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం..**

ఆ తర్వాత జరిగిన రాజకీయ మార్పుల వల్ల జాతీయ ప్రతిపక్ష నేతల సమన్వయ లోపం వల్ల జనతా ప్రభుత్వం కుప్పకూలింది. 1980లో అటల్జీ సారథ్యంలో భారతీయ జనసంఘ్ ఆశయాల రూపకల్పనగా "భారతీయ జనతా పార్టీ" ఏర్పడింది. ఆనాటి నుండి 1986 దాకా అటల్జీ వ్యవస్థాపక అధ్యక్షునిగా సలిపిన నిరంతర కృషి ఫలితంగా యావత్ భారతావనిలో భాజపా శాఖోప శాఖలై విస్తరించి పటిష్టవంతమయ్యింది. అనితరసాధ్యమైన అటల్జీ సారథ్యంలో దినదినం ప్రవర్ధమానమైంది. అటల్జీ అజాతశత్రువుగా నాయకులందరి చేత ప్రశంసలు అందుకున్నారు. తమ పార్టీలో కురుపితామహునిలా సమస్యలు వచ్చినప్పుడు సామరస్య పూర్వకంగా పరిష్కరించేవారు. 1991లో ఎల్కే అద్వానీ, డాక్టర్ మురళీ మనోహర్ జోషీల మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాలను తాను సంధానకర్తగా ఉండి తొలగింపజేసి పార్టీ అభివృద్ధి కార్యక్రమంలో వారిని భాగస్వాములను చేశారు. అలాగే ఉమా భారతి, గోవిందాచార్యుల మధ్య తలెత్తిన వివాదాన్ని, హవాలా జోరు హవాలో కొట్టుకుపోతున్న వేళ పార్టీని ఎంతో ప్రజ్ఞా పాటవాలతో, విజ్ఞతతో పార్టీ గౌరవ ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా కాపాడగలిగారు అటల్జీ. అయోధ్యలో బానిస సంకేతాన్ని కరసేవకులు కూల్చినప్పుడు సహజంగా లౌకికవాది అయిన అటల్జీ కొంత కలత చెందినా తన పార్టీలోనే కొంతకాలం అసమ్మతిని ఎదుర్కొనవలసి వచ్చింది. ఎంతో విశాల హృదయంతో ఆ పరిస్థితిని అంతా చక్కదిద్ది, అందరిని దయా హృదయంతో తన అక్కున చేర్చుకోగలిగారు. అంతటి విశాల హృదయులు అటల్‌జీ.

**అజాతశత్రువు - మహా మనీషి**

అటల్ జి 1957 నుంచి ఆ జీవన పర్యంతం పార్లమెంటులోనూ బయట కొనసాగించిన ప్రసంగాలు భారతీయులనే కాదు ప్రపంచ నేతలను సైతం మంత్రముగ్ధులను చేశాయి. భాజపాను ద్వేషించే వారైనా సరే, అటల్ జీని మాత్రం అమితంగా గౌరవిస్తారు. అభిమానిస్తారు. ప్రియ సంభాషణ చతురులైన అటల్ జీ ని అందరూ అజాతశత్రువుగా కొనియాడుతారు. అటల్ జీ తమ ప్రసంగాలలో సునిశిత హాస్యాన్ని కురిపించేవారు. ఎంతో గంభీరమైన వాతావరణంలో నైనా సరే, హాస్యపు జల్లులు కురిపించి శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేస్తారు. 1982లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ "శ్రమ యేవ జయతే" అని పిలుపునివ్వగా, అటల్జీ "భ్రమ యేవ జయతే" అంటూ ఎద్దేవా చేశారు. వాస్తవంగా చూస్తే ఆనాడు దేశాన్ని పరిపాలించింది భ్రమతో కూడుకున్న ప్రభుత్వమే కదా! సునిశిత హాస్యోక్తులతో అప్పుడప్పుడు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టి, తాను ఆనందిస్తూ ప్రజలను ఆనందింపజేసే చతుర సంభాషణాధురీణులు అటల్జీ.

1977లో విదేశాంగ శాఖ మంత్రిగా అటల్జీ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారత దేశ అధికార భాష అయిన హిందీలోనే అనర్గళంగా ప్రసంగించి, ప్రపంచ ప్రజలందరినీ ఆకట్టుకొని భారత స్వాభిమానాన్ని దేశ ఘన కీర్తిని ఖండ ఖండాంతరాల దాకా విస్తరింపజేసిన మహా మనీషి అటల్జీ. 1995లో జెనీవాలో జరిగిన మానవ హక్కుల అంతర్జాతీయ సదస్సులో భారత బృందానికి నాయకత్వం వహించి తమ వాక్ సంయమనంతో ప్రపంచ నేతలందరినీ ఆకట్టుకొని మతోన్మాదంతో ఉడికిపోతున్న పాకిస్తాన్ ను ఏకాకిని చేసి, ఆ దేశ దుష్ట పన్నాగాన్ని కాలరాచి, ప్రపంచ వీధులలో భారత్ విజయకేతనాన్ని ఎగురవేసిన ఘనచరితుడు అటల్‌జీ.

**భారత్ అత్యున్నత పురస్కారం "భారతరత్న" గా అటల్‌జీ..**

అరువదేళ్ల రాజకీయ జీవితంలో 40 వసంతాల పార్లమెంటరీ జీవితంలో మిత్రులనే తప్ప శత్రువులను ఎరుగరు అటల్జీ. భారత ప్రధాన సజీవులైన సర్వ శ్రీ పండిత నెహ్రూ లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మొరార్జీ దేశాయ్, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, పీవీ నరసింహారావు గారెలు అటల్ జీ ని "శ్రీ పండిత గోవింద వల్లభ పంత్ ఉత్తమ పార్లమెంటేరియన్" గా ప్రశంసించారంటే వారి ప్రతిభ సంపత్తులు ఎంతటివో అర్థమవుతుంది. సహజకవిగా కీర్తిగాంచిన అటల్జీ 40 ఏళ్లుగా పార్లమెంటులో కొనసాగించిన ప్రసంగాలను చక్కని పుస్తక రూపంలో వెలువరించారు. ఈ గ్రంథం భావి భారత నేతలకు అందరికీ పాఠ్య గ్రంథంగా వినియోగపడుతుందంటే అతిశయోక్తి కాదేమో! అనితర సాధ్యమైన ఆయన కార్య సారధ్యమునకు అసమానముగు రాజ నీతిజ్ఞతకు మెచ్చి భారత ప్రభుత్వం "పద్మ విభూషణ్" బిరుదు తో సత్కరించింది.

మరణానంతరం 2015 లో భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" పురస్కారం తో శ్రీ అటల్ బిహారీ వాజపేయిని గౌరవించి తన విజ్ఞతను చాటుకున్నది. ఆ సత్కారం ఆయనకే కాదు భారత రాజనీతికే జరిగిన సన్మానమని నాడు ప్రజలంతా అభినందించారు. ఆనందించారు. శీలవంతమైన వ్యక్తిత్వానికి అమితంగా ప్రభావితుడైన బహుభాషా కోవిదుడు, అపర చాణిక్యుడు, భారత మాజీ ప్రధానమంత్రి, అయిన శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు గారు అటల్ జీని "గురుదేవ్" గా సంభావించి సత్కరించారంటే అటల్జీది ఎంతటి ఉన్నత వ్యక్తిత్వమో అర్థమవుతుంది. అటల్ జి భారత ప్రజానీకానికి ముఖ్యంగా నాయక గణానికి గురుదేవులే మరి!

భారతదేశ రక్షణ నిమిత్తం అటల్ జి ఇచ్చిన సందేశాలు అపూర్వమైనవి. 2018 ఆగస్టు 16న 93 సంవత్సరాల భారత పూర్వ ప్రధానమంత్రి, కవి, పాత్రికేయుడు, రాజనీతి దురంధరుడు, పండితుడు, విమర్శకుడు, సమరసవాది, సమన్వయ వాది, మానవతావాది, ప్రకార దేశభక్తుడు, యోగి అరవిందులు చెప్పిన అఖండ భారతాన్ని దర్శించిన మహాదృష్ట. దార్శనికుడు అన్నింటిని మించి భారత జాతీయ ఆత్మ. అజన్మ బ్రహ్మచారి, అయిన అటల్ బిహారీ వాజపేయి మనలను వదిలి వెళ్లారు. నేడు మన మధ్య లేరు. కాని ఆయన అక్షరాలు ఉన్నాయి. ఆ అక్షరాల్లో దాగిన అంతరం గాలు ఉన్నాయి. వాటిని అధ్యయనం చేసి భారతీయ జనత ఉన్నది. ఆయన వెనుక ప్రాచీన ఆర్వాచీన భారతీయ విజ్ఞాన శాస్త్ర సంపద ఉన్నది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శిక్షణ ఉన్నది. జమ్ము కాశ్మీర్ నిమిత్తం ప్రాణాలర్పించిన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ నేతృత్వమున్నది. ఏకాత్మ మానవతావాద ప్రవక్త పండిత దీన్ దయాళ్ జీ మార్గదర్శనం ఉన్నది. అందుకే అటల్ జీ మన కళ్ళ ముందు "భారత జాతీయ ఆత్మ" గా చిరకాలం కనిపిస్తారు. ఆ మహనీయునికి అశేష భారత ప్రజావళి పక్షాన అక్షర సుమాంజలి.

### ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన వేళ..

1975 జూన్ 25 అర్ధ రాత్రి దేశభక్తుల పట్ల జాతీయ వాదుల పట్ల కాళరాత్రిగా పరిణమించింది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రభుత్వ నేతృత్వంలో నిరంకుశత్వానికి పరాకాష్టగా అత్యవసర పరిస్థితిని విధించి ప్రజల, పత్రికల ప్రాథమిక హక్కులను కాలరాచింది. ఫలితంగా భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. అప్పుడు భారత జాతీయ నాయకుడైన అటల్జీని, లోకనాయక్ జయప్రకాష్ నారాయణ్ను, మొరార్జీ దేశాయ్ తదితర జాతీయ నాయకులను చెరసాలలో బంధించడం జరిగింది. స్వాతంత్ర్య సంగ్రామంలో భాగంగా 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో తెల్లదొరలను ఎదిరించి అనేక పర్యాయాలు జైలు శిక్షణ అనుభవించిన స్వాతంత్ర సమరయోధుడైన అటల్జీకి జైలుకు వెళ్లడం అంత కొత్తేమీ కాదు కదా! మహాత్ములైన వారి పట్ల "చెరసాలలు వరచంద్రశాలలే..." అవుతాయి కదా!

1977లో లోక్ నాయక్ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారి పిలుపుమేరకు సిద్ధాంతాలకతీతంగా నాటి ప్రతిపక్షాలన్నీ 'జనతా పార్టీ'లో విలీనమయ్యాయి. ఫలితంగా నూతనంగా 'జనతా ప్రభుత్వం' ఏర్పడింది. నాటి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి నేతృత్వంలో ఏర్పాటైన మంత్రివర్గంలో అటల్ జీ విదేశాంగ శాఖ మంత్రివర్యునిగా పదవీ బాధ్యతలు చేపట్టి 1979 దాకా సమర్థవంతంగా ఆ శాఖను నిర్వహించారు. ఆ రెండేళ్లలో విదేశాంగ మంత్రిగా అటల్జీ ప్రదర్శించిన తీరు, వ్యవహార దక్షత నేటికీ కూడా ప్రపంచ నాయకుల చేత కొనియాడ బడుతుంది అంటే అతిశయోక్తి కాదేమో! వారు ప్రదర్శించిన అకుంఠిత కార్యదీక్ష దక్షతలు "న భూతో న భవిష్యతి."అటల్ జీ హయాంలో పాకిస్తాన్, చైనా, అమెరికా వంటి దేశాలతో భారత్ కు గట్టి సంబంధాలు ఏర్పడ్డాయి. ఆయన చూపిన విదేశాంగ విధానం ఏనాటికైనా ఈ దేశానికి శ్రేయోదాయకం అని చెప్పవచ్చు.



-"సాహిత్య కళా విభూషణ"
చౌదూరి నరసింహారావు
సాహిత్య, సామాజిక విశ్లేషకులు

# వినియోగదారుడా.. మేలుకో




భారతదేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24ని జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారు. వినియోగదారుల రక్షణ చట్టం భారత రాష్ట్రపతి ఆమోదం పొందింది. వినియోగదారులకు వారి హక్కులు ,బాధ్యతలపై అవగాహన కల్పించడమే ఈ రోజు ఉద్దేశం.

వినియోగదారులకు తమ హక్కులపై మరింత అవగాహన కల్పించేందుకు ఈ చట్టం అమలులోకి వచ్చింది. వినియోగదారుల హక్కులను పరిరక్షించడం ,వినియోగదారుడు మార్కెట్ దుర్వినియోగానికి గురికాకుండా చూసుకోవడం ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం తమ అవసరార్థం వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసేవారు వినియోగదారులు. కొనుగోలుదారు అనుమతితో ఆ వస్తువులు, సేవలు వినియోగించుకునేవారు సైతం వినియోగదారులే. జిల్లాలో వినియోగదారులకు జరిగే అన్యాయంపై జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం పోరాటం చేస్తుంది. వినియోగదారుల రక్షణ చట్టం అన్యాయమైన వాణిజ్య పద్ధతులపై చెక్ ఉంచుతుంది.ఈ పద్ధతుల నుండి వినియోగదారులకు రక్షణను కూడా అందిస్తుంది. సమర్థవంతమైన పరిష్కార ఫోరమ్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు వారి వివాదాలను త్వరగా పరిష్కరించడంలో ఈ చట్టం సహాయపడుతుంది. అప్పీలేట్ కోర్టులు వినియోగదారులు తమ వ్యత్యాసాల యొక్క చవకైన పరిష్కారాన్ని పొందేలా చూస్తాయి.

జాతీయ వినియోగదారుల దినోత్సవంలో భాగంగా ఈ ఏడాది నినాదం "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు డిజిటల్ సౌలభ్యం "ఈ నినాదం వినియోగదారులకు బహుళ ప్రయోజనాలు చేకూర్చనుంది ప్రస్తుతం ఉరుకులు పరుగుల జీవితంలో నేరాలు ఘోరాలు మోసపూరిత ప్రకటనలు ఆన్లైన్ మోసాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతున్న కల్తీలు ఇవన్నీ ఒక ఎత్తు అయితే మరో ప్రక్క విద్య, వైద్యం, వ్యాపారంగా మారడం ,ఫైనాన్స్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్స్ ,రియల్ ఎస్టేట్ లాంటి కొన్ని సంస్థలు చేస్తున్నటువంటి మోసాలకు వినియోగదారిలో విపరీతంగా నష్టపోతున్నారు తమకు జరిగిన కష్టనష్టాలకు జిల్లా వినియోగదారుల కమిషన్లు, రాష్ట్ర కమిషన్లు, జాతీయ కమిషన్లు, మరియు రాష్ట్రంలోని వినియోగదారుల సంఘాలు పనిచేస్తున్నప్పటికీ సత్వర న్యాయం వినియోగదారుడు పొందలేకపోతున్నాడు ఇట్టి తరుణంలో భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ వినియోగదారుల సంఘాల కోరిక మేరకు వినియోగదారుల సౌలభ్యం కోసం 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టని రూపకల్పన చేయడం జరిగింది, ఈ చట్టం ద్వారా మనము ఎక్కడ వస్తువు కొన్న ఉదాహరణకు ఢిల్లీలోను బాంబేలోనూ మనం టూర్ లో వెళ్ళినప్పుడు ఏదైనా వస్తువు కొనుక్కొని వస్తాము, మనముండే హైదరాబాదే కానివ్వండి ఏదైనా గ్రామీణ ప్రాంతము ఏ జిల్లాలో వాళ్ళం అదే జిల్లాలో వినియోగదారుల కమిషన్లు కేసులు వేసుకొని నష్టపరిహారం పొందే అవకాశం కల్పించడం జరిగింది, మోసపూరిత ప్రకటనలు యాడ్ ఇచ్చేటువంటి సెలబ్రిటీలకు 50 లక్షల వరకు జురుమానా తో పాటు జైలు శిక్ష విధించనుంది.

కల్తీలు చేసిన వారికి కూడా జైలు శిక్షతోపాటు జుర్మాన విధించే విధంగా ఆన్లైన్ కొనుగోలు చేసే వాళ్ళు కూడా కష్టం నష్టం జరిగితే వినియోగదారుల కమిషనర్లను ఆశ్రయించవచ్చు మరియు భారత ప్రభుత్వం C C P A సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఏర్పాటు చేయడం జరిగింది తప్పుడు ప్రచారం మోసాలు చేసే పెద్ద పెద్ద కంపెనీల పైన కూడా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీకి ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకునే అవకాశం ఉంది, అదేవిధంగా స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ డిస్టిక్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీస్ ని కూడా పనిచేస్తూ ఉన్నాయి, కావున వినియోగదారులు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు తమ ఇంటి వద్ద నుండే తమ మొబైల్ ఫోన్ల ద్వారా అంతర్జాలం ద్వారా ఫిర్యాదులు చేసుకునేటువంటి వెసులుబాటు కల్పించడం జరిగింది అదే "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం " అందుకు జాతీయస్థాయిలో కన్స్యూమర్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది వాట్సాప్ ద్వారా కూడా మనం మనము ఫిర్యాదు చేయవచ్చు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్ నెంబర్ 1915 or 8800001915 ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు

వినియోగదారులమైనటువంటి మనము మన హక్కులను తెలుసుకుందాం బాధ్యతగా వ్యవహరించుదాము ఇవి ఏ మన హక్కులు - వస్తువులను సేవలను ఎంపిక చేసుకునే హక్కు, సమాచారం పొందే హక్కు, ప్రాతినిధ్యం వహించే హక్కు- వినియోగదారుల రక్షణహక్కు, వినియోగదారుల విద్యను అభ్యసించే హక్కు, మన హక్కులను తెలుసుకుందాం విపని వీధిలో వినియోగదారుడే రారాజు అని చాటుకుందాం.



- ఏలే వెంకటేశ్వర్లు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, క్యాట్కో - తెలంగాణ
సెల్ : 9441659144

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**




**విశ్వంభర, భూపాలపల్లి :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మండలం సీతారాంపూర్‌లో గ్రామానికి చెందిన వన్ వర్ల్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి సీతరాంపూర్ షటిల్ ప్రీమియర్ లీగ్ సీజన్ – 2 టోర్నీ ముగింపు, బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విన్నర్ టీం కు రూ.10 వేలు, రన్నర్ టీం కు రూ.5 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతమిస్తుందని ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. గెలవలేనన్న ఆశ లేనివాడు ఆటకు ముందే ఓడిపోతాడని, ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో ఆడాలని సూచించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే



**విశ్వంభర, మహబూబాబాద్:** పర్వతగిరిలోని సోమ్లా తండా గ్రామంలో మృతుల కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ మేరకు గ్రామానికి చెందిన ఇస్లావత్ మంగితి, పర్వతగిరి గ్రామానికి చెందిన కుడుక వెంకట్ నర్సమ్మల మృతదేహాలకు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యూ బోయిగూడలో క్రిస్మస్ వేడుకలు



**విశ్వంభర, న్యూ బోయిగూడ:** క్రిస్మస్ పండుగ ప్రేమకు చిహ్నం, క్రిస్మస్ పండుగ ప్రేమకు చిహ్నమని హెచ్.ఎం. ఫాదర్ ఉదయ భాస్కర్ అన్నారు. సెంట్ ఫిలమేనా గర్ల్స్ హై స్కూల్ న్యూ బోయిగూడా లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ టిచర్ యోగా గురు సరోజని రామారావు, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలలకు సరోజని రామారావు, జ్యోతి రాజా పి.స్వరూపా రాణి, డా.హిప్నో పద్మా కమలాకర్ బహుమతులు, పుస్తకాలు, స్నాక్స్, కేకులు అందజేసారు .శాంతి పుష్కలంగా ఉండాలని కోరుకొనే పండుగన్నారు . క్రిస్మస్ బహుమతులు హృదయం నుంచి వస్తాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంట్ ఫిలమేనా గర్ల్స్ హై స్కూల్ న్యూ బోయిగూడా టిచర్స్ రత్నమాల, ఫ్లొరి, ట్రీజ, సౌజన్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా తెలంగాణ తమిళ్ సంఘం వార్షికోత్సవం





**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ తమిళ్ సంఘం ఆరో వార్షికోత్సవం హైదరాబాద్ బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కనులపండువగా జరిగింది. సకుటుంబ సమేతంగా నగర పరిసరాలలో ఉండే తమిళులు సంప్రదాయ దుస్తులను ధరించి పండుగ వాతావరణం లో పాల్గొన్నారు. సంస్కృతిని చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలతో నృత్యలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఏఎస్ శ్రావణి ఆవిష్కరణ చేసి ప్రసంగించారు. తమ సంస్కృతిని తమ ప్రాంతాన్ని అక్కడి ప్రజలను ఇక్కడ ఏకం చేసి ఒక సమ్మేళనంగా ఒక వేదిక వద్దకు తమిళ్ లందరినీ నగరంలో ఒక చోటకి తీసుకొచ్చినందుకు వారిని అభినందించారు. కార్యక్రమంలో మోహన ప్రియా, మాణిక్య వాసరం, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. తమిళి సంఘం అధ్యక్షుడు ఎంకే బోసు మాట్లాడుతూ మనం ఎంత ఎత్తు ఎదిగిన మన ప్రాంతాన్ని మన ప్రాంత సంస్కృతిని మరువద్దని మన సంస్కృతిని భావితరాలకు తెలియజేసే విధంగా మన పిల్లలను ఆ దిశగా తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం అతిథులను జ్ఞాపిక శాలువాతో సత్కరించారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర సభ్యుల ముఠా అరెస్ట్



**విశ్వంభర, భూపాలపల్లి :** గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు సభ్యులు గల అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి నుంచి 160 కిలోల గంజాయి, మరియు షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మీడియా సమావేశంలో తెలిపారు. గంజాయి అక్రమ రవాణా గురించి నమ్మదగిన సమాచారం మేరకు ఘనపురం (ము) ఎస్సై అశోక్ , తన సిబ్బందితో కలిసి రవి నగర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ములుగు వైపు నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు ను ఆపి తనిఖీ చేయగా 75 ప్యాకెట్లలో సుమారు 160 కిలోల గంజాయి కనిపించగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. తోట మాధవరావు, బీమ్ ప్రసాద్ కారి సోమరుటాక్రి , మక్కువ మోసిస్ అను నలుగురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం దారకొండ గ్రామం కు చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి భూపాలపల్లి పరిసర ప్రాంతాలలో అమ్ముటకు స్విఫ్ట్ కారులో తీసుకొని వస్తుండగా ఘనపురం మండలం రవి నగర్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా పట్టుబడినారు. పై నలుగురు వ్యక్తులని అరెస్టు చేసి స్విఫ్ట్ కారు మరియు 160 కిలోల గంజాయి స్వాధీన పరుచుకుని , కేసు నమోదు చేసి నిందితులని కోర్టు ఎదుట హాజరు పరచడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు పీవీ

ఎమ్మెల్యే నాయిని



**విశ్వంభర, హనుమకొండ:** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞాశాలి బహు భాష కోవిదుడు పీవీ నరసింహా రావు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఎంపీ కడియం కావ్య వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజులు పి.వి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హన్మకొండ బస్టాండ్ వద్ద ఉన్న పి.వి. కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు అన్నారు. అర్ధశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి అని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 1972లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచారు.

# శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ సమావేశంలో సిబ్బంది వినతి



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళ కాంట్రాక్ట్ స్వీపర్ వర్కర్స్ పై అనుచితంగా ప్రవర్తిస్తున్న శానిటరీ ఇన్?స్పెక్టర్ రాజేష్ పై తక్షణం చర్య తీసుకోవాలని సిబ్బంది ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నకు వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశం సందర్భంగా సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, సిఐటియు పట్టణ నాయకులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది దండు హేలేంద్ర, సుజాత, మంజుల, నిర్మల, ఆవుల వీరన్న అధికారులకు వివరించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేష్ మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దూషిస్తున్నాడని అతన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. రాజేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ కాదని అతను కేవలం జూనియర్ అసిస్టెంట్ అయి ఉండి ఇన్చార్జిగా ఈ పని చేస్తున్నాడని తెలిపారు. అతని ప్రవర్తన పట్ల గతంలోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో అతను మరింత వేధింపులను పెంచాడని వారు తెలిపారు. తక్షణం అతన్ని సానిటరీ ఇన్స్పెక్టర్గా తగ్గించి ఆఫీస్ పనికి కేటాయించి తమకు న్యాయం చేయాలని మున్సిపల్ సిబ్బంది కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు



**విశ్వంభర, భూపాలపల్లి:** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి జిల్లా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి ప్రజలు అందచేసిన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజల ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 32 దరఖాస్తులను పరిష్కరానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని, ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార స్వభావంపై దరఖాస్తుదారునికి సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నవ సమాజ నిర్మాతలు

మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ



**విశ్వంభర, వరంగల్:** ఈ పోటీ ప్రపంచంలో నేటి విద్యార్థులే నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 62వ డివిజన్ లోని ఉనికి చర్ల శివారులో ఉన్న శ్రీనివాస రామానుజనే కాన్సెప్ట్ స్కూల్ అన్యువల్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు.. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పెద్దవారి గౌరవించడం, తోటి వారికి సహాయం చేయడం, అలవాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు ఎదుటి వారికి సహాయ సహకారాలు అందించే విధంగా నేర్పించాలన్నారు. పెంచాలని సూచించారు అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి కదలికలను గుర్తించి వారి ప్రతిభను వెలికి తీయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అరుణ, డైరెక్టర్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫోర్త్ సిటీలో భూ నిర్వాసితులకు పట్టాలు ఇస్తాం

మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి



**విశ్వంభర, తుక్కుగూడ :** ఫార్మాసిటీలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కుందుకూరు మండలం మీరా?న్ పేట గ్రామానికి చెందిన దాదాపు 100 మంది రైతులుకే ఎల్ ఆర్ ను కలిశారు. 112 సర్వేనంబర్ లో 844 ఎకరాల భూమిని టి జి ఎల్ ఎల్ సి తీసుకుని 86 ఎకరాలకు ఇంకా పరిహారం ఇవ్వలేదని బాధితులు వాపోయారు. దీనిపై కిచ్చెన్న మాట్లాడుతూ అసైన్డ్ భూములు కోల్పోయిన బడుగు, బలహీన వర్గాలకు ప్లాట్ల సర్టిఫికేట్లు, నష్టపరిహారం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా కర్షకులందరికీ పరిహారం, ప్లాట్లు వీలైనంత త్వరగా ఇప్పిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, ఏనుగు జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, కంబాలపల్లి మధన్ పాల్ రెడ్డి, దేరంగుల నర్సింహా, బోడ బాల్ రాజ్.శంకర్, జంగయ్య .విష్ణు సహా పలువురు కాంగ్రెస్, రైతు నాయకులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో దూసుకెళ్లాలి

- విద్యార్థుల లక్ష్యం వైపు అడుగు వేయాలి
- టెక్ వేవ్ ఎంఎన్సీ కంపెనీ చైర్మన్ దామోదర్ రావు




**విశ్వంభర, హనుమకొండ:** మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచంలో విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టాలి నిత్యం తరగతి గదుల్లో పుస్తకాలతో కుస్తీ పట్టే ఇంజినీ రింగ్ విద్యార్థినులు వేదికపై కొత్త కొత్త డిజైన్ దుస్తులతో మెరిశారు. ఫ్యాషన్ షో, నృత్యాలతో హూర్రూ తలూగించారు. హనుమకొండ భీమారంలోని ఎస్వీ ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో గత మూడ్రోజులుగా జరుగు తున్న టెక్ క్వెస్ట్ 2024 వేడుకలు ముగి శాయి. ముగింపు వేడుకల్లో టెక్ వేవ్ ఎంఎన్సీ కంపెనీ చైర్మన్ గుమ్మాడపు దామోదర్ రావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రస్థానంలో నిలిచి మారుతున్న కాలానికి అను గుణంగా పోటీ ప్రపంచంలో దూసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఎస్వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్ రావు, మాట్లాడుతూ ఎస్ వి ఎస్ విద్యాసంస్థల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు బంగారు భవిష్యత్తును ఏర్పరచుకున్నారు విద్యార్థుల లక్ష్యం వైపు తీసుకెళ్లాలి బంగారు భవిష్యత్తు ఏర్పార్చుకొని తల్లీ దండ్రులకు కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి మా ఎస్వీఎస్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉత్తీర్ణస్థాయిలో డాక్టర్లు ఆ లాయర్లుగా ఇంజనీర్లుగా సినిమా యాక్టర్స్ గా వివిధ రంగాలలో స్థిరపడినారు మాకు ఎంతో గర్వంగా ఉంది అన్నారు. విద్యార్థులు ఏ కోర్స్ అయినా ఇష్టంతో చదువుకోవాలి ఉత్తీర్ణులై విజయకేతనం ఎగరవేయాలన్నారు.

## గీతం పాలక మండలి సభ్యులుగా ఇద్దరు మహిళా నాయకులు

స్వాగతించిన గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్





**విశ్వంభర, సంగారెడ్డి :** గాంధీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ (గీతం) పాలక మండలి (గవర్నింగ్ బాడీ) సభ్యులుగా ఇద్దరు ప్రముఖ మహిళా నాయకులు జస్టిస్ కె.విజయలక్ష్మి, పద్మజ చుండూరు చేరినట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యూహాత్మక చర్య విశ్వవిద్యాలయం యొక్క వైవిధ్యం, మహిళా ప్రాతినిధ్యం, దాని నాయకత్వ నిర్మాణంలో చేర్చడం పట్ల అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోంది. జస్టిస్ కె.విజయలక్ష్మి, ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ కె.విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టులలో న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవంతో గీతం పాలక మండలిలో చేరారు. ఆమె విశిష్టమైన కెరీర్ లో రెండు రాష్ట్రాలలో ప్రభుత్వ న్యాయవాదిగా కూడా సేవలందించారు. మధ్యవర్తిత్వ వ్యవహారాలలో నిపుణురాలిగా ప్రసిద్ధి చెందిన జస్టిస్ లక్ష్మి, తన న్యాయపరమైన చతురతతో విశ్వవిద్యాలయ పాలనను గణనీయంగా మెరుగుపరచగలరని అభిలషిస్తున్నారు.

విశ్వంభర V3 NEWS

## ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలి



**విశ్వంభర, కందుకూరు:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అధికారిక కార్యాలయంలో ప్రజావాణిలో గత జనవరి నెలలో కందుకూరు మండలం అన్నీ గ్రామాల ప్రజలు ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్నారు. అందులో నేదునూరు గ్రామం లో 1700 వరకు ప్రజాపాలన లో ఆరు గ్యారంటీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో 300 వరకు దరఖాస్తులు ఆన్లైన్ లో ఎక్కక పోవడంతో ఆర్డీవో కి వినతి పత్రం అందజేశారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కోఆర్డినేటర్. ఎండి .అఫ్జల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు తక్షణమే పరిష్కరించండి



**విశ్వంభర, మహబూబాబాద్ :** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రజల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరించి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## బీటీ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం తుమ్మలూర్ గ్రామ పంచాయతీకి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి తుమ్మలూర్ నుండి మహేశ్వరం వరకు మంజూరు అయినటువంటి ఆర్ అండ్ బి బి టి రోడ్ ను తనిఖీ చేసారు. తుమ్మలూర్ లో ఉన్న ప్రైమరీ స్కూల్ ను సందర్శించి అక్కడ ఉన్న మధ్యాహ్న భోజన పథకం క్రింద అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. సరిపోయినంత మొత్తం లో వంట చేయవలెనని, పరిశుభ్రత పాటించాలని, రుచికరంగా ఉండాలని అక్కడ ఉన్న సిబ్బందికి టీచర్లకు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క సిలబస్, పాఠాలు గురించి, మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృధి అధికారి.శైలజ రెడ్డి తుమ్మలూరు పంచాయతీ కార్యదర్శి .అలివేలు తుమ్మాలూర్ పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో వైద్య సదుపాయాల కోసం గ్రీవెన్స్ డేలో వినతి



**విశ్వంభర, వలిగొండ:** ఆరూరు గ్రామంలో గత 20 రోజుల నుండి పల్లె దవాఖానలో డాక్టరు లేక రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం గురించి గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ దృష్టికి, జిల్లా వైద్య అధికారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి వెంటనే డాక్టర్ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు వినతి



**విశ్వంభర, ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి పెద్ద బస్టాండ్ సెంటర్లో భారతరత్న అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన కోసం సోమవారం గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. విగ్రహం ఏర్పాటు అనుమతి కోసం సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం రామ్, కోశాధికారి గోపందాస్ కృష్ణ తో కలిసి దరఖాస్తు ఇచ్చినట్లు తెలిపారు.

# ఘనంగా రోజ్‌గార్ మేళా









**విశ్వంభర, హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో జరిగే ఈ ఉద్యోగ మేళాలో ప్రధాని మోదీజీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని వివిధ విభాగాల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా నగరం లో వేరు వేరు చోట్ల కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ లు నియామక పత్రాలను అభ్యర్థులు కు అందించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న రోజ్‌గార్ మేళాలో భాగంగా ఉద్యోగ నియామక పత్రాలు అందించి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వంలో పారదర్శకతతో, విద్యార్హత ఆధారంగా, ప్రతిభ ఆధారంగా ఉద్యోగ నియామక ప్రక్రియ జరుగుతోంది. 22 అక్టోబర్ 2022 నాడు దేశ యువతకు దీపావళి కానుకగా 'రోజ్ గార్ మేళా'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇదొక నిరంతర ప్రక్రియ 12 లక్షల ఉద్యోగాలు టార్గెట్ గా పెట్టుకుని.. దీన్ని పూర్తిచేసే దిశగా కేంద్రం ముందుకెళ్తోందని తెలిపారు. ఇవి కాకుండా స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా యువతలోని పారిశ్రామిక నైపుణ్యాన్ని (ఎంటర్-ప్రెన్యూర్-షిప్ క్వాలిటీ) వెలికితీస్తూ.. వారు ఉపాధి కోసం వెతికే స్థితి నుంచి ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోంది. ఉద్యోగాలు పొందిన యువత .. సమాజంలో మరో పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగేలా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహం అందిస్తున్నది అని అన్నారు.

## కలెక్టరేట్ వద్ద రామన్నగూడెం బాధితుల ధర్నా



**విశ్వంభర, నెల్లికుదురు:** ఇంటి స్థలాల కోసం పట్టాలిచ్చిన భూమిని వెంటనే పెంచాలని కోరుతూ మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెం 60 కుటుంబాల బాధితులు జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు.వీరికి సిపిఎం మద్దతు పలుకుతూ బాసటగా నిలిచింది. సమస్యపై మాట్లాడడానికి రావాల్సిందిగా కలెక్టరేట్ నుంచి పిలుపు రావడంతో కొందరు వెళ్లి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు సమస్య వివరించి గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు. దీంతో కలెక్టర్ మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని నెల్లికుదురు ఉప తహసిల్దార్ తరంగిణిని ఆదేశించినట్లు బాధితులు తెలిపారు.

**27 ఏళ్లు గడిచినా ఇవ్వలేదు: సిపిఎం**

1998లో 60 పేద కుటుంబాలకు ఇళ్ల కోసం స్థలాలు ఇచ్చి 27 సంవత్సరాలు గడిచినా ఎందుకు పంచడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదలు పట్టాలు చేత పట్టుకొని భూమి పంచండని కోరినా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత భూమిలో కొంత ఓ వ్యక్తి తన పేర పట్టా చేయించుకున్నాడని, వెంటనే ఆ భూమిని రికార్డులను మించి తొలగించి మొత్తం భూమిని పేదలకు పంచి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు.

## సీపీఐ వంద వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**విశ్వంభర, మహేశ్వరం :** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 వసంతాల ఉత్సవాల గోడపత్రికను మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య గోడపత్రికను ఆవిష్కరిస్తూ వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించింది. 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరంలోకి అడుగు పెడుతుంది. దేశంలో వంద సంవత్సరాలు ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందింది. స్వతంత్రం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడు అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీర చరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రం కొరకు సంస్థానాల విముక్తి కొరకు తాడిత పీడిత జనవాలి కొరకు వేలాది మంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా సోషలిస్ట్ కమ్యూనిస్టు భావాలను వ్యాప్తి చేస్తున్నారని 1922లో పెషవర్ కుట్ర కేసు, 1924 సంవత్సరం కాన్పూర్ లో పార్టీ వ్యవస్థాపక మహాసభకు ముందే బుల్విక్ కమ్యూనిస్టు భావాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## మాజీ ప్రధాని పీవీ చిత్రపటానికి ఘన నివాళి



**విశ్వంభర, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ హనుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీ లో మాజీ ప్రధానమంత్రి బహు బాషాకోవిధుడు, ఆర్థిక సంస్కరణ వేత్త తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు 20 వ వర్థంతిని పురస్కరించుకుని నరసింహారావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పీవీ నర్సింహా రావు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ నరసింహారావు అని అన్నారు. దేశంలోని 14 ప్రధాన భాషలు మాట్లడగలిగే బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావుని కీర్తించారని తెలంగాణ వాడు భారత ప్రధానిగా సేవలందించిన పీవీ తెలంగాణకు, దేశానికి ఎంతో గర్వకారణమని రాజకీయ సంక్షోభ సమయంలోనూ సమర్థవంత పాలన అందించిన పరిపాలన దక్షుడు పీవీ అని కొనియాడారు.

## టాయిలెట్ క్లీనింగ్ మిషన్స్ పంపిణీ



**విశ్వంభర, సికింద్రాబాద్ :** పార్లమెంట్ పరిధిలోని ఖైరతాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ లోని ప్రభుత్వ పాఠశాలలో డ్యూల్ డెస్క్, టాయిలెట్ క్లీనింగ్ మిషన్స్ ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పంపిణి చేసారు. ఈ సందర్బంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించే కార్యక్రమం కొనసాగుతోంది. టాయిలెట్ల నిర్మాణం, టాయిలెట్స్ క్లీనింగ్ మిషన్స్, ఫర్నీచర్ ఇస్తున్నాం. గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేశామని అన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్స్ లేక అమ్మాయిలు ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి , హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**విశ్వంభర, మహబూబాబాద్ :** ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (31) మందికి రూపాయలు 95,61,860/- లక్షలు.,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 05, మందికి రూపాయలు -15,89,506/- లక్షలు, మొత్తం 1,11,51,366/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (36) మంది ఎస్సి,ఎస్టీ, లబ్దిదారులకు సబ్సిడీ రుణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పి.ఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోనియువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలన్నారు. యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ డిడి సైదా నాయక్, ఎస్సి,ఈడి శ్రీనివాస్, ఏ.టి.ఓ సత్యనారాయణ, ఆర్.టి.ఓ సాయి చరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, అధికారులు, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**విశ్వంభర, రాజన్న సిరిసిల్ల :** తంగళ్ళపల్లి మండలం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విట్టల్ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్య వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ అనంతరం టీఎస్ యుటిఎఫ్ తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్నాయనిఈ సంవత్సరం నల్గొండ జిల్లా కేంద్రంలో 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు మహాసభలు నిర్వహించడం జరుగుతుందని మహాసభల్లో ప్రభుత్వ విద్యా రంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందని రాబోయే కాలానికి విద్యారంగం ఉపాధ్యాయుల అభ్యున్నత కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య రవి హాజరవుతారని అన్నారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**విశ్వంభర, హనుమకొండ :** రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించేలా మొన్న పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ని అరెస్ట్ చేసి జైల్లో పెట్టి, కేంద్ర కేబినెట్ నుంచి అమిత్ షాను బర్తరఫ్ చేయాలంటూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కరే మాకు దేవుడు అని , బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం మండి పడ్డారు. అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్, స్థాయి నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన



**విశ్వంభర, అంబర్ పేట :** ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి, సుమారుగా 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పటేల్ నగర్ లో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ నగర్ లో పలు బస్తీలలో పాదయాత్ర నిర్వహించి స్థానికంగా ఉన్నటువంటి డ్రైనేజీ, రోడ్ ప్యాచ్ వర్క్ సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులు సిబ్బందికి సమస్యను వివరించి వెంటనే నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు కావలసిన ఎస్టిమేట్ సిద్ధం చేసి పనులను ప్రారంభించాలని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పటేల్ నగర్ లో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకొని సమస్యలను త్వరగా తొలగించాలని అధికారులకు సూచన చేశారు. కార్పొరేటర్ కార్యాలయంలో కూర్చొని కార్యకర్తలతో సమావేశమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి ప్రథమ వార్షికోత్సవం



**విశ్వంభర, రాజన్న సిరిసిల్ల:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి వారి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా చేపట్టారు. ఈ బ్రహ్మోత్సవాలకు మాజీ ఎంపీ వినోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం పొందారు. సందర్భంగా మాట్లాడుతూ తంగళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం తమ అదృష్టంగా భావించి దేవుడి దయతోనే దేవుని దర్శించుకోవడం జరిగిందని ప్రజలందరూ పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న వారిలో మాజీ సెస్ చైర్మన్ గూడూరు ప్రవీణ్ బిజెపి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోర రాజు,తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ అ%శీ%కారపు అనిత రవీందర్.మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, బండి జగన్ ఆనందం, అనిల్ గౌడ్, లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.30 లక్షలు



**విశ్వంభర, భూపాలపల్లి :** జిల్లా లోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం ఆలయ హుండీలను బాలయ్య కార్యనిర్వాహణాధికారి మారుతి ఆధ్వర్యంలో విప్పి డబ్బులు లెక్కించారు. హుండీల పర్యవేక్షణాధికారిగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నందనం కవిత పాల్గొన్నారు. 56 రోజులకు రూ. 29,26,494 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఏ. మారుతి, పర్యవేక్షణాధికారి ఎన్. కవిత, దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, అన్నమయ్య సేవా ట్రస్ట్ కరీంనగర్ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు కామారెడ్డి, శ్రీ లలిత సేవా ట్రస్ట్ కరీంనగర్ సభ్యులు పాల్గొన్నారు.కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఘనంగా రైతు దినోత్సవం



**విశ్వంభర, ఆమనగల్లు :** రైతు అభివృద్ధి చెందుతేనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. సోమవారం ఆమనగల్లు సింగల్ విండో కార్యాలయం వద్ద పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్యతో కలిసి అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతుల చే కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. అనంతరం రైతులను శాలువలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే బీద రైతులను ప్రభుత్వం మరింత చేయూత అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**విశ్వంభర, ఆమనగల్లు :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా దుద్దు కృష్ణ యాదవ్ ఇటీవలే నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలందరినీ కలుపుకుని కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, జంతుక రాజు, తోట శ్రీను, పాతకోట రాజు, కొండల్ రెడ్డి తదితరులున్నారు.

## అన్ని మతాలకు గౌరవం



**విశ్వంభర, ఉమ్మడి వరంగల్ :** ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కేఆర్ నాగరాజు తో కలిసి బట్టలు పంపిణీ చేశారు ఎంపీ కావ్య . సమాజరుగ్మతలను పార దోలడానికి ఏసుప్రభు చేసిన కృషికి గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. క్రిస్మస్ పండుగ వేడుకలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సోమవారం ఖిలా వరంగల్ మండలం, లక్ష్మీపురం గ్రామంలోని 43 వ డివిజన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుతో కలిసి ఎంపీ డా. కడియం కావ్య క్రిస్మస్ బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్, న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్



**విశ్వంభర, కుత్బుల్లాపూర్ :** 130 వ డివిజన్ సుభాష్ నగర్ లో టీ, వి,ఆర్, మోడల్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. వారు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ కు సంబంధించిన ఆకృతులు ఎంతో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాలు అరుణ,మాట్లాడుతూ విజ్ఞానాన్ని బయటకు తీయడమే తమ లక్ష్యం అన్నారు. వివిధ రకాల ఆకృతులతో తయారీ, పరికరాలతో, వాటి ఉపయోగాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, వంశి రెడ్డి, చైర్మన్ కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీయులు, విద్యార్థులు,విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 94 దరఖాస్తులు

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి రాంబాబుతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 94 దరఖాస్తులు రాగా శాఖ లవారీగా దరఖాస్తులను అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రయాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు వివరణ ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. త్వరలో రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు కొరకు జనవరి లో డ్రా తీయటానికి అధికారులు తమ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి నెలలో జరిగే పెద్దగట్టు జాతరకు సంబంధిత శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కొన్ని శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికను అందజేయలేదని రేపటికల్లా పూర్తి నివేదికను అందజేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్, డీఆర్డీ ఓ అప్పారావు, డీటీడీఓ శంకర్, సీపీఓ ఎల్ కిషన్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, డీఈఓ అశోక్, డీ డబ్ల్యు ఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతులను విద్యుత్ వలయాల నుంచి కాపాడండి

**మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి**



**విశ్వంభర, కడ్తాల్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఫోర్త్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న కడ్తాల్ గ్రామం మీదుగా విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని మాజీ సర్పంచ్ గ్రామ రైతులతో కలిసి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసి ఇప్పటికే కడ్తాల్ గ్రామ సరిహద్దుల వెంట 220/400/765 కేవీ సాంద్రత కలిగిన హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఐదు మార్గాల గుండా ఏర్పాటు చేయడంతో ఇప్పటికే రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ క్రమంలో బీదర్ - మహేశ్వరం పవర్ గ్రిడ్ ట్రాన్స్మిషన్ వారు ఏర్పాటు చేస్తున్న మరొక కొత్త 765కేవీ పవర్ లైన్ ఏర్పాటుతో కడ్తాల్ పరిధిలో మిగిలి ఉన్న వ్యవసాయ పొలాల రైతులు పూర్తిగా నష్టపోనున్నట్లు కలెక్టర్ కు వివరించినట్లు తెలిపారు. విద్యుత్ లైను ఏర్పాటుకు సంబంధించిన కాంట్రాక్టర్లు ఆయా ప్రాంత రైతులకు, పట్టాదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరియు విద్యుత్ చట్టం 2003లోని కనీస ప్రామాణికాలు పాటించకుండా, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్ కు రైతులతో కలిసి వివరించినట్లు తెలియజేశారు. ఇట్టి విషయమై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ విద్యుత్ ఎస్ఇ పవర్ గ్రిడ్ వారితో చర్చించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, రైతులు ఎగిరి శెట్టి గాంధీ, గూడూరు పెంటారెడ్డి, గోరేటి జంగయ్య, మూడ నరసింహ, గూడూరు జంగారెడ్డి, శివరాజ,అభిషేక్ రెడ్డి, సుదర్శన్, బోసు రవి, శివరామకృష్ణ,రమేష్, గూద రాములు, వెంకట్ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న పటేల్ ఆదర్శం



**విశ్వంభర, ఇనుగుర్తి :** జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన సహజ రైతు పెండెం వెంకన్న పటేల్ ను కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల లో సోమవారం ఘనంగా సన్మానించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసిఎఆర్)-ఎటిఎఆర్ డైరెక్టర్ షేక్ ఎన్.మీర,జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ల చేతుల మీదుగా వెంకన్న పటేల్ కు పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేంద్రీయ సాగు చేస్తూ..ఆదర్శంగా నిలుస్తున్నారని పెండెం కు కితాబిచ్చారు.కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సైంటిస్ట్ ఉమ్మారెడ్డి,కెవికె కోఆర్డినేటర్ మాలతి, వివిధ మండలాల ఎంఏవోలు,ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో 108 అంబులెన్స్ ప్రారంభం



**విశ్వంభర, చింతపల్లి :** ప్రభుత్వ వైద్యశాలలో 108 అంబులెన్స్ ను సోమవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతపల్లి మండలానికి ప్రభుత్వం నుండి మంజూరు అయిన 108 అంబులెన్సును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదాలు తెలుపుకుంటూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఈ 108 అంబులెన్సును ఇప్పటికీ కొనసాగించడం జరుగుతుందని, చింతపల్లి మండల ప్రజలు, వైద్య అధికారులు ఇట్టి అంబులెన్సు సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకట్ నర్సింహా రెడ్డి, కాసారపు శ్రీను, నర్సింహా, మాజి కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, జహంగీర్, మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి, గుండ్లపల్లి నర్సింహా రెడ్డి, పుల్సింగ్, పురుషోత్తం రెడ్డి, రాములు, కోశాధికారి కొండల్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, కట్ట మహేష్, దాసరి రాజు, భైకని రాములు, మెండ వెంకటయ్య, శేఖర్, గోవింద్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

**మంత్రి కొండా సురేఖ**



**విశ్వంభర, వరంగల్ :** క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి కేక్ కట్ చేసి, పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

**విశ్వంభర, తుక్కుగూడ :** మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచిన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆటపాటలతో ఘనంగా జరిగాయి.

**విశ్వంభర, రాజన్న సిరిసిల్ల** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎమ్మార్వో అధ్యక్షతన ఇమ్యుసువల్ చర్చిలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు పాటల పాడుతూ ప్రభువు యొక్క గొప్పతనాన్ని వివరించారు ప్రభువు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దేశంలో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించడం జరిగింది. తర్వాత భోజనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల ఎమ్మార్వో జయంత్ కుమార్ ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసి చైర్మన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డి, జిల్లా పాస్టర్స్ ఉపాధ్యక్షులు జేమ్స్ రెడ్డి వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్, తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, చిన్న లింగాపూర్ మాజీ ఎంపిటిసి, బేరినేని రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగేలరాజు, చుక్క రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## అమిత్ షా రాజీనామా చేయాలి



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. వారు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాను. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఇల్లం బర్తిని కోరిన కార్పొరేటర్ బన్నాల**



**విశ్వంభర, చిల్కానగర్:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు ఎస్ ఎన్ డి పి ద్వారా ట్రంక్ లైన్లు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. చిలుక నగర్ డివిజన్‌లో ఎక్కువ శాతం పేద ప్రజలు నివసించే ప్రాంతం కావున డివిజన్‌లో ఒక మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్ ని ఏర్పాటు చేయాలని కోరారు. బీరప్ప గడ్డ, మల్లికార్జున్ నగర్, చిలుక నగర్ గవర్నమెంట్ స్కూల్ ప్రాంతంలో ఆనంద నగర్, ఆదర్శనగర్ కాలనీలో సీసీ రోడ్లు బాగా దెబ్బతిన్నాయని, నూతన సీసీ రోడ్లకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ పనులకు వీలైనంత త్వరలో దశలవారీగా నిధులు విడుదల చేస్తామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలం బర్తి హామీ ఇచ్చారన్నారు.

## నామాలపాడులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**విశ్వంభర, బయ్యారం :** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండల కేంద్రం లోని కేజీబీవీ, ఎస్సీ బాయ్స్ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని నామాలపాడులో ఉన్న ఈఎంఆర్ఎస్, లను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహల లోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, స్టడీ రూమ్స్, స్టోర్ రూమ్స్, పరిసరాలను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారము నాణ్యమైన, రుచికరమైన, భోజనం అందించాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య వైద్యం అందించాలని సూచించారు, వసతి గృహాలలో రాత్రి సమయాలలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని డోర్లకు మేష్ సిద్ధం చేయాలని, టాయిలెట్స్ కిచెన్ షెడ్స్, ఎప్పటికప్పుడు సానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని కోరారు. అన్ని వసతి గృహాలలోని విద్యార్థిని, విద్యార్థులకు భోజనం వైద్యం లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## బాధితులకు న్యాయం చేయాలి



**విశ్వంభర, భూపాలపల్లి :** వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 16 మంది బాధితుల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు ఓపిగ్గా విని, సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ అప్పులు చేసి తిప్పలు పెడుతుంది

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**విశ్వంభర, ఆమనగల్లు :** బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో అప్పులు చేసి ఇప్పుడు అసెంబ్లీలో నానా రకాల డ్రామాలాడుతూ ఇబ్బంది పెడుతుందని కల్వకుర్తి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆయన సోమవారం కడ్తాల్ , తలకొండపల్లి, ఆమనగల్ మండలాల్లోని 139 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు. 1.4 కోట్లతో మక్త మాదారం రోడ్డు కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమనగల్లు రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఆరున్నర లక్షల కోట్ల లక్షల కు పైగా అప్పులు చేస్తే ఇప్పుడున్న మా ప్రభుత్వం 6500 కోట్ల వడ్డీ కడుతుందని అయినా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.

## శాకాహారులుగా మారి నిస్వార్థ సేవ చేయాలి



**విశ్వంభర, కడ్తాల్ :** ఏ జీవిని చంపితినే హక్కు మనకు ఎట్టి పరిస్థితుల్లో లేదని, పిరమిడ్ మాస్టర్లు చేస్తున్న సేవను చూసి అతి కొద్ది కాలంలో ఈ విశ్వమంతా ధ్యాన మార్గంలో నడుస్తుందని బిఎపిఎస్ స్వామినారాయణ్ అక్షరధామ్ మందిర్, ఢిల్లీ, రసూల్‌పురా, సికింద్రాబాద్ పూజ్య జ్ఞానవత్సల్ స్వామీజీ అన్నారు. పత్రీజీ ధ్యాన మహా యాగం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రెండో రోజు ఆయన హాజరై ప్రసంగిస్తూ మాతృదేవోభవ, పితృదేవోభవ ఆచార్యదేవోభవ ధ్యాన గురువు పత్రీజీ మార్గదర్శకంలో నడవాలని సూచించారు. ఇంతటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న ది హైదరాబాద్ పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి అభినందనీయుడని పేర్కొన్నారు. మన జీవితంలో ఆధ్యాత్మిక మార్గంలో వెళ్లడం ఆ సంస్కారాలు కలిగి ఉండటం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. ఎప్పుడైతే ఈ ఆధ్యాత్మికంలో ముందుకు వెళుతూ ఉంటామో అప్పుడు ఈ జీవితంలోను, మోక్ష మార్గంలోనూ సఫలీకృతం అవుతామని అన్నారు.

## మాజీ ప్రధాని పీవీకి ఘన నివాళి



**విశ్వంభర, హనుమకొండ :** మాజీ ప్రధానమంత్రి బహు బాషాకోవిధుడు ఆర్థిక సంస్కరణ వేత్త తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు 20 వ వర్ధంతి ని పురస్కరించుకుని నరసింహారావు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా సభ్యుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీవీ నర్సింహా రావు భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ నరసింహారావు అని అన్నారు. దేశంలోని 14 ప్రధాన భాషలు మాట్లడగలిగే బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావుని కీర్తించారని అన్నారు. తెలంగాణ వాడు భారత ప్రధానిగా సేవలందించిన పీవీ తెలంగాణకు, దేశానికి ఎంతో గర్వకారణమని ఆయన సేవలను కొనియాడారు.

# కర్కల్ పహాడ్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తిలోని కడ్తాల్ మండల పరిధిలోని కర్కల్ పహాడ్ గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్, జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్, డాక్టర్ భావన ప్రారంభించి స్వయంగా 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ సర్పంచ్ వెంకోబ, ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామ చుట్టుపక్కల ఉన్న తాండల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిబిరం చాలా ఉపయోగమన్నారు. అలాగే కడ్తాల్ మండలంలో ప్రభుత్వ ఆస్పత్రులు లేక ప్రజలు,పేదవారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమయంలో ఈ ట్రస్ట్ ల ద్వారా ఉచిత వైద్య శిబిరం, ఉప్పల వెంకటేష్



ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు. అనంతరం మహిళలు, యువకులు, ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, మహేష్, మైలారం



రాజు, అర్జున్, బుచ్చిబాబు, వగ్గు మహేష్, సూరిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం, ఈరయ్య, శ్రీను, వెంకటయ్య, వడ్డే విరయ్య, నరేందర్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈకి పితృ వియోగం

**విశ్వంభర, రామన్నపేట:** లక్ష్మాపురం గ్రామానికి చెందిన, విద్యుత్ శాఖ వలిగొండ సబ్-స్టేషన్ లో ఏ.ఈ గా విధులు నిర్వహిస్తున్న జోగుల నర్సింహ తండ్రి జోగుల వీరస్వామి అనారోగ్య కారణాలతో మరణించారు. లక్ష్మాపురం గ్రామస్తులు, నాయకులు, శ్రేయోభిలాషులు వీరస్వామి పార్థీవ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, జోగుల నర్సింహకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## మహేశ్వరం డిపోలో డయల్ యువర్ డీఎం

**విశ్వంభర, మహేశ్వరం:** పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు తెలియజేస్తూ మహేశ్వరం లోని ఆర్టీసీ డిపోలో మంగళవారం ఈనెల 24 న మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.00 గంటల వరకు డైల్ యువర్ డియం



కార్యక్రమము నిర్వహించబడును. కావున ఈ అవకాశమును ప్రయాణికులు ఈ ఫోన్ నెంబర్ కు 9154298784 కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు సూచనలను తెలియజేయవచ్చును. కావున ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోగలరని మహేశ్వరం డిపో మేనేజర్ కోరారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**విశ్వంభర, షాద్ నగర్ :** శివ మారుతీ అయ్యప్ప దేవాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కూతురు నెల్లి సాత్విక జన్మదినం సందర్భంగా ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, వెంకటేష్ గుప్త, చెంది మహేందర్ రెడ్డి, శేరి విష్ణువర్ధన్ రెడ్డి, ప్యాట అశోక్,వంశీ కృష్ణ, గురు స్వామి మల్చలం మురళి, హరి భూషణ్, చెట్ల వెంకటేష్, రణధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టమని,అయ్యప్ప స్వాములు మాల వేసుకున్న నాటి నుంచి దైవ చింతనలో, స్వామి భజనలతో సమయం గడుపుతూ. సాత్విక జీవనం అవలంభించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్, మల్చలం రాము, గజ్జల ప్రవీణ్, కుడుముల బాలరాజు, సాయి గౌడ్, జె నర్సింహా, బాల్ రెడ్డి, రంగన్న, విజయ్ కుమార్, గుంత సత్యనారాయణ, వివేక్, శంకర్ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహసిల్దార్‌కు వినతి



**విశ్వంభర, రామన్నపేట:** మండలంలోని జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ రామన్నపేట మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ సీ.లాల్ బహుదూర్ కు వినతి పత్రం అందజేశారు. రామన్నపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరుగు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి రమేష్ లు మాట్లాడుతూ, గత 20,30 సంవత్సరాలుగా మండలంలో వివిధ దినపత్రికలలో విలేఖరులుగా పనిచేస్తూ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేకపోవడం మూలంగా అద్దె ఇండ్లలో, శిథిలమైన, ఇరుకు ఇండ్లలో నివాసం ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి సర్వే నిర్వహిస్తున్నందున, ఆ పథకంలో భాగంగా విలేకరులకు కూడా ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రామన్నపేట మండల కేంద్రంలోని శివనేనిగూడెం రోడ్డులో ఉన్న సర్వే నెంబర్ 247 లోని ప్రభుత్వ భూమిలో స్థలాలను మంజూరు చేసి, ఇండ్ల నిర్మాణానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ సభ్యులు అప్పం చెన్నకేశ్వర్, జినుకల శ్రీనివాస్, శ్యామల నాగరాజు, ముత్యాల రమేష్, దేవిరెడ్డి సత్తిరెడ్డి, నడిగోటి కృష్ణ, నడిగోటి నాగేష్, నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పరామర్శ

**విశ్వంభర , ఐఎస్ సదన్ :** అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకుడు మంద సత్యనారాయణరెడ్డిని త్రిపుర గవర్నర్ ఇంద్రాసేనారెడ్డి చంపాపేటలోని రెడ్డి బస్తీలో ఆయన నివాసం కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో చంద్రా గార్డెన్ ఓనర్ మంద రాంచంద్రారెడ్డి, లక్ష్మి గార్డెన్ ఓనర్ రమణా రెడ్డి, బీజేపీ నాయకులు అనిల్, రమేశ్, పసుల రమేశ్, రాజేశ్, మల్లికార్జున్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యుల కు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తా

ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

విశ్వంభర, ఎల్బీనగర్: ఆర్య వైశ్యులకు అండగా ఉంటూ వారికి అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామని టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం ముషీరాబాద్ లోని వాసవీ ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన అంతర్ రాష్ట్రీయ వైశ్య మహా సమ్మేళనం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మరియు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్య వైశ్యులను ఏకం చేయడమే ఇంటర్నేషనల్ వేశ్య ఫెడరేషన్ లక్ష్యం అని ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన అన్నారు. ఎన్నో యేండ్ల కల ఆర్య వైశ్య కార్పొరేషన్ నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని ఆయన అన్నారు. రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని నేను కూడా మీకు అండగా వుంటాను అని ఐఏఎస్ సాధించిన




వారికి లక్ష రూపాయలు నాన్ రిఫరెబుల్ ఫండ్ అందజేస్తాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,సంస్థ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్తా, ఏం సత్తయ్య కాశం కృష్ణమూర్తి, ప్రసాద్ , రజినీకాంత్ ,సౌమ్య, సిద్ది స్వాతి,పాండు గుప్త , మహిళా కమిటీ చైర్ పర్సన్ ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ జాతీయ రైతు దినోత్సవ వేడుకలు మార్కెట్ చైర్పర్సన్ యాట గీత నర్సింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, జెల్ల రమేష్ గౌడ్, సంపత్, కల్వకుర్తి యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శబ్బుద్దిన్ మండల అధ్యక్షుడు జగన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, శ్రీను రైతులు పాల్గొన్నారు.

**విశ్వంభర, యాదాద్రి భువనగిరి :** జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని వలిగొండ-రామన్నపేట మండల వ్యవసాయ మార్కెట్ కేంద్ర కార్యాలయంలో



నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలలో మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు వైస్-చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. వలిగొండ-రామన్నపేట మండల వ్యవసాయ మార్కెట్ కేంద్ర కార్యాలయంలో రైతులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సెక్రటరీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకోవాలి




**విశ్వంభర, హైదరాబాద్ :** సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా హైదరాబాద్‌లోని ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ వద్ద నిరసన తెలిపి కేంద్ర వ్యవసాయ మార్కెట్ విధానం ప్రతులను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర నాయకులు బి.వెంకట్, రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, , పశ్యపద్మ, విస్సాకిరణ్, బి.రాము, వస్కుల మట్టయ్య, సదానందం,ప్రసాదన్న, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను రద్దుచేసి చాప కింద నీరులా అమలు చేయడానికి పూనుకున్నారని అన్నారు. మార్కెట్ చట్టాలను రాష్ట్రంలో రూపొందించుకుంటే మద్దతు తెలుపుతామని కేంద్రం అనడం హాస్యాస్పదం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల మీద బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. కేంద్రం చేసిన విదానాన్ని రాష్ట్రాలు అమలు చేస్తే పంటలు, సాగు విస్తీర్ణం తగ్గుతుందని అన్నారు. దీనితో ఆత్మహత్యలు పెరుగుతాయని అన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు పాటించి ప్రశాంత జీవనం కొనసాగించాలి

-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**విశ్వంభర, పరిగి :** మున్సిపాలిటీ పరిధిలోని విద్యారణ్యపురిలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు బోధనలు పాటించి ప్రశాంత జీవనం కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాలను గౌరవిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. మానవళి ఏసుక్రీస్తు బోధనలు పాటించి ప్రశాంత జీవనం కొనసాగించాలని సమాజంలో చెడులు



నిర్మూలించే విధంగా తమవంతుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.

## మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**విశ్వంభర, మహబూబాబాద్ :** మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్త ల కుంభమేల మరియు వ్యవసాయ ప్రదర్శన ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అటారి డైరెక్టర్ జోన్ -ఎక్స్ షేక్ ఎన్. మీరా, ప్రాంతీయ పి జె టి ఏ యు డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ శ్రీమతి జమున రాణి, లు హాజరై ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి మధ్య తెలంగాణ సహ పరిశోధన సంచాలకులు డా "ఆర్ ఉమా రెడ్డి చేతుల మీదుగా కృషి విజ్ఞాన కేంద్రంలో మట్టి పరీక్ష కేంద్రాన్ని మరియు సమీకృత వ్యవసాయ పాఠశాల కేంద్రాన్ని ప్రారంభించారు. కిసాన్ మేళా ప్రదర్శన క్షేత్రలను వీక్షించారు. అనంతరం జ్యోతి ప్రజ్వ లన చేసి ఏ టి ఏ ఆర్ ఐ డైరెక్టర్%డ% పి జె టీఎస్ ఏయు డిఈ , ఏడిఆర్, ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రారంభించారు. డా "మాలతీ కేవీకే సమన్వయ కర్త కార్యక్రమన్ని ప్రారంభించి అధిక సంద్రత పద్ధతి, కిసానమేళా గురుంచి వివరించారు. అనంతరం ఎన్. మీరా మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతుల అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## లెనిన్ నగర్ ఫంక్షన్ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**విశ్వంభర, మీర్ పెట్ :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ లో నిరుపేదల కోసం నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ లెనిన్ నగర్ లో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిరుపేదల కోసమని రెక్కాడితే డొక్కాడని వారు ఇక్కడ నివాసం ఉంటున్నారని వారు ఏదైనా శుభకార్యాలు చేసుకోవడానికి ఉచితంగా ఈ యొక్క హాల్ ను నిర్మిస్తున్నామని అని అన్నారు.ఈ యొక్క హాల్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి , కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మల్టీపర్పస్ పార్క్‌ను ఏపీజే అబ్దుల్ కలాం పార్క్‌గా నామకరణం చేయాలి



**విశ్వంభర, కరీంనగర్ :** నగరంలోని ముకరంపుర ప్రాంతంలో ఆధునిక హంగులతో నిర్మించిన మల్టీపర్పస్ పార్క్ కు దివంగత భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పార్క్ గా నామకరణం చేయాలని ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. మల్టీపర్పస్ పార్క్ త్వరలో ప్రారంభం కాబోతున్న.. ఈనేపథ్యంలో భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త, దేశానికి ఎన్నో శాస్త్ర వైజ్ఞానిక పరికరాల అందించిన మహోన్నతుడు, భారతదేశ ఘన కీర్తిని, విశ్వం నలుమూలల చాటేలా జాతీయ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన మహనీయుడు, మిసైల్ మ్యాన్ దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెట్టాలని నేను ఎంఐఎం పార్టీ కోఆప్షన్ సభ్యురాలిగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా డీఈఓ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



**విశ్వంభర, బషీర్ బాగ్:** టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కే.అర్ రాజ్‌కుమార్, సెక్రటరీ ఏం.భాస్కర్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు అతిథిగా అసిస్టెంట్ కమిషనర్ కమీషనర్, ప్రభుత్వం పరీక్షలు విభాగం నర్సింగ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురికి పుష్పగుచ్చాం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి జయంతిరెడ్డి, ప్రజా కార్యదర్శి ఫెర్రస్ అహ్మద్, ముజాహిద్ అలీ, ఠాకూర్, మొయినుద్దీన్ ప్రాథమిక సభ్యులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్జేయు కమిటీకి ఘన సన్మానం



విశ్వంభర, మెట్ పల్లి : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సమక్షంలో మెట్ పల్లిలోని తన నివాసంలో నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీ ఎస్ జె యు ) కోరుట్ల నియోజకవర్గ కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా అనుబంద రాష్ట్ర కమిటి అయినటువంటి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టి ఎస్ జె యు ) కోరుట్ల నియోజకవర్గ కమిటికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చిన దార్శనికుడు



**విశ్వంభర, కడ్తాల్:** స్వర్గీయ పీవీ నరసింహారావు తెలంగాణ బిడ్డ, బహు భాషాకోవిదుడు, భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారినప్పుడు పీవీ నరసింహారావు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంపై ప్రశంసలు గుప్పించారు. సరళీకృత ఆర్థిక విధానాలతో సంస్కరణలకు బీజం వేసి దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చిన దార్శనికుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో అప్పటి ఆర్థికమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పరివర్తనాత్మక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చారన్నారు.

## సీఎంకు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి



**విశ్వంభర, మెట్ పల్లి :** టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో విలేకరుల సమావేశంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ సినీనటుడు అల్లు అర్జున్ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బ తీశారంటూ సీఎం వ్యాఖ్యల పై అల్లు అర్జున్ ఎదురుదాడి చేయడం తగదని వ్యాఖ్యనించారు. ఆస్పత్రి లో చికిత్స పొదుతున్న బాలుడు శ్రీ తేజ్ ను పరామర్శించేందుకు తన లీగల్ టీం ఒప్పుకోలేదని అల్లు అర్జున్ పేర్కొనడం హాస్యపదమన్నారు. రేవతి కుటుంబం పై కనీస సానుభూతి కూడా అయన చూపించ లేదను ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే ఆ కుటుంబనికి తక్షణమే కోటి రూపాయలు చెల్లిచాలని అని డిమాండ్ చేశారు.

## మాజీ ఎంపీ జగన్నాథం కుటుంబానికి పరామర్శ

**విశ్వంభర, హైదరాబాద్ :** నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం ను పరామర్శించిన అనంతరం మంద జగన్నాథము కూతురు డాక్టర్ పల్లవితో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య పాల్గొన్నారు.

## అజెండా లేదు.. అభ్యర్థీ లేడు

### బీజేపీ 'ఛార్జిషీట్' విమర్శలపై కేజ్రీవాల్ కౌంటర్



**ఢిల్లీ:** బీజేపీకి ఢిల్లీ విషయంలో ఎలాంటి అజెండా లేదని ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు చేశారు. వారికి ఇంతవరకు సీఎం అభ్యర్థి కూడా లేరని వ్యాఖ్యలు చేశారు. ''నన్ను ఎలా వేధించాలో మాత్రమే భాజపాకు తెలుసు'' అంటూ దుయ్యబట్టారు.ఇదిలా ఉంటే.. ఛార్జ్‌షీట్ లిస్ట్(ఆరోప్ పత్ర) పేరిట ఆప్ ప్రభుత్వంపై భాజపా విమర్శలు చేసింది. ''ఈ ప్రభుత్వం దేశంలో అత్యంత అసమర్థ పాలన సాగిస్తోంది. అందరికీ ఉచిత నీరు అని వారు చెప్పారు. కానీ ప్రజలు మాత్రం ట్యాంకర్లకు వేలకువేలు చెల్లించాల్సి వస్తోంది. నగరాన్ని కాలుష్య రహితంగా మారుస్తామన్నారు. కానీ వాయు నాణ్యత ఏ స్థాయిలో ఉందో చూడండి. అవినీతి రహిత పాలన అందిస్తామని చెప్పారు. కానీ వారి మంత్రులే జైలుకు వెళ్లారు'' అని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తీవ్ర విమర్శలు చేశారు.''కేజ్రీవాల్ ప్రభుత్వం యమునానదిని కాలుష్యమయంగా మార్చడంతో అక్కడ పండగలు చేసుకోవడం కూడా కుదరడం లేదు. కేజ్రీవాల్‌జీ మీరు ఆ నదిలో పవిత్ర స్నానం చేస్తా అన్నారు. ఆ సమయం వచ్చింది మరి'' అని సవాల్ విసిరారు. అలాగే మహిళల భద్రత గురించి ప్రశ్నలు వేశారు. నిర్భయ నిధులను ఎందుకు వినియోగించలేకపోతున్నారని అడిగారు. ఈ నేపథ్యంలోనే కేజ్రీవాల్ స్పందన వచ్చింది.

### బుల్లెట్ ట్రైన్ కన్నా

## వేగంగా ద్రవ్యోల్బణం దూసుకెళ్తోంది



**ఢిల్లీ:** దేశంలో నిత్యావసరాల ధరలు భారీ స్థాయిలో పెరుగుతున్నాయని.. ఇందుకు మోదీ ప్రభుత్వ విధానాలే కారణమని కాంగ్రెస్ ఆరోపించింది. మోదీ ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ ఇంకా రాలేదు కానీ.., ద్రవ్యోల్బణం మాత్రం ఆ రైలుకన్నా వేగంగా దూసుకెళ్తోందని విమర్శించింది. దీంతో సామాన్యుడి వెన్ను విరుగుతోందని.. ఈ విషయంపై ప్రజలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేసింది.''మోదీ ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ ఇంకా రాలేదు కానీ.., ద్రవ్యోల్బణం మాత్రం ఆ రైలుకన్నా వేగంగా దూసుకెళ్తోంది. గత పదిన్నరేళ్లలో ద్రవ్యోల్బణం రెండుమూడు రెట్లు పెరిగింది. కూరగాయలు, వంట నూనె, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. మోదీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కటీ ఖరీదై పోతోంది. టమాటాల నుంచి ఆలుగడ్డల వరకు, నూనెలు, పాలు.. సామాన్యులకు దూరమవుతున్నాయి'' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు.మీరు వాగ్దానం చేసిన మంచి రోజులంటే ఇవేనా? అని 'ఎక్స్' వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆయన.. ప్రజలు సమాధానం కోరుకుంటున్నారని అన్నారు. అంతేకాని వాక్చాతుర్యం కాదన్నారు. నిత్యావసర ధరలు రోజురోజుకు పెరుగుతున్నట్లు మీడియాలో వచ్చిన కథనాలను షేర్ చేసిన జైరాం రమేశ్.. కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

## షేక్ హసీనాను అప్పగించండి..

## భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్



**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని సోమవారం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు. ఢాకాకు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్.. షేక్ హసీనాతో పాటు ఆమె మంత్రులకు, సలహాదారులకు, మాజీ మిలిటరీ అధికారులకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.హసీనా ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు ఆ లేఖలో ఆరోపించారు. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఆమెను ఢాకాకు పంపాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు.హసీనా అప్పగింతకు చెందిన లేఖను ఢాకాలో ఉన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించినట్లు హోం అడ్వైజర్ జహంగిర్ ఆలమ్ తెలిపారు.

## 47 రష్యా డ్రోన్లను కూల్చేశాం : ఉక్రెయిన్

**కీవ్:** ఉక్రెయిన్ వైమానిక దళం కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా రష్యా ప్రయోగించిన 72 డ్రోన్లలో.. 47 డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. టెలిగ్రామ్‌లో దీనిపై ఆ దేశ సైన్యం ప్రకటన చేసింది. తమ మిలిటరీ తొమ్మిది ప్రదేశాల్లో దాడుల్ని తిప్పికొట్టిందన్నారు. కీవ్ ప్రాంతంలో అనేక ప్రైవేటు ప్రదేశాలు, ఇండ్లు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. కెమిలిన్‌స్టికి ప్రాంతంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. విద్యుత్తు లైన్ దెబ్బతిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. 25 డ్రోన్లు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయని ఉక్రెయిన్ తెలిపింది.



# కాంగ్రెస్ అందుకు సిద్ధంగా ఉండాలి..

○ మరోసారి మణిశంకర్ అయ్యర్ వివాదాస్పద వ్యాఖ్యలు

**ఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ మరోసారి ఆ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి అధ్యక్షత వహించే బాధ్యతను వదులుకునేందుకు హస్తం పార్టీ సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈవిధంగా స్పందించారు. ఇండియా కూటమికి మరేదైనా పార్టీ నాయకత్వం వహించగలదా..? అని అడిగిన ప్రశ్నకు మణిశంకర్ అయ్యర్ స్పందిస్తూ.. ''ఇది అసలు సంబంధిత ప్రశ్నగానే భావించడం లేదు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఇండియా బ్లాక్ నాయకత్వాన్ని వదులుకునేందుకు సిద్ధంగా ఉండాలి. కూటమిలోని ఇంకో పార్టీ ఆ బాధ్యతలు తీసుకోవాలి. భాగస్వాములుగా ఉన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీతో సహా ఇతర పార్టీల్లోని వారికి నాయకత్వం వహించే సామర్థ్యం ఉంది'' అని అభిప్రాయం వ్యక్తంచేశారు.

''అయితే.. అధ్యక్ష స్థానంలో ఎవరు ఉన్నారనేది అంతగా పట్టించుకోను. ఎందుకంటే కూటమిలో కాంగ్రెస్ స్థానం ఎప్పటికీ ప్రధానమైందే. అధ్యక్షుడిగా కంటే సాధారణంగానే రాహుల్ గాంధీకి ఎక్కువ గౌరవం లభిస్తుంది'' అని వ్యాఖ్యానించారు. కాగా.. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించలేకపోయిన విషయం తెలిసిందే. దీనికి కాంగ్రెస్సే కారణమంటూ ఇటీవల కూటమిలోని భాగస్వామ్య పార్టీలు ఆరోపించాయి. అవకాశమిస్తే కూటమికి తాను సమర్థంగా నేతృత్వం వహిస్తానని సీఎం మమతా బెనర్జీ ప్రకటించడంపై విపక్షంలో భిన్నస్వరాలు వినిపించాయి. ఆమె నాయకత్వాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించగా.. సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), సీపీఐ మద్దతు తెలిపాయి.

ఇదిలాఉండగా.. రాజకీయాల్లో తాను అంచెలంచెలుగా ఎదగడానికి ''గాంధీ కుటుంబం'' ఎంత కారణమో అదేవిధంగా రాజకీయాల్లో పతనం కావడానికి కూడా అంతే కారణమని మణిశంకర్ అయ్యర్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఎన్నోఏళ్లు కాంగ్రెస్‌కి సేవ చేసినా.. అగ్రనాయకత్వం తనను సస్పెండ్ చేసిందన్నారు. ఈక్రమంలోనే మరోసారి కాంగ్రెస్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.




# పూజా ఖేడ్కర్‌కు మరో షాక్..

### ముందస్తు బెయిల్ నిరాకరణ



ఢిల్లీ: మాజీ ఐఏఎస్ ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేడ్కర్‌ను కేంద్రం ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ నుంచి తొలగించిన విషయం తెలిసిందే. కాగా ఆమెకు మరో షాక్ తగిలింది. ఆమెపై నమోదైన ఫోర్జరీ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఖేడ్కర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. పూజా ఖేడ్కర్ ముందస్తు బెయిల్‌ను తిరస్కరిస్తూ.. ఆమెను అరెస్టు చేయకుండా ఆగస్టులో ఇచ్చిన మధ్యంతర రక్షణను కూడా రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది.

ఖేడ్కర్ నకిలీ పత్రాలను ఉపయోగించి ఐఏఎస్ క్లియర్ చేసినట్లు బలమైన ఆధారాలు ఉన్నాయని.. సర్టిఫికేట్ వెరిఫికేషన్ సమయంలో సమర్పించిన రిజర్వేషన్లకు ఆమె అర్హురాలు కాదని న్యాయస్థానం పేర్కొంది. ఖేడ్కర్ తన చర్యలతో ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పరీక్షల్లో ఒకటైన యూపీఎస్సీ వ్యవస్థనే తారుమారు చేయడానికి ప్రయత్నించారని.. ఇప్పుడు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తును సైతం ప్రభావితం చేసే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ కేసులో దర్యాప్తు పరిధిని విస్తృతం చేయాలని.. న్యాయబద్ధంగా విచారణ జరపాలని దర్యాప్తు సంస్థను ఆదేశించింది.పుణెలో ట్రైనీ సహాయ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో పూజా ఖేడ్కర్‌పై అధికార దుర్వినియోగంతో పాటు యూపీఎస్సీలో తప్పుడు అఫిడవిట్ పత్రాలు సమర్పించారనే ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన యూపీఎస్సీ (UPSC).. ఆమెను ముస్సోరిలోని లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించింది. నకిలీ పత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించిన యూపీఎస్సీ దానిపై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులిచ్చింది. ఆమెపై ఫోర్జరీ కేసు నమోదు చేయడంతో పాటు అభ్యర్థిత్వాన్ని రద్దు చేసింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. తాను ఏ పత్రాలను ఫోర్జరీ చేయలేదని తెలిపారు. యూపీఎస్సీకి తనపై అనర్హత వేటువేసే అధికారం లేదని వాదించారు. ఈ క్రమంలోనే తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## పోలీసులే అతడ్ని చంపేశారు.. పర్భణీ ఘటనపై రాహుల్ గాంధీ



**ముంబయి:** మహారాష్ట్ర పోలీసులపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవల పర్భణీలో జరిగిన అల్లర్లలో అరెస్టయిన వ్యక్తి మరణించడానికి పోలీసులే కారణమంటూ ఆయన ఆరోపించారు. అతడు ఒక దళితుడని.. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్న ఆ వ్యక్తిని హత్య చేశారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

అసలేం జరిగిందంటే..

మహారాష్ట్రలోని పర్భణీ లో సిమెంట్‌తో తయారు చేసిన రాజ్యాంగ ప్రతి నమూనాను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో అల్లర్లు చెలరేగాయి. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అయినప్పటికీ నిరసనలు ఆగలేదు. పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి.

హింసాకాండకు పాల్పడ్డారని ఆరోపిస్తూ 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో న్యాయవిద్య చదువుతున్న సోమ్‌నాథ్ సూర్యవంశీ కూడా ఉన్నారు. కస్టడీలో ఉన్న అతడికి ఛాతీలో నొప్పి రావడంతో ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా బాధిత కుటుంబాన్ని రాహుల్ గాంధీ పరామర్శించారు. అనంతరం.. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులపై తీవ్ర ఆరోపణలు చేశారు.

ఇది కస్టోడియల్ డెత్..

''సోమ్‌నాథ్‌ది కస్టోడియల్ డెత్. పోలీసులే అతడ్ని చంపేశారు. అతడు రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్నాడని ఆ వ్యక్తిని హత్య చేశారు. అసెంబ్లీలోనూ సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఈ ఘటన గురించి అవాస్తవాలు మాట్లాడారు. రాజ్యాంగాన్ని నాశనం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం. దీనికి సీఎం ఫడణవీస్ కూడా బాధ్యత వహించాలి. ఇది రాజకీయం చేయాల్సిన సమయం కాదు. ఒక వ్యక్తి హత్యకు గురయ్యాడు. కాబట్టి చర్యలు తీసుకోవాలి. దీనికి బాధ్యులైన వారిని కఠిన శిక్షించాలి'' అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

## ఆ లోపాల గురించి నేవీ సిబ్బందికి ముందే తెలుసు..!



**ముంబయి:** అరేబియా సముద్ర జలాల్లో ఇటీవల పర్యటకుల ఫెర్రీని నౌకాదళానికి చెందిన ఓ స్పీడ్ బోటు ఢీకొట్టిన ఘటనలో 15 మంది మృతి చెందారు. దీనికి సంబంధించి కీలక విషయాలు వెల్లడయ్యాయి. స్టీరింగ్‌లో సాంకేతికలోపం తలెత్తడం, వేగాన్ని నియంత్రించే థ్రోటల్ క్వాడ్రంట్ కూడా సరిగా పని చేయకపోవడమే ఈ ప్రమాదానికి కారణమంటూ నౌకాదళ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఈ లోపాల గురించి క్రూ సిబ్బందికి ముందే అవగాహన ఉందని సమాచారం. గత వారం ముంబయి తీరం సమీపంలోని ప్రసిద్ధ ఎలిఫెంటా దీవిని సందర్శించేందుకు వెళ్తున్న పర్యటకుల ఫెర్రీని ఇంజిన్ ట్రయల్‌స్‌లో భాగంగా అతివేగంతో వెళ్లిన బోట్ ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. అప్పుడు ఫెర్రీలో 113 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో 98 మందిని రక్షించారు. నిబంధనల ప్రకారం.. అందులో 84 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది మాత్రమే ఎక్కాల్సిఉంది. ఈ ఘటనపై మహారాష్ట్ర మారిటైమ్ బోర్డ్ దర్యాప్తు చేపడుతోంది. ఫెర్రీ లైసెన్స్ రద్దు చేసింది. అలాగే కొలాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో నేవీ బోట్ డ్రైవర్‌పై కేసు నమోదైంది.

## ప్రత్యేక ఛార్జీలను ప్రకటించిన ఇండిగో




**ముంబయి:** ప్రముఖ భారత విమానయాన సంస్థ ఇండిగో సోమవారం ఒక ప్రత్యేకమైన 'గెట్‌అవే సేల్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 2025 జనవరి 23 నుంచి ఏప్రిల్ 30 కాలవ్యవధిలో విమాన ప్రయాణాలు చేసే దేశీయ, అంతర్జాతీయ రూట్‌లలో రాయితీ ధరలను అందిస్తోంది. రూ.1,199 నుంచి దేశీయ ప్రయాణాలకు టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. రూ.4,499 నుంచి అంతర్జాతీయ విమాన ప్రయాణాలకు టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. అయితే, ఈ ప్రయాణాలకు టిక్కెట్ల సేల్ ఈ డిసెంబర్ 25తో ముగుస్తుంది. తగ్గింపు ధరలతో పాటు, ఎంపిక చేసిన 6ఈ యాడ్‌ఆన్‌లపై ఇండిగో గరిష్ఠంగా 15% డిస్కౌంట్‌ను అందిస్తోంది. ఇందులో ప్రీపెయిడ్ అదనపు బ్యాగేజీ ఎంపికలు(15కేజీ, 20కేజీ, 30కేజీ), ప్రామాణిక సీట్ ఎంపిక, ఎమర్జెన్సీ ఎక్స్‌ఎల్ సీట్లు ఉన్నాయి. ఈ యాడ్‌ఆన్‌లు దేశీయంగా రూ.599, అంతర్జాతీయ విమానాలకు రూ.699 నుంచి ప్రారంభమవుతున్నాయి.ఫెడరల్ బ్యాంకు క్రెడిట్ కార్డు వినియోగదారులు అదనపు తగ్గింపులను పొందుతారు. ఈ డిసెంబర్ 31లోపు బుకింగ్ చేసే దేశీయ ప్రయాణ టిక్కెట్లపై 15%, అంతర్జాతీయ ప్రయాణ టిక్కెట్లపై 10% ఫ్లాట్ డిస్కౌంట్‌లను పొందొచ్చు. టిక్కెట్ బుక్ చేసుకోడానికి కస్టమర్లు ఇండిగో వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని ఎయిర్‌లైన్ తెలిపింది.

## సోషల్ మీడియాలో విమర్శలు..

## ఆ కంపెనీ ఐపీఓ వాయిదా

**ముంబయి:** సోలార్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సోలార్ 91 క్లీన్‌టెక్ ఐపీఓ చివరి నిమిషంలో బ్రేక్ పడింది. వాస్తవానికి మంగళవారం (డిసెంబరు 24న) ఈ ఎస్‌ఎంఈ ఐపీఓ ప్రారంభం కావాల్సి ఉండగా.. దాన్ని వాయిదా వేస్తున్నట్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ వెల్లడించింది. కంపెనీపై మీడియాలో వచ్చిన ఫిర్యాదులు, విమర్శల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.''మీడియాలో వస్తోన్న ఫిర్యాదులపై సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. అందుకే నేడు జరగాల్సిన సోలార్91 క్లీన్‌టెక్ యాంకర్ ఇన్వెస్టర్ల ఐపీఓ బిడ్డింగ్, మంగళవారం నాటి పబ్లిక్ ఇష్యూను తదుపరి నోటీసులు ఇచ్చేంతవరకు వాయిదా వేస్తున్నాం'' అని బీఎస్‌ఈ ఆ నోటీసుల్లో పేర్కొంది. ఈ ఏడాది మే నెలలో కంపెనీ తన వాల్యూవేషన్ రోజుల వ్యవధిలోనే రెండున్నర రెట్లు పెరిగినట్లు ప్రకటించింది. దీనిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అటు సామాజిక మాధ్యమాల్లోనూ విమర్శలు వచ్చాయి.రాజస్థాన్‌లోని జైపూర్ కేంద్రంగా నడుస్తున్న సోలార్91 క్లీన్‌టెక్ కంపెనీని 2015లో నలుగురు ఐఐటీ పూర్వ విద్యార్థులు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా కమర్షియల్, ఇండస్ట్రియల్ అవసరాలకు ఈ కంపెనీ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) సేవలు అందిస్తోంది. రూ.106కోట్ల సమీకరణే లక్ష్యంగా ఐపీఓకు దరఖాస్తు చేసుకుంది. ఇందులో 54.36లక్షల ఈక్విటీ షేర్లను ఇష్యూ చేయనుంది. ధరల శ్రేణిని రూ.185195గా నిర్ణయించారు.

## వేతనం కోసం ఎమ్మెల్యేల ఎదురుచూపులు..!



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలైనా ఎమ్మెల్యేలకు ఇప్పటి వరకు తొలి నెల వేతనం అందలేదని సమాచారం. ఈ విషయం శాసనసభ స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ దృష్టికి వెళ్లడంతో ఎమ్మెల్యేల వేతనాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలపై వివరణ కోరుతూ ఆయన జమ్మూకశ్మీర్ ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాశారు. ఈ అంశంపై తక్షణ స్పష్టత ఇవ్వాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీని కోరారు. ప్రస్తుత నిబంధనలు సరిపోవని భావించినట్లయితే, ఎమ్మెల్యేల జీత భత్యాలను పెంచే బిల్లును ప్రవేశపెట్టే అధికారం శాసనసభకు ఉంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ స్వంత చట్టాన్ని రూపొందించే వరకు లెఫ్టినెంట్ గవర్నర్ తప్పనిసరిగా ఎమ్మెల్యేల జీతాలను నిర్ణయించాల్సి ఉంటుంది. అయితే, ఎమ్మెల్యే జీతాలు, అలవెన్సులలో మార్పులను ప్రతిపాదించే అధికారం అసెంబ్లీకి ఉంటుంది. 2019లో ఆర్టికల్ 370 రద్దవ్వడంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూకశ్మీర్‌లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) విజయం సాధించిన సంగతి తెలిసిందే. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఒమర్ అబ్దుల్లా.. రాష్ట్ర హోదాను తిరిగి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఆయన మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు.

## వారి ప్రభుత్వాన్ని వారే తవ్వుకుని

## అంతం చేసుకుంటారు: అఖిలేష్ యాదవ్



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో పూరావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఈ తవ్వకాల మాదిరిగానే వారి ప్రభుత్వాన్ని వారే తవ్వుకుని అంతం చేసుకుంటారని విమర్శించారు. 'వారు (బీజేపీ ప్రభుత్వం) ఇలా శోధిస్తూనే ఉంటారు. ఏదో ఒక రోజు ఈ తవ్వడం, తవ్వకాల ద్వారా తమ ప్రభుత్వాన్ని తవ్వుకోవడంతో అంతమవుతుంది' అని అన్నారు.కాగా, ఇటీవల సంభాల్‌లోని మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు చెలరేగడంతో పలువురు మరణించారు. ఆ తర్వాత ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) పరిశీలనలో 46 ఏళ్లుగా మూతపడిన శివ, హనుమాన్ ఆలయాన్ని గుర్తించారు. దీంతో ఆ గుడిని తిరిగి తెరిచారు. ఈ నేపథ్యంలో సంభాల్ జిల్లాలోని పలు చోట్ల పురావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు జరుగుతున్నాయి.మరోవైపు ఆ జిల్లాలోని చందౌసి ప్రాంతంలో చేపట్టిన తవ్వకాల్లో 150 ఏళ్ల నాటి మెట్ల బావి ఆదివారం బయటపడింది. బిలారీ రాజు తాత కాలంలో నిర్మించిన నాలుగు అంతస్తుల మెట్ల బావిని 'బిలారీ కి రాణి కి బావడి'గా రెవెన్యూ రికార్డుల్లో నమోదైనట్లు ఆ జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా తెలిపారు. ఆ మెట్ల బావిని పూర్తిగా వెలికితీసేందుకు తవ్వకాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

## యూపీలో ఎన్‌కౌంటర్..

## ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులు హతం

**లక్నో:** ఉత్తర్‌ప్రదేశ్ లో సోమవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులను యూపీ పోలీసులు మట్టుబెట్టారు. అనుమానాస్పద వస్తువులతో వారు పురానాపుర్ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం అందింది. ఈక్రమంలోనే ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. పంజాబ్ సరిహద్దుల్లో పోలీసు పోస్టులపై గ్రనేడ్ దాడులు జరిపిన ఘటనల్లో వీరు నిందితులుగా ఉన్నారు. తాజాగా వారి ఆచూకీ యూపీలోని పీలీభీత్ జిల్లాలో లభ్యం కావడంతో యూపీ, పంజాబ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి పురానాపుర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిందితులను అదుపులోకి తీసుకునేందుకు యత్నించారు. కానీ ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో నిందితులు గుర్విందర్ సింగ్, వీరేంద్ర సింగ్, జసన్‌ప్రీత్ సింగ్ గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించామని పంజాబ్ డీజీపీ వెల్లడించారు. అక్కడ చికిత్స పొందుతూ వారు మృతిచెందినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. నిందితుల నుంచి ఏకే రైఫిల్స్, పిస్టళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు ఉగ్రవాదులు పాక్ మద్దతున్న ఖలిస్థానీ జిందాబాద్ ఫోర్స్ సభ్యులని పంజాబ్ పోలీసులు వెల్లడించారు.





## తిరుపతి స్థానికులకు శ్రీవారి దర్శనం..

### - జనవరి 5న టోకెన్ల జారీ

**విశ్వంభర, తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి దర్శనార్థం వచ్చే తిరుపతి స్థానికులకు వచ్చే ఏడాది జనవరి 5న స్థానిక దర్శన కోటా టోకెన్లను జారీ చేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ప్రకటించింది. తితిదే బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి నెలా మొదటి మంగళ వారం తిరుపతి స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జనవరి 7న మొదటి మంగళవారం తిరుపతి స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు జనవరి 5న (ఆదివారం) తిరుపతి మహతి ఆడిటోరియం, తిరుమల బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో దర్శన టోకెన్లు జారీ చేయన్నట్లు తెలిపింది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలలోని స్థానికులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందవలసి ఉంటుందని టీటీడీ పేర్కొంది.

## రోడ్డు పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్



**విశ్వంభర, కంకిపాడు:** కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటించారు. గుడువర్రు గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. రోడ్డు పనులు జరుగుతున్న చోట గొయ్యి తీయించి నాణ్యతను పవన్ పరిశీలించి అధికారులతో మాట్లాడారు.

## అమరావతిలో మరో రూ.2,723 కోట్లతో నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఆమోదం



**విశ్వంభర, అమరావతి:** రాజధాని అమరావతిలో మరో రూ.2,723 కోట్లతో నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ 44వ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు నిర్ణయం తీసుకున్నారు. రాజధాని ఔటర్ రింగ్‌రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్డు ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఇప్పటి వరకు రూ.47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది.

## పేర్నినానీ.. తప్పు చేయకపోతే తప్పించుకుని తిరగడం దేనికి?: మంత్రి రవీంద్ర



**విశ్వంభర, అమరావతి:** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినానికుటుంబం రేషన్ బియ్యం కుంభకోణంపై విచారణకు సిట్ ఏర్పాటు చేసేందుకు సిఫార్సు చేస్తానని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పేర్నినాని పేదల బియ్యం మాయం చేసింది వాస్తవం కాదా?అని ఆయన ప్రశ్నించారు. తన గోదాములో బియ్యం నిల్వలు తగ్గాయని స్వయంగా ఆయన ఒప్పుకున్నారని చెప్పారు. తప్పు చేయనపుడు దొంగలా తప్పించుకొని తిరగడం ఎందుకని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కేసు విచారణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విజయసాయి దోపిడీ ముఠా.. చేయని కుంభకోణం లేదు: సోమిరెడ్డి

**విశ్వంభర, అమరావతి:** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి దోపిడీ ముఠా చేయని కుంభకోణం లేదని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జెన్‌కోకు విజయసాయి అనుబంధ సంస్థ బొగ్గు అమ్మిందని ఆరోపించారు. 4.5 లక్షల టన్నుల నాసిరకం బొగ్గును.. టన్ను రూ.8,500లకు విక్రయించిందన్నారు. అధిక ధరకు కొని ప్రజలపై విద్యుత్ భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విజయసాయి వియ్యంకుడికి ఆదాయం కోసం ప్రజలపై ట్రూఅప్ ఛార్జీలు వేశారన్నారు. ట్రైడెంట్ నాలెడ్జ్ కంపెనీ నాసిరకం బొగ్గు సరఫరాపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని.. దీనిపై సీఐడీ, విజిలెన్స్ ఎందుకు చర్యలకు ఉపక్రమించట్లేదని ప్రశ్నించారు. విజయసాయి దొంగల ముఠాపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ కుంభకోణాలపై చర్యలకు వివిధ శాఖల్లో సిబ్బంది కూడా సరిపోవట్లేదని వ్యాఖ్యానించారు. 108, 104 స్కామ్ పైనా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని సోమిరెడ్డి కోరారు.



### అసెంబ్లీని కూడా..

# అబద్ధాల వేదికగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

### - మండిపడ్డ హరీశ్‌రావు

**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని కూడా అబద్ధాల వేదికగా మార్చింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హనుమకొండలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని హరీశ్‌రావు సందర్శించారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటడు, స్ప్రింక్లర్లు ఇవ్వలేదంటడు, రుణమాఫీ చేయలేదంటడు. మేం రైతులకు ఇవన్నీ ఇవ్వకపోతే రాజీనామా చేస్తా.. మీరు సిద్ధమా భట్టి విక్రమార్క అని ప్రశ్నిస్తే సమాధానం లేదు. బీఆర్ఎస్ రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసిందని అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు. అసెంబ్లీలో నేను లెక్కలతో సహా అప్పుజెప్పిన. బీఆర్ఎస్ చేసింది కేవలం రూ. 4 లక్షల 17 వేల కోట్లే అని, మీరు రూ. 7 లక్షల కోట్ల అప్పు అని అబద్ధాలు చెప్తే లీగల్‌గా చర్యలు తీసుకుంటమని చెప్పానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

సర్వశిక్ష అభియాన్ 1523 ఉద్యోగాలు మేమే ఇచ్చినం, మీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటం. చాయ్ తాగినంత సేపట్లో మీ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి, ఇప్పటికీ చేయలేదు ఈ ముఖ్యమంత్రి. అందుకే మీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజల ముందు వారి నిజస్వరూపాన్ని బయట పెట్టాలె. కేసీఆర్ చేసిన పనులన్నీ మీకు అర్థమవుతున్నయి. అందుకే నిజం నిలకడ మీద తెలుస్తది అన్నరు. ఇవాళ ప్రశ్నిస్తే కేసులు, అడిగితే కేసులు, ప్రజా ప్రభుత్వంలో 7వ గ్యారంటీ పరిస్థితి ఇవాళ రాష్ట్రంలో ఉన్నదా? పాలసీ మ్యాటర్ అడిగితే హౌస్ అరెస్టు, కేసులు పెడుతున్నరు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

సినీ హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసినవు సరే, కొండారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమైన నీ సోదరుడు తిరుపతి రెడ్డిని కూడా అరెస్టు చేయించు. ఎందుకు అరెస్టు చేయించడం లేదు, చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందా? 54 మంది హాస్టల్ విద్యార్థులు మరణిస్తే.. ఇది ప్రజా పాలనా? లగచర్ల రైతులకు బేడీలు వేస్తే.. ఇది ప్రజా పాలనా? సీఎం రేవంత్ రెడ్డీ, నువ్వు మనిషివైతే, మాట మీద నిలబడితే, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించు అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



## క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీతో క్రైమ్ రేట్ తగ్గించాం: రాచకొండ సీపీ



**విశ్వంభర, హైదరాబాద్:** విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 2024లో మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని చెప్పారు. కమిషనరేట్ పరిధి నేర వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. "ఈ ఏడాది నమోదైన 33,084 కేసుల్లో 25,143 కేసులు పరిష్కరించాం. 3 షిఫ్టుల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాం. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక కేసులను పరిష్కరించిన కమిషనరేట్‌గా రాచకొండ నిలిచింది. మా పరిధిలో నమోదైన కేసుల్లో 30 మందికి జీవిత ఖైదు శిక్ష పడింది. అందులోనూ అగ్రస్థానంలో నిలిచాం. సంచలనం సృష్టించిన మోటకొండూరు పీఎస్ పరిధిలో 14 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. వివిధ కేసుల్లో 160 మందికి శిక్ష ఖరారైంది.

**సైబర్ బాధితులకు రూ.22 కోట్ల రిఫండ్**

లోక్ అదాలత్‌లో 11,440 కేసులతో పాటు 70,791 పెట్టీ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ ఏడాది డయల్ 100ద్వారా 2,41,742 ఫిర్యాదులు వచ్చాయి. అన్ని విభాగాల్లో కలిపితే క్రైమ్ రేటు 4% మాత్రమే పెరిగింది. గతేడాదితో పోలిస్తే హత్యకేసుల్లో ఎలాంటి మార్పు లేదు. చోరీ కేసులు 6%, డొమెస్టిక్ వయిలెన్స్ కేసులు 23% తగ్గాయి. రూ.88.25 కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశాం. మొత్తం 521 మంది డ్రగ్ నేరస్థులను అరెస్ట్ చేశాం. ఆ నిందితులపై 165 రౌడీషీట్లు ఓపెన్ చేశాం. ఎన్నికల సందర్భంగా రూ.16 కోట్ల నగదు, మద్యం సీజ్ చేశాం. సైబర్ బాధితులకు రూ.22 కోట్లు రిఫండ్ అయ్యేలా చర్యలు చేపట్టాం.

**మోహన్‌బాబుకు నోటీసులు ఇస్తాం**

కమిషనరేట్ పరిధిలో హద్దు దాటే బౌన్సర్లపై తీవ్ర చర్యలు ఉంటాయి. భయానక వాతావరణాన్ని సృష్టించడంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయి. సినీనటుడు మోహన్‌బాబు కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఇది కోర్టు పరిధిలో ఉంది. హైకోర్టు ఆయనకు ఈనెల 24 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత నోటీసులు ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని సీపీ సుధీర్‌బాబు తెలిపారు.

## ఐదు అంతస్తుల వరకు అనుమతులు అక్కర్లేదు: మంత్రి నారాయణ



**విశ్వంభర, గుంటూరు:** భవన నిర్మాణాల కోసం ఐదు అంతస్తుల వరకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే సరిపోతుందన్నారు. లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి రుసుము చెల్లిస్తే అనుమతులన్నీ ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పట్టణాల్లో రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, వరదనీరు, ఘనవ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పాతపన్ను బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఆచార్య నాగార్జున వర్సిటీలో రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించారు. దీనికి 123 మంది పురపాలక కమిషనర్లు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు, కాకినాడ, రాజమండ్రిలో ఘనవ్యర్థాల నిర్వహణకు అనుమతి వచ్చిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో చెత్త సమస్య పరిష్కారమవుతోందని చెప్పారు.

" 20142019 మధ్య మున్సిపల్ శాఖ పనితీరు అద్భుతంగా ఉంది. ఈ సమయంలో మున్సిపల్ పన్నులు రూపాయి కూడా పెంచలేదు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించింది. ప్రస్తుతం పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదు. సీఎఫ్ఎంఎస్‌తో సంబంధం లేకుండా మున్సిపాలిటీలకే నిధులు కేటాయిస్తాం. 123 మున్సిపాలిటీలకు తాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విశాఖలో వ్యర్థాల నుంచి విద్యుదుత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం. ఆధునిక సాంకేతికత విధానంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతాం. వివిధ రాష్ట్రాలు మన నిర్మాణ సాంకేతికత పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నాయి" అని నారాయణ తెలిపారు.

## సీవీ ఆనంద్ క్షమాపణలు.. సహనాన్ని కోల్పోయానంటూ పోస్ట్



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. నేషనల్ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు.సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా" అని తెలిపారు. మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై తెలంగాణ సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రులు ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు. ఈ ఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భాజపా నేతలు యత్నిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని.. ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.

## వారిద్దరూ రాజకీయంగా ఏకమవుతారని భావించడం తొందరపాటే: సంజయ్ రౌత్



**ముంబయి:** రాజకీయంగా భేదాభిప్రాయాలు రావడంతో విడిపోయిన సోదరులు.. శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే , ఎమ్ఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రేల మధ్య మళ్లీ మాట్లాడుకోవడంపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. వారిద్దరూ రాజకీయంగా ఏకమవుతారని భావించడం తొందరపాటే అవుతుందని వ్యాఖ్యానించారు. "ఠాక్రే కుటుంబానికి మహారాష్ట్ర అంటే అమితమైన ప్రేమ. వారిద్దరూ కలిస్తే రాష్ట్రం సంతోషిస్తుంది. కానీ, రాజ్ ఠాక్రే ఎమ్ఎన్ఎస్‌కి నాయకత్వం వహిస్తున్నారు. ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, సీఎం దేవేంద్ర ఫడణవీస్‌లను ఆదర్శంగా భావిస్తున్నారు." అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఉద్ధవ్, రాజ్ ఠాక్రేలు మళ్లీ కలవనున్నారంటూ వస్తున్న ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు.

"ఎన్సీపీని చీల్చి అధికార పక్షంతో చేతులు కలిపిన అజిత్ పవార్.. తన బాబాయ్ శరద్ పవార్‌ను ఇటీవల ఓ కుటుంబ వేడుకలో కలిశారు. రోహిత్ పవార్ కూడా డిప్యూటీ సీఎం అజిత్‌ను కలిశారు. అంతేకాకుండా.. వేర్వేరు పార్టీల్లో సభ్యులుగా ఉన్నప్పటికీ పంకజా ముండే ఆమె బంధువు ధనుంజయ్ ముండే కుటుంబ సభ్యులే. మాజీ సీఎం నారాయణ్ రాణె కుమారులు సైతం వేర్వేరు పార్టీల్లో ఉన్నారు. అయితే.. కుటుంబ వేడుకలో ఉద్ధవ్ రాజ్ ఠాక్రేలు కలిసినంత మాత్రాన వారిద్దరూ రాజకీయంగా ఏకమవుతారని భావించడం తొందరపాటే అవుతుంది" అని అన్నారు.

కాగా.. రాజ్ ఠాక్రే సోదరి కుమారుడి వివాహం ఇటీవల ముంబయిలోని దాదర్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు రాజ్ ఠాక్రే వచ్చారు. వీరితో పాటు ఉద్ధవ్ ఠాక్రే కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ ఉద్ధవ్ ఠాక్రేలు కుటుంబాలతో కలిసి వధూవరులను ఆశీర్వదించిన అనంతరం సోదరులిద్దరూ ఒకరినొకరు పలకరించుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. దీంతో వారిద్దరూ మళ్లీ రాజకీయంగా ఒక్కటవుతారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే స్పందించిన శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఎన్టీఆర్ అభిమానికి అనారోగ్యం.. అండగా ఉంటామని మంత్రి లోకేశ్ హామీ



**విశ్వంభర, అమరావతి:** తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న టీడీపీ కార్యకర్త, ఎన్టీఆర్ అభిమాని అయిన మల్లికార్జునరెడ్డికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. నెల్లూరు పట్టణానికి చెందిన కె.మల్లికార్జునరెడ్డి.. నారా లోకేశ్ సేవాసమితి పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచారు. ఎన్టీఆర్ అభిమాని అయిన మల్లికార్జున రెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా ఉన్నారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఏడాదిక్రితం పక్షవాతం రావడంతో పరిస్థితి విషమించింది. చికిత్స తీసుకుని కోలుకున్నారు. నెల క్రితం ఆయనకు మళ్లీ పక్షవాతం రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించిన వైద్యులు.. ఇన్ఫెక్షన్ కారణంగా ఒక కాలును తొలగించారు. పక్షవాతం కారణంగా మరో కాలుతో నడవలేని పరిస్థితి. దీంతో మల్లికార్జునరెడ్డి దుస్థితిని పార్టీ నాయకులు సోషల్ మీడియా ద్వారా మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి సూచనలతో పురపాలక శాఖ మంత్రి నారాయణ వీడియో కాల్ ద్వారా మల్లికార్జునరెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని, త్వరలో స్వయంగా వచ్చి కలుస్తానని భరోసా ఇచ్చారు. సాయం కోరిన వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్‌కు మల్లికార్జునరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాత బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ప్రభుత్వం మాది: మంత్రి నిమ్మల



**విశ్వంభర, అమరావతి:** రైతులకు మంత్రి నిమ్మల రామానాయుడు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాత బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని బలంగా నమ్మే ప్రభుత్వం తమదన్నారు. వైసీపీ అధినేత జగన్ రైతుల పొలం గట్ల మీద సర్వే రాళ్లపై తన బొమ్మలు వేయించుకోవడానికి రూ.700 కోట్లు వృథా చేశారని ధ్వజమెత్తారు. రైతులకు భూములపై హక్కులు లేకుండా, పట్టాదారు పాసుపుస్తకాలపై వారి ఫొటోలు లేకుండా జగన్.. తన బొమ్మ వేయించుకున్నారని దుయ్యబట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి రైతుల ఆస్తులు దోచుకోవాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి, భూముల రక్షణకు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చామని వెల్లడించారు.

అధికారంలోకి రాగానే రైతులకు పెట్టుబడి రాయితీ హెక్టారుకు రూ.25 వేలకు పెంచి అందిస్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. వైకాపా ప్రభుత్వం రైతులకు పెండింగ్ పెట్టిన ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. సాగునీటి రంగంలో భాగస్వామ్యం కల్పించేలా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించామన్నారు. గత అయిదేళ్లు రైతు వ్యతిరేక పాలనతో విసుగుచెందిన రైతులు.. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఏకగ్రీవ విజయాన్ని కట్టబెట్టారని స్పష్టంచేశారు. తమ సమస్యలు తామే పరిష్కరించుకునేలా 60వేల మంది రైతులకు సాగునీటి రంగంలో ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు.

## శ్రీశైలంలో అన్యమత ప్రచారంపై నిషేధం!

**విశ్వంభర, శ్రీశైలం:** దేవదాయశాఖ నిబంధనల మేరకు శ్రీశైలక్షేత్ర పరిధిలో అన్యమత ప్రచారం, అన్యమతాలకు సంబంధించిన కార్యకలాపాలు, అన్యమత చిహ్నాలు ప్రదర్శించడంపై నిషేధం విధించినట్లు దేవస్థానం అధికారులు పేర్కొన్నారు. అన్యమత సూక్తులను, చిహ్నాలను, బోధనలను, అన్యమతానికి సంబంధించిన ఫొటోలను కలిగి ఉన్న వాహనాలు కూడా క్షేత్రపరిధిలోకి అనుమతించబడవని అధికారులు హెచ్చరించారు. క్షేత్రపరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్యమత ప్రచారం, అన్యమత కార్యక్రమాలకు సహకరించడం కూడా చట్టం ప్రకారం శిక్షార్హమేనని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి, విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి విషమం

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా క్షీణించినట్లు తెలుస్తోంది. అనారోగ్య పరిస్థితితో ఇబ్బంది పడుతూ శనివారం రాత్రి థానేలోని ఆకృతి ఆసుపత్రిలో వినోద్ కాంబ్లీని కుటుంబ సభ్యులు చేర్పించారు. అవసరమైన వైద్యపరీక్షలు చేసినప్పటికీ ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు. 52 ఏళ్ల కాంబ్లీ చికిత్సకు పూర్తిగా సహకరిస్తున్నారని వైద్యులు చెబుతున్నప్పటికీ.. పరిస్థితి కాస్త విషమంగా ఉన్నట్లు సమాచారం. వైద్యుల బృందం కాంబ్లీ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. వినోద్ కాంబ్లీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన వారందరూ కాంబ్లీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. కాగా ఇటీవల ముంబైలోని శివాజీ పార్క్ మైదానంలో దివంగత కోచ్ రమాకాంత్ అచ్రేకర్ స్మారకార్థం ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అచ్రేకర్ శిష్యులు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీల్ చైర్‌లో కూర్చున్న వినోద్ కాంబ్లీ పరిస్థితి చూసి అందరూ షాక్ అయ్యారు. అతను సరిగ్గా లేచి నిలబడలేకపోయాడు. కనీసం మాట్లాడలేకపోయాడు కూడా. కాంబ్లీ దీన పరిస్థితి చూసిన మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ అతనికి సహాయం చేయడానికి ముందుకొచ్చాడు. సాయం అందుకునేందుకు కాంబ్లీ సైతం సంసిద్ధత వ్యక్తం చేశారు. రిహాబిలేషన్ సెంటర్‌కు వెళ్లేందుకు తాను సిద్ధమేనని, అక్కడికి వెళ్లేందుకు తనకెలాంటి భయం లేదన్నాడు. ఇంతలోనే కాంబ్లీ ఆస్పత్రి పాలు కావడం క్రికెట్





అభిమానులను కలవరపాటుకు గురి చేసింది.

సచిన్ టెండూల్కర్‌తో కలిసి స్కూల్ క్రికెట్‌లో 664 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పాడు వినోద్ కాంబ్లీ. ఈ భాగస్వామ్యంలో సచిన్ టెండూల్కర్ 326 పరుగులు చేస్తే, వినోద్ కాంబ్లీ 349 పరుగులు చేశాడు..

వినోద్ కాంబ్లీ 1991లో వన్డే క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 1993లో టెస్టు క్రికెట్ లోకి అడుగు పెట్టాడు. టెస్టు ఆరంగ్రేటం తర్వాత వరుసగా నాలుగు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు చేసి, వరల్డ్ రికార్డు క్రియేట్ చేశాడు వినోద్ కాంబ్లీ.. 14 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు చేశాడు. కాంబ్లీ ఆట తీరును చూసి మరో దిగ్గజ క్రికెటర్ అవుతాడనుకున్నారు. కానీ చేజేతులా తన కెరీర్ ను నాశనం చేసుకున్నాడు. 19912000 ల మధ్య కాలంలో పరుగుల వర్షం కురిపించిన కాంబ్లీ 2000 సంవత్సరం నుంచి పూర్తిగా డీలా పడిపోయాడు. దీంతో అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కలేదు. వినోద్ కాంబ్లీ చివరిసారిగా 2000లో షార్జాలో ఆడాడు. ఆ తర్వాత జట్టులోకి పునరాగమనం కోసం చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.

జడేజా తనకు మంచి మిత్రుడని, ఇటీవల తనను చూడడానికి కూడా వచ్చాడని, 'కమాన్ గెటప్' అంటూ తనను ఉత్సాహపరిచాడని కాంబ్లీ గుర్తుచేసుకున్నారు. ఆలస్యంగానైనా చాలా మంది ఇప్పుడు తనను చూడడానికి వస్తున్నారని చెప్పారు.

బీసీసీఐ కూడా తనకు సాయం చేస్తుందని అనుకుంటున్నానని, అబెయ్ కురువిల్ల (మాజీ ఇండియన్ పేసర్) కూడా బీసీసీఐతో ఉన్నారని, తనతోనూ, తన భార్యతోనూ ఆయన ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారని కాంబ్లీ తెలిపారు. సచిన్ తనకు గతంలో రెండు సర్జరీలు జరిగినప్పుడు మెడికల్ బిల్స్ ఆయనే చెల్లించారని, తమ స్నేహం ఎప్పటిలాగే ఉందని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కాంబ్లీ తెలిపారు.



### విజయ్ హజారే ట్రోఫీలో
## రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్‌ల విధ్వంసం

**ముంబయి:** మరో ఎనిమిది వారాల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఈ మెగా టోర్నీ కోసం త్వరలోనే జట్టును ప్రకటించనున్నారు. దీంతో జట్టులో చోటు దక్కించుకోవాలనే లక్ష్యంతో విజయ్ హజారే ట్రోఫీ (వన్డే)లో కొంతమంది భారత ఆటగాళ్లు అదరగొడుతున్నారు. ఇప్పటికే ముంబయి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఓ శతకం చేయగా.. తాజాగా రుతురాజ్ గైక్వాడ్ , ఇషాన్ కిషన్‌లు భారీ సెంచరీలు బాదేసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు.

సోమవారం సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర కెప్టెన్ రుతురాజ్ (148*; 74 బంతుల్లో 16 ఫోర్లు, 11 సిక్స్‌లు) విధ్వంసం సృష్టించాడు. 57 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్న గైక్వాడ్ తర్వాత మరింత దూకుడుగా ఆడాడు. దీంతో సర్వీసెస్ నిర్దేశించిన 206 పరుగుల మోస్తరు లక్ష్యాన్ని ముంబయి ఒక వికెట్ కోల్పోయి 20.2 ఓవర్లలోనే ఛేదించింది.తొలుత బ్యాటింగ్ చేసిన సర్వీసెస్ 48 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌటైంది. మోహిత్ అహ్లావత్ (61) టాప్ స్కోరర్. సురజ్ (22),రజత్ పలివాల్ (22), అర్జున్ శర్మ (24), పూనమ్ పూనియా (26) పరుగులు చేశారు. మహారాష్ట్ర బౌలర్లలో ప్రదీప్ 3, సత్యజిత్ 3, ముకేశ్ చౌదరి 2, రజనీష్ గుర్బానీ, అజీమ్ కాజీ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఇషాన్ కిషన్ 64 బంతుల్లో ..

మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో ఝార్ఖండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మణిపూర్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. ఝార్ఖండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ (134; 78 బంతుల్లో 16 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతకంతో విరుచుకుపడ్డాడు. దీంతో ఆ జట్టు 28.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఇషాన్ 64 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉత్కర్ష్ సింగ్ (68) రాణించాడు.

## ఎక్స్ ప్రీమియం ప్లస్ ధరల పెంపు..!



**ముంబయి:** సామాజిక మాధ్యమం ఎక్స్ తన ప్రీమియం ప్లస్ ధరలను భారత్ సహా ఇతర ప్రపంచ మార్కెట్లలో పెంచింది. ఈ విషయాన్ని మైక్రో బ్లాగింగ్ వేదిక వెల్లడించింది. ఇది అందించే అత్యుత్తమ స్థాయి సేవలను ప్రమీయం ప్లస్‌గా అభివర్ణిస్తారు. అమెరికాలో మార్కెట్లో దీని ధర ఏకంగా 40 శాతం వరకు పెంచినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం వెనుక బలమైన కారణాలన్నాయని సామాజిక మాధ్యమం వెల్లడించింది. వీటిల్లో పూర్తిగా యాడ్‌ఫ్రీ కంటెంట్‌ను చూడొచ్చని ఒక పోస్టులో వెల్లడించింది. 2025 జనవరి 21వ తేదీ కంటే ముందే బిల్లింగ్ సైకిల్ మొదలైన వారు మాత్రం ప్రస్తుత ధరలే చెల్లించాల్సి ఉంటుంది. అలా కానీ వారికి మాత్రం తమ తొలి బిల్లింగ్ సైకిల్ నుంచి కొత్త రేట్లు వర్తిస్తాయి. ధరలు కూడా ఆయా ప్రాంతాలు, పన్నులు, చెల్లింపు విధానాలను బట్టి మారుతుందని ఎక్స్ వెల్లడించింది. అమెరికాలో ఎక్స్ ప్రీమియం గతంలో నెలకు ధర 16 డాలర్లు (రూ.1,360)కాగా.. ఏటా 168 డాలర్లు (దాదాపు రూ.14,000)గా నిర్ణయించారు. కొత్త ధరలు మాత్రం 22 డాలర్లు (రూ.1,900).. ఏటా 229 డాలర్లు (సుమారు రూ.19,000)గా ప్రకటించారు. ఇక ఇప్పటి వరకు భారత్‌లో నెలకు రూ.1,300 కాగా.. ఏటా రూ.13,600గా వసూలు చేస్తున్నారు. దీనిని తాజాగా నెలకు రూ.1,750.. ఏటా రూ.18,300కు పెంచారు. కెనడా, నైజీరియా, తుర్కియేలో కూడా ఈ పెంపు వర్తిస్తుంది. ఈ చందారులకు పూర్తిగా యాడ్ ఫ్రీ కంటెంట్ లభిస్తుందని ఎక్స్ చెబుతోంది. దీంతోపాటు గ్రోక్ ఏఐ మోడల్ యాక్సెస్, సపోర్టుకు వీరికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని మస్క్ తన మైక్రోబ్లాగింగ్ వేదికపై వెల్లడించారు. కీవర్డ్స్‌ను మానిటర్ చేయడానికి రాడార్ అనే ప్రత్యేకమైన టూల్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

# తాతను మించిన మనవడు

### చెస్‌లో నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ చెస్ లో ప్రపంచ రికార్డు సాధించాడు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్)... వేగవంతమైన చెస్ కదలికలను అమలు చేయడంలో దేవాన్ష్ సాధించిన విజయాన్ని గుర్తించింది. ఈ విజయానికి గుర్తుగా దేవాన్ష్ కు సంస్థ సర్టిఫికెట్‌ను అందజేసింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రకారం, దేవాన్ష్ 175 పజిల్స్ పూర్తి చేస్తూ "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్"గా రాణించాడు. 9 ఏళ్ల దేవాన్ష్ వేగవంతమైన చెక్‌మేట్ వరల్డ్ రికార్డును కైవసం చేసుకున్నారు. దేవాన్ష్ సాధించిన ఈ ఘనత పట్ల నారా కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ "చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డులో దేవాన్ష్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిల్‌ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుండి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాన్ష్ ఈ రికార్డును సాధించగలిగాడు.

ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1నిమి 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5నిమిషాల్లో అమర్చాడు, మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో మన పిల్లలు ఉన్నతస్థానానికి చేరుతారనడానికి దేవాన్ష్ నిదర్శనం.

**దేవాన్ష్ మెరుగువేగాన్ని కళ్లారా చూశాను: లోకేష్**

చిన్నవయసులో తనయుడు దేవాన్ష్ సాధించిన ఈ విజయంపై తండ్రి లోకేష్ స్పందిస్తూ... "దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం నేను ప్రత్యక్షంగా చూశాను. క్రీడను ఉత్సాహంగా స్వీకరించాడు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుంచి ప్రేరణ పొందాడు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి నేను ధన్యవాదాలు చెబుతున్నాను" అన్నారు. ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ గత కొన్ని వారాలుగా రోజుకు 56 గంటల పాటు శిక్షణ పొందుతున్నాడు. దేవాన్ష్ కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి ఈ విజయంపై స్పందిస్తూ "దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన ఆయన మానసిక చురుకుదనం అపారం. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని నేను విశ్వసిస్తున్నాను" అన్నారు.



## అంగరంగ వైభవంగా పీవీ సింధు వివాహం

**ఉదయ్‌పూర్:** భారత బ్యాడ్మింటన్ స్టార్ పూసర్ల వెంకట సింధు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది. పోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. రాజస్థాన్, ఉదయ్‌పూర్‌లోని ఓ దీవిలో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య రాత్రి 11.20 గంటలకు మూడు ముళ్ల బంధంతో సాయిసింధు ఒక్కటయ్యారు. ఉదయ్ సాగర్ సరస్సులో ఉన్న రఫల్స్ హోటల్ ఈ వేడుకకు వేదికగా నిలిచింది. తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా పూర్తి శాస్త్రబద్ధంగా ఈ పెళ్లిని నిర్వహించారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిపి మొత్తం 140 మంది ముఖ్యుల సమక్షంలో ఈ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పెళ్లిలో తెలుగుదనంతో పాటు రాజస్థాన్ రాచరిక సంస్కృతి ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు చాముండేశ్వర్‌నాథ్, వ్యాపారవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌తో పాటు ప్రముఖ వైద్యుడు గురువారెడ్డి తదితరులు ఈ వివాహానికి హాజరయ్యారు. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో వివాహ రిసెప్షన్ జరగనుంది. ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీ, క్రీడా ప్రముఖులు హాజరవ్వనున్నారు.

ఆరావళి పర్వతాల మధ్య ఉదయ్‌సాగర్ సరస్సులో 21 ఎకరాల్లో ఈ దీవి విస్తరించి ఉండగా.. రఫల్స్ సంస్థ రాజభవనాలను తలపించే రిసార్ట్‌ను నిర్మించింది. ఈ రిసార్ట్‌లో 100 గదులతో మూడు ప్రధాన భవంతులు ఉన్నాయి. ఈ రిసార్ట్‌లో సాధారణ గదికి ఒక్క రోజు రెంట్ సుమారు లక్ష రూపాయలు. సింధు పెళ్లి నిమిత్తం అతిథుల కోసం ఈ 100 గదులను బుక్ చేశారు. ఈ పెళ్లికి వచ్చిన వారికి సింధు కుటుంబం విమాన టికెట్లు కూడా బుక్ చేసింది.

# ఖేల్ రత్న నామినేషన్లలో రాజకీయం : మనుబాకర్ తండ్రి ఆగ్రహం!



**క్రీడావిభాగం :** పారిస్ ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించి భారత పతాకాన్ని రెపరెపలాడించిన షూటర్ మను బాకర్. వ్యక్తిగత, మిక్స్‌డ్ డబుల్స్‌లో మెడల్స్‌ను సాధించి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే ఒలింపిక్స్‌లో రెండు పకకాలను అందుకున్న తొలి అథ్లెట్‌గా నిలిచింది. అయితే, తాజాగా ఖేల్ రత్న పురస్కారాల కోసం నామినేషన్ల జాబితాలో ఆమెకు స్థానం లభించలేదని ప్రచారం సాగుతోంది. ఇప్పుడీ విషయం క్రీడా వర్గంలో తీవ్ర చర్చకు దారి తీసింది.

తాజాగా మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్‌రత్న అవార్డు కోసం కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం అందింది. ఇందులోనే మను బాకర్ పేరు లేదని సోషల్ మీడియాలో కథనాలు కనిపిస్తున్నాయి. అయితే, అధికారిక వర్గం మాత్రం మను బాకర్ అసలు దరఖాస్తే చేయలేదని ఓ ప్రకటనను విడుదల చేసింది.

ఈ విషయంపై మను బాకర్ తండ్రి స్పందించారు. క్రీడా అత్యున్నత పురస్కారం కోసం తాము దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. 12 మందితో కూడిన జాతీయ స్పోర్ట్స్ డే కమిటీ మాత్రం మను బాకర్‌కు అవకాశం ఇవ్వనట్లు తెలుస్తోంది.

"ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్ కూడా అవార్డుల కోసం అడగాలా? ప్రభుత్వంలోని ఓ అధికారి నిర్ణయించారు. కమిటీ సభ్యులు సైలెంట్‌గా ఉన్నారు. ఇదేనా మీరు అథ్లెట్లను ప్రోత్సహించే పద్ధతి? నాకు అస్సలు అర్థం కావడం లేదు. మేం మెడల్స్ కోసం దరఖాస్తు చేశాం. కానీ, కమిటీ నుంచి ఎలాంటి ప్రతి స్పందన రాలేదు. ఇలాగైతే తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనమని తల్లిదండ్రులు ఎలా ప్రోత్సహించగలరు? వారిని కూడా ఐఆర్ఎస్ లేదా ప్రభుత్వ ఉద్యోగిగా మారమని చెబుతారు" అని మను తండ్రి రామ్‌కిషన్ బాకర్ పేర్కొన్నారు. కాగా, మన బాకర్‌కు 2020లో అర్జున పురస్కారం దక్కింది.

## అమెరికా జట్టు కెప్టెన్‌గా తెలుగమ్మాయి



**వాషింగ్టన్:** 2025 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 వరకు మలేషియా వేదికగా అండర్ 19 టీ20 మహిళల ప్రపంచ కప్ జరగబోతోంది. ఈ నేపథ్యంలో అండర్ 19 ప్రపంచకప్ టి20 క్రికెట్ టోర్నీలో పాల్గొనే అమెరికా జట్టును ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన అమెరికా జట్టుకు భారత సంతతికి చెందిన తెలుగు అమ్మాయి కొలన్ అనిక రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరించబోతోంది. మొత్తం 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో మరో ముగ్గురు తెలుగు సంతతికి చెందిన వారు కూడా ఉన్నారు.పడిగ్యాల చేతన రెడ్డి, ఇమ్మడి శాన్వి, నషా వల్లభనేని కూడా అమెరికా జట్టు తరపున బరిలోకి దిగబోతున్నారు. ఈ జట్టుకి కెప్టెన్ గా ఎంపికైన అనిక రెడ్డి మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీకి చెందిన ముప్పు సత్తిరెడ్డి కూతురు కొలన్ మంజుల - అల్లుడు సురేష్ రెడ్డి దంపతుల కూతురు. సురేష్ రెడ్డి - మంజుల 12 ఏళ్ల క్రితమే అమెరికాలో స్థిరపడ్డారు. మంజుల వైద్యురాలు కాగా.. సురేష్ రెడ్డి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.తమ కూతురికి 8 ఏళ్ల వయసు నుంచి క్రికెట్ పై ఉన్న ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు.. ఆమెకి క్రికెట్ లో శిక్షణ ఇప్పించారు. 19 ఏళ్ల అనిక అమెరికాలో 10వ తరగతి పూర్తి చేసి.. రెండేళ్ల క్రితమే అండర్ 19 టీ20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలకు జట్టు వైస్ కెప్టెన్ గా ఎంపికైంది. టీమ్‌లో వికెట్ కీపర్ కం బ్యాట్స్మెన్ గా అనిక రానిస్తుంది. ఇక ఇప్పుడు అమెరికా అండర్ 19 క్రికెట్ జట్టుకి కెప్టెన్ గా ఎంపికైంది. ఇక ఇమ్మడి శాన్వి కుటుంబం సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండికి చెందింది. వీరి కుటుంబం 1997లో అమెరికాలోని కాలిఫోర్నియాలో సెటిల్ అయ్యింది.

శాన్వి తండ్రి రమేష్ ప్రస్తుతం సిస్కో సిస్టమ్స్ లో కన్సల్టెంట్ గా పని చేస్తున్నారు. ఇక జనవరి 18 నుండి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు జరగబోయే మలేషియాలోని నాలుగు వేదికల్లో ఈ మెగా ఈవెంట్ జరగబోతోంది. మొత్తం 16 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎ లో భారత్, వెస్టిండీస్, శ్రీలంక మలేషియా జట్లు ఉండగా.. గ్రూప్ బి లో అమెరికా, ఇంగ్లాండ్, పాకిస్తాన్, ఐర్లాండ్. ఇక గ్రూప్ సి లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, సమోవా, నైజీరియా. గ్రూప్ డి లో బంగ్లాదేశ్, నేపాల్, స్కాట్లాండ్, ఆస్ట్రేలియా జట్లు ఉన్నాయి.

* అమెరికా జట్టు: కొలన్ అనిక రెడ్డి (కెప్టెన్ ), అదితిబా చుదసమ (వైస్ కెప్టెన్), చేతన ప్రసాద్, ఇసాని మహేష్, పగిడియాల చేతన రెడ్డి, దిశ ధీంగ్రా, లేఖ హనుమంత్ శెట్టి, నిఖర్ పింకు దోషి, మహి మాధవన్, పూజా గణేష్, పూజా షా, రీతూ ప్రియాసింగ్, సుహాని, ఇమ్మడి శాన్వీ, నషా వల్లభనేని.

# వరుస నష్టాలకు బ్రేక్..

### లాభాల్లో ముగిసిన సూచీలు



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. గత వారం భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో నేడు లాభాల్లో కదలాడాయి. దీంతో ఐదు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు వెలువడడం ఆసియా సహా మన మార్కెట్లలోనూ సానుకూల వాతావరణానికి కారణమైంది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ ఉదయం 78,488.64 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,041.59) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,918.12 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 498.58 పాయింట్ల లాభంతో 78,540.17 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్ల లాభంతో 23,753.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 85.13 వద్ద జీవనకాల కనిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. జొమాటో, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.96 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2640 డాలర్ల వద్ద కొనసాగతోంది.

ఫిబ్రవరి 1న మార్కెట్లు పనిచేస్తాయ్..

దేశీయ స్టాక్ ఎక్స్చేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ ఫిబ్రవరి 1న కూడా యథాతథంగా పనిచేయనున్నాయి. బడ్జెట్ సందర్భంగా శనివారం కూడా ట్రేడింగ్ నిర్వహించనున్నట్లు రెండు స్టాక్ ఎక్స్చేంజీలు సోమవారం ఓ సర్క్యులర్‌లో తెలిపాయి. ఉదయం 9 గంటల నుంచి 3.30 గంటల వరకు ఈక్విటీ ట్రేడింగ్, కమొడిటీ ట్రేడింగ్ సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది.

## బ్లూటూత్ కనెక్టివిటీ, ఛార్జింగ్ పోర్ట్‌తో హోండా కొత్త ఎస్‌పీ 125



**ముంబయి:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా కొత్త ఎస్‌పీ 125 2025ను దేశీయ మార్కెట్లో లాంచ్ చేసింది. దీని ధరను రూ.91,771గా (ఎక్స్‌షోరూమ్, దిల్లీ) నిర్ణయించింది. ఇది డ్రమ్ వేరియంట్ ధర. ఇందులోనే డిస్క్ వేరియంట్ ధరను రూ.1 లక్షగా నిర్ణయించింది. ఓబీడీ 2బి ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా కొత్త తరం ఎస్‌పీ 125ని తీసుకొచ్చింది. కొత్తగా కొన్ని కనెక్టింగ్ ఫీచర్లను ఈ బైక్‌కు జోడించింది.హోండా కొత్త ఎస్‌పీ 125 ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, టెయిల్ ల్యాంప్‌తో వస్తోంది. బైక్‌కు ఫ్రెష్ లుక్ ఇచ్చేందుకు బాడీ గ్రాఫిక్స్‌ను మార్చారు. మొత్తం ఐదు రంగుల్లో ఈ మోటార్ సైకిల్ లభిస్తుంది. పెరల్ ఇగ్నియస్ బ్లాక్, మాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్, పెరల్ సిరెన్ బ్లూ, ఇంపీరియల్ రెడ్ మెటాలిక్, మాట్ మార్వెల్ బ్లూ మెటాలిక్ రంగుల్లో లభ్యమవుతుందని కంపెనీ తెలిపింది. ఇందులో 124 ఈసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ అమర్చారు. ఇది 10.7 బీహెచ్‌పీ పవర్‌ను, 10.9 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. 5 స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. కొత్తగా బ్లూటూత్ కనెక్టివిటీ సౌకర్యంతో కూడిన 4.2 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఇచ్చారు. ఇది హోండా రోడ్‌సింక్ యాప్‌తో పనిచేస్తుంది. టర్న్ బై టర్న్ నావిగేషన్ సదుపాయంతో వస్తోది. అదనంగా వాయిస్ అసిస్టెంట్ సదుపాయం కూడా ఉంది. మొబైల్ ఛార్జింగ్ కోసం యూఎస్‌బీ టైప్‌సి ఛార్జింగ్ పోర్ట్‌ను కూడా జోడించారు. మెరుగైన మైలేజీ కోసం ఐడ్లింగ్ స్టాప్ సిస్టమ్ కూడా ఇచ్చారు. గత మోడల్‌తో పోలిస్తే డ్రమ్ వేరియంట్ ధర రూ.4వేలు, డిస్క్ వేరియంట్ ధర రూ.9వేలు అదనం కావడం గమనార్హం. ఓబీడీ 2బి ప్రమాణాలు పాటించడం, కొత్తగా కనెక్టింగ్ ఫీచర్లు జోడించడమే దీనికి కారణంగా తెలుస్తోంది.



# సినీ ఇండస్ట్రీ సైలెంట్ ఎందుకయ్యారు?

**అల్లు అర్జున్ ఇంటిపై దాడిఘటనలో స్పందించని సినిమా పరిశ్రమ..**

**ఈ ఇష్యూలో వేలుపెడితే వివాదం పెద్దదవుతుందనా?**

**తమ హీరోని సినిమా వాళ్లంతా ఒంటరి వాడ్ని చేసేశారు..**

**సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్న బన్నీ అభిమానులు**

**విశ్వంభర, హైదరాబాద్:** అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల తర్వాత అల్లు అర్జున్ సంధ్య థియేటర్ వివాదం మరింత ముదిరింది. దానికి తోడు అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టడం మరో చంచలనానికి దారి తీసింది. ఎంతలా అంటే అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ళ దాడి జరిగేంతలా.. ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో పలువురు అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేశారు.అల్లు అర్జున్ వల్లే రేవంతి చనిపోయింది అంటూ జూబ్లీహిల్స్ లోని అల్లు అర్జున్ ఇంటి ముందు ఆందోళన చేశారు. పలువురు విద్యార్థులు అల్లు అర్జున్ ఇంటి లోపలికి వెళ్ళే ప్రయత్నం కూడా చేసారు. అల్లు అర్జున్ ఇంటిపై టమాటాలు, రాళ్లతో దాడి చేశారు. పలువురు గోడలు ఎక్కి లోపలికి దిగి బౌన్సర్లతో గొడవ పెట్టుకున్నారు.అయితే ఇక్కడ ఒక్క విషయం ఏంటంటే...అల్లు అర్జున్ ఇంటిపై దాడి జరిగితే.. కనీసం ఒక్కరు కూడా ఖండించలేదు. అటు రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అల్లు అర్జున్ పై చేసిన ఆరోపణలపై కూడా ఎవ్వరూ నోరు మెదపలేదు. ఇలాంటి టైంలో సినిమా వాళ్లంతా ఎందుకు సైలెంట్ అయ్యారు? అనేది చర్చ జరుగుతోంది. తెలుగు ఇండస్ట్రీకి నేషనల్ అవార్డు తీసుకొచ్చి పరిశ్రమ గౌరవాన్ని మరింత పెంచిన హీరోకు ఇన్ని ఇబ్బందులు తలెత్తుతుంటే.. సినిమా వాళ్ళు మాత్రం ఏం ఎరుగనట్లు ఎందుకున్నారు? అయితే ఇప్పటివరకు ఈ దాడిపై ఏ ఒక్క సినీ సెలబ్రిటీ రియాక్ట్ అవ్వలేదు. ఈ ఇష్యూలో వేలుపెడితే వివాదం పెద్దదవుతుందని అనుకుంటున్నారా?.. లేక తెలంగాణ ప్రభుత్వంతో పెట్టుకోవడం ఎందుకని భయపడుతున్నారా? బన్నీ వ్యవహారంలో సినిమా వాళ్ళు ఎందుకు సైలెంట్ అయ్యారో తెలీదు కానీ, ఫ్యాన్స్ మాత్రం తమ హీరోని సినిమా వాళ్లంతా ఒంటరి వాడ్ని చేసేశారని సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు.ఆ మధ్య అల్లు అర్జున్ ఒక్క రోజు జైలుకి వెళ్లి బయటికొచ్చాక.. ఆయనకు ఏదో జరిగిపోయినట్లు సినిమా వాళ్లంతా అతని ఇంటికి పరామర్శకు వెళ్లారు. దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు నుంచి మొదలు పెడితే చిరంజీవి సతీమణి సురేఖ, రానా దగ్గుబాటి, నాగ చైతన్య, కె. రాఘవేంద్రరావు, శ్రీకాంత్, విజయ్ దేవరకొండ సోదరులు, ఆర్. నారాయణమూర్తి, దర్శకుడు సుకుమార్, హరీష్ శంకర్, బివిఎస్ రవి, సురేందర్ రెడ్డి, వక్కంతం వంశీ, పుష్ప నిర్మాతలు నవీన్, రవిశంకర్, కొరటాల శివ, దిల్ రాజు, వంశీ పైడిపల్లి.. ఇలా చాలా మంది బన్నీ ఇంటికి వెళ్లారు.

# హైకోర్టులో మోహన్‌బాబుకు చుక్కెదురు



సినీ నటుడు మోహన్‌బాబుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. విలేకరిపై దాడి కేసులో ఆయన పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. మోహన్‌బాబు అనారోగ్యంతో ఉన్నారని, గుండె, నరాల సంబంధిత సమస్యలు, మతిమరుపుతో బాధపడుతున్నారని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన తిరుపతిలో ఉన్నట్లు తెలిపారు. ఇటీవల దుబాయ్‌లో ఉన్న తన మనవడిని కలిసేందుకు మోహన్‌బాబు వెళ్లారని, అనంతరం తిరుపతికి తిరిగొచ్చి విద్యా సంస్థల బాధ్యతలు చూస్తున్నట్లు తెలిపారు. దాడి ఘటనలో ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ ఈ సందర్భంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం మోహన్‌బాబు ముందుస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసింది.

**వాదనలు జరిగాయిలా..!**

పహడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న మోహన్‌బాబు ఫాంహౌస్‌లో ఈనెల 10న చోటు చేసుకున్న ఘటనకు సంబంధించి కేసు నమోదైంది. న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన విలేకరిపై మోహన్‌బాబు దాడి చేశారు. దీంతో సదరు విలేకరి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మోహన్‌బాబుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. దాని ప్రకారం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని, అరెస్టు.. తదుపరి దర్యాప్తు చేయకుండా పోలీసులను ఆదేశించాలని మోహన్‌బాబు తన పిటిషన్‌లో కోరారు. దీనికి సోమవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ పిటిషన్‌లపై విచారణ నిర్వహించారు. దీనికి సంబంధించి మోహన్‌బాబు తరఫు న్యాయవాది తన వాదనలు వినిపించారు. గాయపడిన విలేకరితో మోహన్‌బాబుకు కనీసం పరిచయం కూడా లేదని, అతనెవరో కూడా తెలిదయని కోర్టుకు తెలిపారు. అలాంటప్పుడు అతడిపై హత్యాయత్నం ఎలా చేస్తారని, పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు సరైనవి కావని, వాదనలు వినిపించారు. మోహన్‌బాబు కుటుంబ సమస్యలు, గొడవలను మీడియా ఛానళ్లు, సోషల్‌మీడియా పెద్దవిగా చేసి చూపించాయని వివరించారు. మంచు మనోజ్‌తో వచ్చిన బౌన్సర్లతో ప్రాణహాని ఉండటంతో ఆ విధంగా దాడి చేశారని, అనుకోకుండా జరిగిన ఘటన అని కోర్టుకు తెలిపారు. పోలీసుల తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపిస్తూ, ఈ ఘటనపై మొదట పహడీషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి, అనంతరం బాధితుడి వాంగ్మూలం ప్రకారం సెక్షన్లు జోడించినట్లు తెలిపారు. ఈ కేసులో మోహన్‌బాబు విచారణకు హాజరు కావాల్సిందేనని ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును కోరారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి మోహన్‌బాబు బెయిల్ పిటిషన్‌ను కొట్టేశారు. అయితే, విచారణకు హాజరైన రోజే ట్రయల్ కోర్టులో బెయిల్ మంజూరు చేయాల్సిందిగా కింది కోర్టును ఆదేశించాలని ఈ సందర్భంగా మోహన్‌బాబు తరఫు న్యాయవాది కోర్టును కోరారు. న్యాయవాది విజ్ఞప్తిని హైకోర్టు తిరస్కరించింది. మోహన్‌బాబు అరెస్టు విషయంలో ఎలాంటి ఆలస్యం లేదని, చట్ట ప్రకారమే అంతా జరుగుతోందని ఇప్పటికే రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. హైకోర్టు తీర్పుతో పహడీషరీఫ్ పోలీసులు తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు.

## ఆది సాయికుమార్ సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్.. శంబాల



వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే యువ కథానాయకుడు ఆది సాయికుమార్ మరో ఆసక్తికర చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. యుగంధర్ ముని దర్శకత్వంలో ఆయన నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల' . అర్చన అయ్యర్ కథానాయిక. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి నిర్మిస్తున్నారు. సోమవారం ఆది పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆది పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుందని, ప్రేక్షకుల్ని ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని చిత్ర బృందం చెబుతోంది. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ప్రేక్షకులు థ్రిల్ అవుతారని తెలిపింది. 'శంబాల'లో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. శ్వాసిక, రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటివరకూ ఎవరూ టచ్ చేయని సరికొత్త పాయింట్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీరామ్ మద్దూరి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# ముఖ్యమంత్రి నిర్ణయం.. సింగిల్ స్క్రీన్‌లకు ప్రాణం పోసింది!

## తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్

ఒక్కో సినిమాకు ఒక్కోరకంగా టికెట్ ధరలు పెంచడం వల్ల సగటు ప్రేక్షకుడు ఇబ్బంది పడుతున్నాడని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఎగ్జిబిటర్స్ సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ ఎగ్జిబిటర్లు కూడా స్వాగతించారు. ఏపీ ప్రభుత్వం కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అనే అంశాలను పంచుకున్నారు. ''కొత్త సినిమా విడుదలైన రెండు, మూడు రోజులు అభిమానులు, కాలేజ్ స్టూడెంట్స్, యువత, మాస్ ఎక్కువగా చూస్తారు. టికెట్ ధరలు పెంచి, వారి నుంచి అత్యధిక వసూళ్లు చేయడం బాధాకరంగా ఉంది. అన్ని సినిమాలకు నిర్ణీత మొత్తంలోనే టికెట్ ధరలు ఉండేలా చూడాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్‌రాజును కోరాం. ఈ క్రమంలో సీఎం రేవంత్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రీమియర్ షోల పేరిట రూ.1200 టికెట్ ధర పెడితే, అదే ధర ఉంటుందని చాలా మంది అనుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'పుష్ప' విషయంలోనూ అనేక రకాలుగా ధరలు నిర్ణయించారు.ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని కొంతమంది ఆంధ్రా ఎగ్జిబిటర్లు, నిర్మాతలు స్వాగతించారు. ఇది సింగిల్ స్క్రీన్ థియేటర్‌లకు మరో నాలుగేళ్ల పాటు ప్రాణం పోసినట్లు అయింది. ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా చూసి డబ్బులు రావాలనుకోవాలని కానీ, తక్కువ ప్రేక్షకులతో ఎక్కువ డబ్బులు వసూలు చేయలన్న నిర్మాతల నిర్ణయం సరైనది కాదు'' ''బెనిఫిట్ షోలు, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం. సినిమా నిర్మాణ ఖర్చు ఎక్కువ అయిందని రేట్లు పెంచుతున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. కానీ, థియేటర్‌లో ఆక్యుపెన్సీ తగ్గుతోంది. ఏపీ ప్రభుత్వానికి కూడా వినతి పత్రం ఇచ్చాం. బెనిఫిట్ షోలకు అధిక రేట్లు వద్దని కోరాం. తెలంగాణ నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకొస్తాం. పెంచిన టికెట్ రేట్ల భారం మొత్తం ప్రేక్షకుడి మీదే పడుతోంది. ఏడాదిలో 80శాతం మిడిల్ బడ్జెట్ సినిమాలు వస్తున్నాయి. పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రేక్షకుడు ఆ నెలలో ఆ సినిమా చూసి మరో దానికి వెళ్లడం లేదు. దీంతో చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు దెబ్బ తింటున్నాయి''

''టికెట్ ధరల పెంపు, ప్రస్తుతం తారస్థాయికి చేరింది. రూ.1000 టికెట్ ధర అని చెప్పడంతో ప్రేక్షకుడు ముందుగానే సినిమాకు వెళ్లే యోచన చేయడం లేదు. రేటు తక్కువ ఉంటే, ప్రేక్షకులు బాగా వస్తారు.



అమెరికా, చైనాలతో పోలిస్తే, భారత్‌లో సినిమా స్క్రీన్‌లు తగ్గిపోతున్నాయి. అమెరికాలో ముగ్గురు కలిసి సినిమా చూడాలంటే సుమారు 50 డాలర్లు ఖర్చవుతుందనుకుందాం. వారి సగటు వేతనం 5వేల డాలర్లు అనుకుంటే, అందులో ఒకశాతం మాత్రమే. కానీ, ఇక్కడ పరిస్థితి వేరుగా ఉంది. ఒక మధ్య తరగతి వ్యక్తి సగటు జీతం రూ.25వేలు అనుకుందాం. సినిమా చూడటానికి నలుగురున్న కుటుంబం వెళ్తే, రూ.1000 నుంచి రూ.1500 అవుతోంది. అంటే, జీతంలో ఐదారుశాతం సినిమా చూసినందుకు అయిపోతోంది. ఇక డబ్బులు ఉండటం లేదు. దీంతో చిన్న సినిమాలు చూడటానికి వాళ్లు థియేటర్‌కు రావటం లేదు.

''నిర్మాతలను మేం కోరేది ఒక్కటే.. ప్రేక్షకులు రెండు రకాలు.. డబ్బులున్న వాళ్లు మల్టీప్లెక్స్‌లో చూస్తారు. అక్కడి సౌకర్యాలకు అనుగుణంగా ధరలు పెంచుకోండి. మధ్యతరగతి వాళ్లు సింగిల్ స్క్రీన్‌లకు వస్తారు. ఇక్కడ టికెట్ ధర రూ.500 పెడితే ఎవరూ రావటం లేదు. పెంచిన టికెట్ ధరకు సరిపడా సౌ క ర్యా లు మా దగ్గర లేవు. దీంతో ప్రేక్షకులు తిట్టుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ స్క్రీన్ థియేటర్ల వాళ్లు సంతోషపడే నిర్ణయం తీసుకున్నారు'' అని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

# మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సాయి పల్లవి



మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా సాయి పల్లవి హీరోయిన్ సాయి పల్లవి గురించి ప్రత్యేక పరిచయం చేయనక్కర్లేదు. ఇండస్ట్రీ లోకి వచ్చిన అనతి కాలంలోనే స్టార్ హీరోగా ఎదిగింది. తన అందం, అభినయంతో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నది. అంతేకాకుండా తన డ్యాన్స్ తో ఎంతోమందినీ మెస్మరైజ్ చేస్తోంది ఈ నేచురల్ బ్యూటీ . ఫిదా మూవీ తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు తొలి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. వరుస విజయాలను అందుకుంటూ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది. అయితే ఈ అమ్మడు ఖాతాలో మరో అరుదైన అవార్డు వచ్చి చేరింది. ఇంతకీ ఆ అవార్డు ఏంటో మీరు కూడా ఓ లూక్కేయండి.తమిళ చిత్ర పరిశ్రమ ప్రత్యేకంగా భావించే వేడుక చెన్నై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్. ఈ కార్యక్రమం ఇటీవల జరిగింది. ఇందులో కోలీవుడ్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలో 'అమరన్' సినిమాకు గానూ హీరోయిన్ సాయి పల్లవికి ఉత్తమ నటిగా అందుకుంది. ఈ అవార్డుతో తన ఖాతాలో మరో అదురైన ఘనత వచ్చి చేరింది. అలాగే.. 'మహారాజ' తో హీరోగా నచ్చిన విజయ్ సేతుపతికి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు.ఈ వేడుకల్లో ఉత్తమ నటుడిగా విజయ్ సేతుపతి (మహారాజా), ఉత్తమ నటి అవార్డు సాయి పల్లవి (అమరన్)కు లభించాయి. అలాగే.. ఉత్తమ చిత్రంగా 'అమరన్', ఉత్తమ సంగీత స్వరకర్తగా జివి ప్రకాష్ (అమరన్) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా 'అమరన్' చిత్రానికి గానూ ఉత్తమ నటి అవార్డు గెలుచుకున్న సాయి పల్లవి మాట్లాడుతూ .. 'నటుడు మంచి పాత్రలో నటించడం చాలా కష్టం, అమరన్ సినిమాలో రెబెక్కా వర్గీస్ పాత్రలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామికి కృతజ్ఞతలు. అమరన్ లో నటించినందుకు తమిళ్, కేరళ, తెలుగు అభిమానుల నుంచి మంచి ఆదరణ వచ్చిందని అన్నారు. అనంతరం 'మహారాజా' చిత్రానికి గానూ ఉత్తమ నటుడి అవార్డు అందుకున్న విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. తనకు దక్కిన అవార్డును చిత్ర దర్శకుడు నిథిలన్‌కి అంకితం అందిస్తున్నాననీ, ఆ సినిమాలో నటించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మహారాజా సినిమాలో నటించిన వారందరికి ధన్యవాదాలు. దయచేసి 'విడుకులై-2' చూడమని పేర్కొన్నారు. అనంతరం 'అమరన్' చిత్రానికి గానూ ఉత్తమ చిత్రం అవార్డు గెలుచుకున్న దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి మాట్లాడుతూ.. ''చెన్నై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కి చాలాసార్లు వచ్చానని తెలిపారు. ఈ అవార్డు అందుకోవడానికి కారణమైన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఫెస్టివల్‌లో తనకు అవార్డు ఇచ్చిన కమల్‌హాసన్‌కి నా కృతజ్ఞతలు. చిత్రబృందం అందరికీ ధన్యవాదాలు. శివకార్తికేయన్‌కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తనకు వచ్చిన ఈ అవార్డును మేజర్ ముకుంద్ వరదరాజన్ - రెబెకా వర్గీస్ కుటుంబానికి అంకితం చేస్తానని తెలిపారు.

## 'పాతాళ్ లోక్' సీజన్2 వచ్చేస్తోంది

క్లీన్ స్లేట్ ఫిల్మ్స్ పతాకంపై వచ్చిన 'పాతాళ్ లోక్' వెబ్ సిరీస్ భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. 2020లో క్రైమ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సిరీస్ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. దీంతో రెండో సీజన్‌ను తెరకెక్కించారు. తాజాగా దాని రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ప్రముఖ ఓటీటీ వేదికగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. జనవరి 17వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నట్లు సంస్థ తెలిపింది. ఈమేరకు ఓ పోస్టర్ విడుదల చేసింది.అనుష్క శర్మ నిర్మించిన ఈ వెబ్ సిరీస్ మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. కచ్చితంగా చూడాల్సిన సిరీస్ అంటూ ఎంతోమంది ప్రముఖులు దీనిపై పోస్టులు పెట్టారు. ఇందులో ఓ కేసును దర్యాప్తు చేసే పోలీసు అధికారి హాథీరామ్ చౌదరీ పాత్రకు మంచి పేరొచ్చింది. వ్యవస్థలోని లోపాలను, సమాజంలోని వివక్షను కళ్లకు కట్టినట్లు చూపించిందీ వెబ్ సిరీస్. హాథీరామ్ చౌదరీగా నటించిన జయదీప్ అహ్లావత్ ప్రేక్షకుల మన్ననలు పొందారు. దీనికన్నా ముందే రాక్‌స్టార్, విశ్వరూపం, గబ్బర్ లాంటి పలు చిత్రాల్లో నటించారు. పాతాళ్ లోక్‌లో విశాల్ త్యాగి, తోప్ సింగ్ పాత్రలకూ మంచి ఆదరణ లభించింది.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com